ఐక్య ఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక
జూన్ - 2015
సంపుటి- 41 సంచిక : 06

సంపాదక వర్గం
కె.జోజయ్య, ప్రధాన సంపాదకులు
పి.బాబురెడ్డి
ఐ.వెంకటేశ్వరరావు
సిహెచ్.సుభాష్‌చంద్రబోస్
ఎన్.కుమార్ రాజా
టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు
సిహెచ్.శ్రీహరి

ఈ సంచికలో...

| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| క్లస్టర్ స్కూళ్ళ నుంచి కామన్ స్కూళ్ళ.... | -05 |
| ప్రాథమిక విద్యతోనే విద్యార్థికి .... | -07 |
| ఆంధ్రప్రదేశ్ - ప్రత్యేక హోదా అవశ్యకత | -08 |
| ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు .... | -09 |
| బాలకార్మిక వ్యవస్థ చట్టబద్ధత... | -11 |
| పదవ తరగతి పరీక్షా ఫలితాలు | -13 |
| ఉద్యోగ నియామక ప్రక్రియ .... | -15 |
| ఇకనైనా చెప్పండి మామయ్యా ! (కథ) | -18 |
| రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు | -20 |
| మెమోరాండంలు | -21 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -22 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| ఉద్యమ శిక్షణా తరగతులు | -24 |
| నిరసనలు - ధర్నాలు | -26 |
| సదస్సులు - సమావేశాలు | -28 |
| మేడే దినోత్సవాలు | -30 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -33 |

| | |
|---|---|
| దశాబ్దిచందా : | ₹ 1000-00 |
| 5 సం॥ చందా : | ₹ 550-00 |
| సం॥ చందా : | ₹ 120-00 |
| విడిప్రతి : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939

ఐక్య ఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website : www.aputf.org.
E-mail:ikyopadhyaya1975@gmail.com

# బడులు తెరిచేవేళ...

బడి తలుపులు తెరుచుకొంటున్నాయి. సీతాకోక చిలుకలమల్లే రెక్కలు విప్పుకొని పిల్లలంతా ఇక బళ్ళోకి బిరబిరా వచ్చేస్తారు. సెలవుల్లో ఇప్పటిదాకా విశాల ప్రపంచంలో వీర విహారం చేసిన పిల్లలు నాలుగు గోడల బడిలోకి వచ్చి ఒదిగిపోతారు. ఈ గోడల మధ్య వాళ్ళ ఊహాప్రపంచమంతా పరచుకొని వుంటుందని వాళ్ళ ఆశ. ఎక్కడెక్కడి వెలుగులూ అక్కడ కుమ్మరించి వుంటాయని వాళ్ళ విశ్వాసం. చిత్ర చిత్ర లోకాల కథలన్నీ అక్కడ తవ్విపోసి వుంటారని వాళ్ళ అమాయకపు నమ్మకం. నిజమేనా? ఇదంతా నిజమేనా? నిజమని వాళ్ళకెవ్వరు హామీ ఇస్తారు?

వాళ్ళు పసిబిడ్డలు. ఎంత సృజనశీలురో అంత శక్తివంతులు. అయినా భౌతికంగా వాళ్ళు అత్యంత బలహీనులు, అమాయకులు. వాళ్ళకీ బడిలో తల్లి ఒడికన్నా భద్రత వుంటుందనీ, వారిక్కడ మహాశక్తి సంపన్నులవుతారనీ ఎవరు పూచీ పడగలరు?

ఇంటికన్నా బడి విశాలమైందనీ, తల్లి కన్నా బడి భద్రమైందనీ, పొలంకన్నా బడి జీవితాల్లో బంగారం పండిస్తుందనీ, తోటకన్నా బడి వేలఆలోచనల పూలు పూయిస్తుందని బడి ధీమాగా ప్రకటించగల్గితే ఎంత బాగుణ్ణు! అలాంటి బడి ఎంత అద్భుతమైంది! ఎంత అందమైంది! ఎంత శక్తివంతమైంది!

అయితే ఇదంతా పెద్దకల! కొందరికైతే ఆ కలలూ వుండవు. ఈ కలల్నీ దోచుకొనే దొరలకీ ప్రపంచంలో కొరత లేదు. కలలుకన్న పిల్లలకీ బడిలోకి వచ్చాక వాస్తవ ప్రపంచం సాక్షాత్కరిస్తుంది. అక్కడ ఇమడ్డం ఎంతకష్టమో తెలిసొస్తుంది. సగంలోనే మొహంమొత్తి పారిపోతారు. మిగిలిన సగానికి దక్కిందేమిటో పోగొట్టుకొన్నదేమిటో తూకంవేసి చెప్పగల వాళ్ళెవ్వరు?

ఇంత విజ్ఞానం విస్తరించినా, ఇంత సంపద పెరిగినా పిల్లలకి మంచి బడులెందుకు లేవు? బడిలో పిల్లలెందుకు లేరు? బడికీ పిల్లలకీ మధ్య వుండాల్సిన సాన్నిహిత్యం ఎందుకు లేదు? దీనికి సమాధానం చెప్పాల్సినవాళ్ళం మనం. చెప్పే ధైర్యం మనకు లేదనుకోండి!

బడి ఒంటరిగా వున్నంతకాలం ఈ పరిస్థితి మారదు. బడికీ ఇంటికీ భౌతిక దూరం ఎంత అనేది కాదు కొలమానం. బడికీ బిడ్డకీ సామాజిక వ్యక్తిగత సాన్నిహిత్యం ఎంత అనేది అసలు సిసలు కొలత! ఈ దూరాన్ని మనం పెంచుతున్నామా? తగ్గిస్తున్నామా?

ఇప్పుడు మన బడులకు లేనిదల్లా పిల్లలు! పిల్లల్లేని బడికి ఏముంటే మాత్రం ఏ ప్రయోజనం? ఎందరు పిల్లలుంటే మన బడి అంత శక్తివంతమవుతుంది. ఎన్ని కలకలారావాలు మన బడిలో విన్పిస్తే అది అంత మధుర రాగాల భరితమవుతుంది.

పిల్లలున్న బడి ఓ సుందర స్వాప్నిక 'మరో ప్రపంచం'!

ఈ బడిలోకి పిల్లల్ని ఆప్యాయంగా ఆహ్వానిద్దాం. బడి తలుపులతో పాటు మన హృదయాల తలుపులూ తెరిచి వుందాం. కల్లలూ, ఎల్లలూ లేని స్వేచ్ఛా విశ్వ వీధుల్లో ఈ పిల్లల్ని విహరింపనిద్దాం. మనమూ విహరిద్దాం.

బడులు తెరిచేవేళ ఈ ప్రతిజ్ఞ పూనుదాం!

# జాతీయం అంతర్జాతీయం

### హర్యానాలో ప్రభుత్వ విద్యారంగ రక్షణ ఉద్యమం

హర్యానాలో భాజపా ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించే చర్యలకు పథకరచనగావిస్తున్నదని ఎస్‌టిఎఫ్ఐ అనుబంధ సంఘం హర్యానా విద్యాలయ అధ్యాపక్ సంఘ్ (హెచ్‌విఏఎస్) విమర్శించింది. నయా ఉదారవాద విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ, సాంప్రదాయీకరణ జరుగుతున్నదని, విద్యారంగానికి నిధులు పెంచాల్సింది పోయి తగిస్తున్నారని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొనుటకు బదులు అంధవిశ్వాసాలను పెంచే కృషి చేస్తున్నారని సంఘ అధ్యక్షులు వజీర్‌సింగ్, ప్రధానకార్యదర్శి సిఎన్ భర్తీ తీవ్రంగా దుయ్యబట్టారు. విద్యార్థుల సంఖ్యకు 30 నుండి 40వేలమంది టీచర్లు అవసరమని చెబుతూనే ప్రభుత్వం మరోవైపు 4వేలమంది గెస్టు టీచర్లను తొలగించింది. కమీషన్లకు కక్కుర్తిపడి మధ్యాహ్న భోజన స్కీమ్‌ను ప్రైవేట్ వారికి అప్పగించేందుకు సిద్ధమైంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, ప్రజలతో విశాల వేదిక ఏర్పాటు చేసి ప్రభుత్వ విధానాలను అడ్డుకొనేందుకు సిద్ధపడుతున్నారు.

### హిస్టారికల్ రివ్యూ పత్రిక అడ్వైజరీ కమిటీ రద్దు

ఇండియన్ హిస్టారికల్ రివ్యూ పత్రిక ఎడిటర్ సర్వసాచి భట్టాచార్య చరిత్ర రచన మతతత్వ మలుపు తీసుకొందంటూ రాజీనామా చేసిన నేపథ్యంలో అనేక పరిణామాలు శీఘ్రగతిన జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఉన్న అడ్వయిజరీ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఐసిహెచ్‌ఆర్ ఛైర్మన్ సుదర్శనరావు ప్రకటించారు. ఈ కమిటీలో రొమిల్లా థాపర్, సతీష్ చంద్ర, ఇర్ఫాన్‌హబీబ్, ముజఫర్ ఆలమ్ వంటి జగద్విఖ్యాత చరిత్రకారులుండేవారు. ఈ కమిటీ మంచి పరిశోధనా పత్రాలను గుర్తించి ప్రచురణకు అందించేది. ఈ పరిణామం పట్ల చరిత్రకారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

### క్షుద్బాధితుల్లో భారత్ మొదటి స్థానం

ఆకలితో అలమటించే వారి సంఖ్యలో భారత్ మొదటి స్థానంలో వుందని ఐక్యరాజ్యసమితి విభాగం ఎఫ్ఏఓ ప్రకటించింది. భారత్‌లో 19 కోట్ల 40 లక్షల మంది క్షుద్బాధితులు ఉన్నారని 2014-15 ఎఫ్ఏఓ 129 దేశాలలో జరిపిన సర్వే తెలిపింది. గత 25 సం॥ల్లో భారత్‌లో ఎంతో అభివృద్ధి ప్రచారం జరుగుతున్నా ప్రజలకు తిండి విషయంలో పెద్దగా పురోగతి సాధించలేదు. మన దేశంలో 1990లో 21 కోట్లమంది ఆకలి బాధితులు వుంటే నేడు 19 కోట్లకు తగ్గింది. అదే గతంలో మొదటి స్థానంలో వున్న చైనాలో 1990ల్లో 29 కోట్లువుంటే నేడు 13 కోట్లకు తగ్గించ గల్గింది. ప్రపంచవ్యాప్తంగా చూసినా 101 కోట్లమంది 1990లో వుండగా నేడు 79 కోట్లకు తగ్గిన స్థితి కన్పిస్తోంది. అదే సందర్భంలో ఈ మధ్య ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచ కుబేరుల జాబితాల్లో మన సంఖ్య రయ్యిమని 100కు చేరింది. ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు కోతపెట్టడం, కుబేరులకు చేయూత ఇవ్వడం వల్లనే ఈ స్థితి అని తేలిగ్గానే అర్థమౌతోంది. ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల్లోగానీ, కొన్ని ఆసియా ఆఫ్రికా దేశాల్లోగాని ఆకలిని జయించడంలో గొప్ప పురోగతి సాధించాయని ఎఫ్ఏఓ తెలిపింది. అభివృద్ధి గురించి మన ప్రభుత్వాలు చెబుతున్న మాటల్లో డొల్లతనం తేటతెల్లమైంది. ఈ సర్వే టాప్ 10లో మనతోపాటు పాకిస్తాన్, ఇథియోపియా, బంగ్లాదేశ్, టాంజానియా, నైజీరియా, ఇండొనేషియ తదితర దేశాలు వున్నాయి. మనం ఎక్కడికో దూసుకు పోతున్నామా? అక్కడే చతికలబడి వున్నామా?

### నాణ్యమైన విద్యకొరకు ఏకమైన లాటిన్ అమెరికా దేశాలు

లాటిన్ అమెరికాలోని 19 దేశాలకు చెందిన 200మంది ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు చిలీలోని శాంటియాగోలో 2015 మే 6న రాబోయే 4 సంవత్సరాలలో విద్యాభివృద్ధికి ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుటకు సమావేశమైనారు. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ 10వ ప్రాంతీయ సదస్సు ఇది. ఈ సదస్సులో ఇఐ అధ్యక్షులు మాట్లాడుతూ లాభాలకొరకు విద్య అనే నయా ఉదారవాద విధానానికి వ్యతిరేకంగా ఒక విధానం రూపొందించడంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమైందని అన్నారు. ట్రేడ్ ఇన్ సర్వీసెస్ అగ్రిమెంట్ (టిఐఎస్ఏ)లో విద్యను చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ "విద్య ఒక హక్కు! సరుకు కాదు!" అని సమావేశం తీర్మానం చేసింది.

### టిఐఎస్ఏ వ్యతిరేకంగా కొలంబియా యూనియన్లు

అంతర్జాతీయ సేవల వ్యాపార ఒప్పందం (టిఐఎస్ఏ)లో విద్యను భాగం చేసేందుకు డబ్ల్యుటిఓ 24 మంది సభ్యులతో మంతనాలు జరుపు తోంది. ఇందులో కొలంబియా చేరడం పట్ల ఆ దేశ యూనియన్లు వ్యతిరేకించాయి. "టిఐఎస్ఏలో చేరడం అంటే విద్యను కార్పొరేట్లకు ఇవ్వడమే" అని, ఈ పరిణామం నాణ్యమైన విద్యకు, ఉపాధ్యాయ హక్కులకు విఘాతం కల్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొలంబియాతోపాటు నార్వే, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు ఈ వ్యాపార ఒప్పందంలో చేరడంపై ఆయా దేశాల యూనియన్లు తీవ్ర వ్యతిరేకతను తెలిపాయి.

### వృత్తి వదులుకోవాలనుకొంటున్న ఆస్ట్రేలియన్ టీచర్లు

ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ యూనియన్ (ఏఇయు) 2000మంది టీచర్లపై జరిపిన సర్వేలో పెరిగిన పనిభారం వల్ల ఉపాధ్యాయ వృత్తి వదిలి వెళ్ళిపోవాలనుకొంటున్నట్లు తేలింది. 42% టీచర్లు వారానికి 50 గంటలు పైగా, 23% మంది 55 గంటలు పైగా పనిచేయాల్సి వస్తోందని సర్వే తెలిపింది. గత సంవత్సరం నుండి పెరిగిన పని భారంలో 70% మంది మహిళలు, 55% మంది పురుషులు ఉపాధ్యాయ వృత్తి వదులుకోవాలని యోచిస్తున్నట్లు సర్వే తెలిపింది. ఈ పెరిగిన పని భారం బోధన వల్ల కాదని బోధనేతర పనుల వల్లనే అని ఏఇయు అధ్యక్షులు తెలిపారు.

### బ్రెస్సెల్స్‌లో సన్నాహక సమావేశం

2015 జూన్ 6,7 తేదీల్లో నార్వేలోని ఓస్లో నగరంలో జరుగబోవు "సమ్మిట్ ఆన్ ఎడ్యుకేషన్ ఫర్ డెవలప్‌మెంట్" కోసం అనేకమంది విద్యా వేత్తలతో, యునెస్కో, యూరోపియన్ ప్రతినిధులతో సన్నాహక సమావేశం బ్రస్సెల్స్‌లో జరిగింది. ఓస్లో సదస్సులో విద్యపై ప్రభుత్వ ఖర్చు, బాలికావిద్య, వెనుకబడిన వర్గాల విద్యపై ప్రత్యేక కృషి, నాణ్యమైన విద్య తదితర అంశాలపై చర్చ జరగనుంది. ఓస్లో సదస్సులో ఐక్యరాజ్య సమితి సెక్రటరీ బాన్‌కిమూన్, 40దేశాల అధినేతలు, యూనియన్ నాయకులు, విద్యారంగ మేధావులు పాల్గొననున్నారు.

# క్లస్టర్ స్కూళ్ళ నుంచి "మోడల్" స్కూళ్ళవైపు




వి.బాలసుబ్రహ్మణ్యం
శాసనమండలి సభ్యులు


క్లస్టర్ స్కూళ్ళ కథ కంచికెళ్ళింది. మోడల్ స్కూళ్ళ చర్చ తెరమీది కొచ్చింది. బహుశః మొదటిది మోహంమొత్తి వుంటుంది. నేలమీదికి వచ్చి చూస్తే జరిగే పని కాదన్పించి వుంటుంది. ఎక్కడో ఏవో అదృశ్య శక్తులు ఏ లోకంనుంచో దిగివచ్చి ఈ క్లస్టర్ స్కూళ్ళ మెగా ప్రాజెక్ట్‌ను ముందుకు తెచ్చాయి. విద్యాశాఖతో నిమిత్తం లేకుండా "సర్వే" జనాః సుఖినోభవంతు అన్పించారు. మండలానికి అయిదోపదో స్కూళ్ళలో అన్ని స్థాయిల స్కూళ్ళనీ విలీనం చేస్తే 'సింగపూరు' దిగొస్తొందని ఈ ప్రవక్తలు పథకరచన చేయబోయి బొక్కా బోర్లాపడ్డారు.

కన్సెల్టీలను నమ్ముకొంటే వ్యవహారం ఇలానే వుంటుంది. ఇంత తొందరలో మేల్కొన్నందుకు ప్రభుత్వాన్ని అభినందించకతప్పదు.

**కామన్ స్కూళ్ళు :**

'కొఠారీ' కామన్ స్కూళ్ళపై విస్తృతంగా చర్చించి ఎంతో దూరదృష్టితో ఒక దిశానిర్దేశం చేశారు. ప్రపంచమంతా కామన్ స్కూళ్ళ వ్యవస్థ ఎంతో పటిష్టంగా శక్తివంతంగా వుంది. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని అన్ని వర్గాల పిల్లలు ఒకే స్కూల్లో చదువుకోవడం పెట్టుబడి దారీ దేశాలన్నిటా వున్నదే. దీనివల్ల పేదల్ని ఉద్ధరించడంగాదు మిగిలిన వర్గాలక్కూడా (అందరు పిల్లలతో కలిసిమెలిసి వుండటం ద్వారా) ప్రాపంచిక జ్ఞానం పెరుగుతుందని, జ్ఞాన నిర్మాణంలో ఇది కీలకమనీ విద్యావేత్తల దృఢాభిప్రాయం. ఆధునిక సమాజాలన్నీ ఒక సమానత్వం సమాజంలో తెచ్చేందుకు వున్న సాధనాల్లోకల్లా విద్య - మరీ పాఠశాల విద్య కీలకమని నమ్ముతున్నాయి. అందువల్ల కామన్ స్కూళ్ళ వ్యవస్థ ఆయా దేశాల్లో రాజ్యాంగబద్ధం. అక్కడి విద్యాహక్కుల్లో విద్యార్థి తాను కోరుకొన్న స్కూల్లో చేరే హక్కు వుండదు. తన నైవాసిక ప్రాంత స్కూల్లో మాత్రమే చేరాలన్న నిబంధన వుంటుంది. ఒక్క భారత దేశం మాత్రమే దీనికి మినహాయింపు. భారతీయ రాజకీయ వ్యవస్థ 'పిల్లలందరికీ సమానమైన విద్యనందించాలనీ, అది ప్రభుత్వమే అందించాలనీ' ఒప్పుకొన్న పాపాన ఎప్పుడూ పోలేదు. అధికారికంగా అలా ఒప్పుకోకున్నా ఒక్క కేరళలో మాత్రమే యూరపు దేశాల స్థాయి కామన్ స్కూలు వ్యవస్థ నడుస్తోంది. దాని ఫలితాల్ని కూడా మనం చూస్తూనే వున్నాం.

ఇప్పుడు మన ప్రభుత్వం ఇలాంటి కామన్ స్కూళ్ళ వ్యవస్థను తెస్తుం దంటే నమ్మేవాళ్ళెవ్వరూ వుండరు. రాజ్యాంగ ప్రతిపత్తిలేకుండా ఇలాంటి వ్యవస్థ సాధ్యం కానూకాదు. అందుకే కొఠారీ కూడా ప్రైవేట్ స్కూళ్ళ జోలికి పోకుండా - అవసరమైతే ప్రైవేట్ స్కూలే ఆ నిర్దిష్ట ప్రాంతపు కామన్ స్కూలుగా వుండొచ్చునన్న సడలింపుతో కామన్ స్కూళ్ళను ప్రతిపాదించాడు.

దేశంలోని ప్రజాస్వామిక వాదులు - మరీ ముఖ్యంగా వామపక్షాలు కామన్ స్కూళ్ళను దశాబ్దాల తరబడి డిమాండ్ చేస్తున్నాయి. పాలక వర్గాలు కూడా అప్పుడప్పుడూ మనసు లేకున్నా కామన్ స్కూళ్ళ గురించి పలవరిస్తుంటాయి. **బీహార్ ప్రభుత్వం నియమించిన ముచుకుంద దుబే కమిటీ కామన్ స్కూళ్ళను బలంగా ముందుకు తెచ్చింది. ఈ డిమాండ్‌ను ముందుకు తెచ్చిన ఇటీవలి కమిటీ ఇదే. అయినా ఒకవైపు మనసులేకపోవడం మరోవైపు ఇప్పుడున్న ముళ్ళపొదల్లాంటి వ్యవస్థను ఎలా కామన్ స్కూల్ వ్యవస్థగా మార్చాలో అంతుబట్టని పరిస్థితి తలెత్తడంతో ఇది నినాద ప్రాయంగానో, అసాధ్యమన్న డిమాండ్‌గానో మిగిలిపోయింది.** ఏదిఏమైనా ఏనాటికైనా ఇది తప్ప మరో గత్యంతరం లేదని మనమంతా నమ్ముతున్నాం.

**రేషనలైజేషన్లో 'మోడల్' స్కూళ్ళు :**

ఇప్పుడు రేషనలైజేషన్ సందర్భంగా 'మోడల్ స్కూళ్ళ' ప్రతిపాదన ముందుకొచ్చింది. నిజానికి ఈ మోడల్ స్కూలుకూ మనంపైన చెప్పుకొన్న కామన్ స్కూలుకూ పోలికే లేదు.

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల వ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా వుందో అంత ప్రమాదపు టంచుల్లోనూ వుంది. మరో 10 యేళ్ళ తర్వాత ఇప్పటి ఎలిమెంటరీ స్కూళ్ళు ఇలానే వుంటాయని నమ్మేవాళ్ళెవ్వరూ లేని పరిస్థితి ఏర్పడింది. ఒక అనుభవం తర్వాత, ఒక ప్రమాదాన్ని అర్థం చేసుకొన్న తర్వాత మనలో సైతం ఒక స్థూల ఏకాభిప్రాయం వ్యక్తమవుతోంది. పాఠశాల విద్యారంగం బలంగావున్న రాష్ట్రాల పరిస్థితి చూచినా ఇది స్పష్టమవుతూనే వుంది.

ఈ ఏకాభిప్రాయం ఏమంటే మన రాష్ట్రంలో బహుళ తరగతి బోధనగల స్కూళ్ళు చాలా ఎక్కువ. ఒకరిద్దరు స్కూళ్ళతో నడిచేవి 70%. 150మంది పిల్లలు, తరగతికొక టీచరు, అదనంగా హెడ్మాష్టరు వున్న స్కూళ్ళు కేరళలో 98% వుంటే మనకున్నవి కేవలం 4%. డిపిఇపి వచ్చాక 'అందుబాటు' అనే సాకునుచూపి మన రాజకీయ నాయకులు ఇష్టారాజ్యంగా స్కూళ్ళు పెట్టించారు. మన ప్రాథమిక పాఠశాలల్లో సగానికిపైగా 1 కి.మీ.లోపున వున్నవే. అరకిలో మీటరులోపున వున్నవే గాదు ఒకే కాంపౌండ్‌లో కూడా 2-3 పాఠశాలలున్నాయి. ఒక పంచాయితీలోని పిల్లలందర్నీ మెయిన్ స్కూల్ నుంచి 4-5 పాఠశాలలకు పంచి అన్నిటినీ 1-2 టీచర్లున్న స్కూళ్ళుగా మార్చి, ఏ సామాజిక వర్గానికి ఆ బడి అన్న సూక్తిని అమలు చేసిన ఘనత మనది. ఇది మన ప్రాథమిక పాఠశాలల్ని అనియత విద్యా కేంద్రాల స్థాయికి







దిగజార్చి మారుతున్న సామాజికావసరాలకేమాత్రం పనికి రానివిగా మార్చి దివాళా తీయించింది. ఇదంతా అనాలోచితంగానో, అమాయకంగానో ఏమీ జరగలేదు. ప్రాథమిక విద్యారంగంలో ప్రపంచ బ్యాంకును నెత్తికెత్తుకొన్న మధ్య ప్రదేశ్‌లోనూ ఇలానే జరిగింది. **ప్రజలకు చదువు రుచిని అందించడమే తప్ప మంచి చదువును అందించాల్సిన బాధ్యత తమకేమీ లేదన్నది ఈ తాత్వికత. చదువు పట్ల స్పృహ పెరిగితే మంచి స్కూళ్ళ కోసం జనం ప్రైవేట్ స్కూళ్ళకు వెళ్తారన్నది దీని కుతర్కం.** తమిళనాడు, కేరళ, మహారాష్ట్రల్లాంటివి ఈ పంథా తొక్కనందువల్లనే బ్రతికి బట్టగట్టి నిలబడ్డాయి.

మరిప్పుడేం చెయాలి? కనీసం పంచాయితీకి ఒక స్కూలయినా అన్ని హంగులతో 5మంది టీచర్లతో, ఒక ఇంగ్లీషు టీచర్‌తో, బాల్యారంభ కేంద్రంతో నెలకొల్పితే దాన్ని అన్ని విధాలా ఆధునికంగా తీర్చి దిద్దితే, అదొక కామన్ స్కూలుగా మారితే ఒక క్రమంలో కొంత 'పాజిటివ్ కన్సాలిడేషన్' జరుగుతుందని మనం చాలా రోజుల్నించి చెబుతున్నాం. ఫ్యాప్టో కూడా దీన్ని అంగీకరించింది.

రేషనలైజేషన్ చర్చల్లోనూ నిపుణుల కమిటీలోనూ దీన్ని బలంగా ముందుకు తెచ్చాము. సుదీర్ఘ చర్చల తర్వాత, పలు స్థాయిల్లో సంప్రదింపుల తర్వాత దీన్ని ఒప్పించగలిగాము. విద్యాశాఖ వరకు దీన్ని అంగీకరించి మొదట 100మంది పిల్లలున్న స్కూల్‌గా ఒక స్కూల్‌ను మార్చి దాన్ని కామన్ స్కూల్‌గా పరిగణించి 5మంది టీచర్లను, వారిలో ఒక ఇంగ్లీషు టీచరును, ఒక బాల్యారంభ కేంద్రాన్ని ఇతర వసతుల్ని ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 100 మంది పిల్లలు లేకున్నా 5మంది టీచర్లను ఇస్తామని కూడా అంగీకరించింది. అంతవరకు బాగానే వుంది. కాకుంటే కామన్ స్కూలంటే భయపడి కాబోలు దీనికి మోడల్ స్కూలని పేరుపెట్టింది.

**ఎలా అమలు కావాలి? :**

అయితే వీటినెలా గుర్తించాలి? పంచాయితీని యూనిట్‌గా తీసుకొని అందరికీ అందుబాటులో వుండే స్కూల్‌ను ఎంపిక చేసుకొంటే ఎలా వుంటుంది? మరి అలాంటి స్కూళ్ళలో ఇప్పుడెంతమంది పిల్లలున్నారు? ఎందరు టీచర్లు, ఎన్ని గదులు వున్నట్టు? 100మంది పిల్లలు ఇప్పుడెక్కడ నుంచి దీంట్లోకి వస్తారు. దగ్గరగా వున్న స్కూళ్ళను విలీనం చేద్దామనుకొంటే ఎందరు పిల్లలున్న స్కూళ్ళని, ఎంత దూరంలోని స్కూళ్ళని విలీనం చెయ్యాలి? మరి పంచాయితీలోని కాలనీల, ప్రత్యేక ఆవాసాల స్కూళ్ళ సంగతి ఏమిటి? వాటినీ విలీనం చెయ్యడం న్యాయమా? ఇలా చేస్తే వున్న టీచర్లు తగ్గుతారా? కొత్త పోస్టులు కావల్సి వస్తాయా? అసలు ఏది ముందు? మోడల్ స్కూల్ ముందా? విలీనం ముందా? విలీనం లేకుండా మోడల్ స్కూళ్ళు ఎలా వస్తాయి? ఈ ప్రశ్నలన్నీ మనముందుకొస్తాయి. వాటికి సమాధానాలేమంత సులభంగాదు.

**ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత? :**

దీనికంటే ముందు రావల్సిన అసలు ప్రశ్న వుండనే వుంది మంచి ప్రాథమిక పాఠశాలలు ఏ పదివేలో, పదిహేనువేలో పెడతామని, వాటిని మోడల్ స్కూళ్ళుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నిజాయితీగా రాజకీయ నిర్ణయంతో ముందుకు రావడానికి సిద్ధంగా వుందా? అధికార్ల ఆసక్తితో, ఉత్సాహంతో మాత్రమే ఇదంతా జరుగుతోందా? ప్రజాస్వామికంగా చర్చించి అందర్నీ కలుపుకొని ఒప్పించి దీనికి పూనుకొంటారా? కాగితాల మీది లెక్కలతో అంతా అయిపోయిందనిపిస్తారా? ఈ ప్రపంచీకరణ యుగంలో, ఆంధ్రప్రదేశ్ అన్నిటిని ప్రైవేట్ శక్తులకు అప్పగిస్తున్న రోజుల్లో, ప్రైవేట్ విద్యారంగ శక్తుల పిడికిట్లో ప్రభుత్వం కీలుబొమ్మలా మారిన తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్ని పటిష్టీకరించాలని నిజంగా ప్రభుత్వానికుందా? ఉందంటే నమ్మాలా?

దీనికి ప్రభుత్వం జవాబు చెప్పాలి. అప్పుడు ప్రజలు భాగస్వాములవుతారు. మనం ముందుకొస్తాము. రేషనలైజేషన్, స్కూళ్ళ మూత కాదు ముందుకు తేవల్సింది. స్కూళ్ళు తెరిచేప్పుడు హడావుడిగా మోడల్ స్కూళ్ళ గీతం ఆలపిస్తే ఎలా కుదురుతుంది? ఓ యేడాది నుంచి ప్లాన్ చేసి, మోడల్ స్కూళ్ళని గుర్తించి, వాటికి కొన్ని హంగులు చేకూర్చి ప్రజలకు విశ్వాసం కల్గించి మరో రెండు మూడేళ్ళలో పక్కా వ్యవస్థను తీసుకొచ్చే ప్రణాళిక, వ్యూహం ప్రభుత్వం రూపొందించుకోవాలి. స్వచ్ఛందంగా ఈ మోడల్ స్కూల్లోకి పిల్లల్ని రప్పించాలి. రాకుంటే వారి బడిలో వారుండే హక్కు వుండాలి. సామాజిక పరిస్థితుల్ని అర్థం చేసుకోవాలి. పంచాయితీ ఒక యూనిట్‌గా దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. దీనికి తగ్గ నిధులు, ఏర్పాట్లు, పర్యవేక్షణా అకడమిక్ వ్యవస్థలు నిర్మించాలి. ఒక సమగ్ర విద్యా విధానంలో భాగంగా ఇదంతా జరగాలి.

**మన బాధ్యత :**

మనం కూడా దీన్ని డిమాండ్ చెయ్యాలి. **మన డిమాండ్లలో పాక్షికతా తాత్కాలికతా ఎక్కువై, దీర్ఘకాలికతా సమగ్రతా కరువైతే వాటికేమీ విలువ వుండదు. ఆచరణ సాధ్యం గానివి ముందుకు తెచ్చి నికరంగా బరిమీద నిలబడ్డామనుకొంటే ఒరిగేదేమీ వుండదు.** మనమొక వ్యవస్థలో వున్నాం. అది మన పాఠశాలల్ని పతనపుటంచుల్లోకి నెడుతోంది. అలా నెట్టే శక్తులు నానాటికీ బలపడుతున్నాయి. దీన్నర్థం చేసుకొని మంచి పాఠశాలలుంటేనే మనం కలకాలం నిలబడగలమని అంగీకరించాలి. వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. మన టీచర్లను, ఇతర ప్రజాస్వామిక శక్తుల్ని మనం ఎడ్యుకేట్ చేసుకోవాలి. బలంగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఉపాధ్యాయ ఉద్యమంలోని మెజార్టీ శక్తులకీ చైతన్యం, స్పష్టతా వుంది. పాలకవర్గాల పాదసేవ చేసే వారు ఎప్పుడూ వుంటారు. వాళ్ళని వెనక్కి నెట్టాలి. **వ్యవస్థను నాశనం చేసి టీచర్లను ఉద్ధరిస్తామనే వారూ, టీచర్ల తాత్కాలిక వ్యక్తిగత ఆకాంక్షల్ని రెచ్చగొట్టి పబ్బంగడుపుకొనేవారూ ఎప్పుడూ ఎందరో కొందరుంటారు. వారితోనూ మనం పోరాడాలి.** కలుపుకురాగల్గితే కలుపుకురావాలి. అంత ఓపికా వ్యూహమూ మనకుండి తీరాలి.

మోడల్ స్కూళ్ళ నినాదం ఎంతబలంగా మనం ముందుకు తేగల్గితే అంతమంచిది. పట్టుబట్టి కొన్ని గ్రామాల్లో మోడల్ స్కూళ్ళను విజయవంతం ఎంత చెయ్యగల్గితే అంతమంచిది. ఒక సామాజికోద్యమంగా దీన్ని ఎంత మార్చగల్గితే అంతమంచిది. అప్పుడే ప్రభుత్వాన్ని చిత్తశుద్ధి లేని శివపూజ చెయ్యకుండా నిలవరించగలం. కడుపులో ఒకటి చేతల్లో ఇంకొకటి లేకుండా నిరోధించగలం.

మంచికో చెడుకో ఓ చర్చ వచ్చింది. ఓ ప్రయత్నం మొదలైంది. దీన్ని ఎంతమనకూలంగా మార్చుకోగలమో అంత ప్రయత్నమూ మనం చేసి తీరాలి. కనీసం కేరళ నమూనా కాకపోయినా తమిళనాడు నమూనా కయినా మన పాఠశాల వ్యవస్థ చేరువకావాలి.

# ప్రాథమిక విద్యతోనే విద్యార్థికి భవిష్యత్తు

గత విద్యా సంవత్సరం మన పదవ తరగతి విద్యార్థులు తొంబై శాతం పైగా పాసై గత రికార్డులను బద్దలు కొట్టారు. టాప్‌లేపేశారు. ఎంత అద్భుతం? పాపం ఆ పదిశాతం ఏం పాపం చేశారు?

పిల్లలు పాసయ్యారా! మనం పాస్ చేశామా? పాఠ్య పుస్తకాలు మనమే చదివి మనమే అర్థం చేసుకొని, మనమే ప్రశ్నలు జవాబులు తయారు చేసుకొని, మనమే పరీక్షలు పెట్టి మనమే పేపర్లు దిద్ది, మనమే మార్కులు వేసుకొని మనమే పాసై – టోటల్‌గా పిల్లల్ని ఫెయిల్ చేశాము. కాదంటారా?

ఈ పాసైన వారిలో ఎంతమందికి చదవడం, రాయడం వచ్చి ఉంటుంది? ఒక పుస్తకంలో నాలుగు పేజీలు చదివి, అర్థం చేసుకొని, నాలుగు ప్రశ్నలు వేసుకొని, వాటికి సొంత మాటల్లో జవాబులు రాయ గలవారు ఎంతమంది ఉంటారు? ముప్పై శాతంమందికి మించి ఉండరు. నమ్మలేము కదా! అవును. ఎందుకంటే కొన్ని సార్లు అబద్ధాలకంటే వాస్తవాలే ఆశ్చర్యంగా ఉంటాయి.

అయితే పిల్లలు ఆ మాత్రం నేర్చుకోలేని శక్తిహీనులుకాదు. టీచర్లూ ఆ మాత్రం నేర్పడం చేతగాని వాళ్ళుగాదు. లోపం అంతా మన బోధనా పద్ధతుల్లోనే ఉంది. **పిల్లలకు చేపలు పట్టి ఇస్తున్నాం. చేపలు పట్టడం ఎలాగో నేర్పడంలేదు.** అంటే **నేర్చుకోవడం ఎలాగో నేర్పడం లేదు. పిల్లలు తమకై తాము ఒక పుస్తకం చదివి అర్థం చేసుకోవడం – అర్థంగాని విషయం ప్రశ్నించి తెలుసుకోవడం – చర్చించడం – సొంత మాటలో రాసుకోవడం వంటి పద్ధతులు నేర్పించడం లేదు. వారి స్వంత ఆలోచనలకు, కృషికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు.**

**సివి కృష్ణయ్య**
**జనవిజ్ఞాన వేదిక**

ప్రాథమిక విద్య, హైస్కూల్ విద్య – కాలేజి విద్య – ఈ మూడు దశలూ విద్యార్థులు దాటుకొంటూ వచ్చేటప్పుడు, ఒక్కో మెట్టు ఎక్కుతూ రావాలి. కొన్ని నైపుణ్యాలు సంపాదించుకొంటూ కొంతమేరకు ప్రపంచాన్ని గురించి అవగాహన పెంచుకొంటూ రావాలి. దీనికి పరీక్షలతో మార్కులతో సంబంధం లేదు.

**భవిష్యత్తుకు పునాది ప్రాథమిక విద్యే**

హైస్కూల్, కాలేజి చదువులకు పునాది ప్రాథమిక తరగతులలోనే పడాలి. అనేకమంది పిల్లల మానసిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు "ఒక పిల్లవాడి భవిష్యత్తును బడిలో చేర్చకముందు జీవితమూ, ప్రాథమిక తరగతుల్లో విద్యాభ్యాసమూ ప్రభావితం చేస్తాయంటారు."

5 సంవత్సరాలు ప్రాథమిక విద్య పూర్తి చేసుకొన్న ఒక విద్యార్థికి ఏమేమి తెలిసి ఉండాలి.

1) భాషకు సంబంధించి రెండు దశలు ఉన్నాయి.
   (అ) చదవడం వచ్చి ఉండాలి. అంటే లిపి తెలిసి ఉండాలి. చదివింది అర్థం కావచ్చు కాకపోవచ్చు. చెప్పింది రాయ గలగాలి.
   (ఆ) వారి స్థాయికి తగిన ఒక కథ చదివి అందులో ఉన్న విషయంపై కొన్ని ప్రశ్నలు వేసుకొని – ఆ ప్రశ్నలకు జవాబులు సొంత మాటల్లో రాయగలగాలి.
2) గణితంలో కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం ఈ నాల్గు ప్రక్రియలు క్షుణ్ణంగా వచ్చి ఉండాలి.

ఈ నైపుణ్యాలు విద్యార్థికి ఒక సైనికుడి చేతిలో ఆయుధాల్లాంటివి. వీటి ఆధారంగానే పై తరగతుల్లో స్వయంగా పుస్తకాలు చదువుతూ జ్ఞానాన్ని సంపాదించుకొంటారు. ఏ కారణం చేతనైనా చదువు ఆగి పోయినా ఆ ప్రాథమిక విద్యను జీవితంలో ఉపయోగించుకొంటాడు. అవకాశం వచ్చినప్పుడు పై చదువులు కొనసాగించగలడు. పై చదువులతో సంబంధం లేకుండానే పుస్తకాలు చదివి జ్ఞానం సంపాదించుకోగలడు. తన ఆలోచనలను స్వయంగా రాసుకోగలడు.

పిల్లల భవిష్యత్తుకు భరోసాను, ఆత్మ విశ్వాసాన్ని కల్గించే ఈ పని చేయడం చేతగాక, మరోవైపు నుండి కార్యం సాధించడానికి పూనుకొన్నాం. వచ్చా, రాదా అనే దాంతో సంబంధం లేకుండా పరీక్షా ఫలితాలను ప్రభావితం చేసే వంకర మార్గాలలో నడుస్తున్నాం. దీనర్థం పిల్లల్ని పరీక్ష తప్పించాలని కాదు. పరీక్షలే పరమార్థం కాకూడదు. చదువుల్లేకుండా సర్టిఫికేట్లు ఏమి చేసుకొంటారు? **పిల్లల్ని వట్టి చేతులతో ఇండ్లకు పంపడం ఎంత అన్యాయం?**

ఈ ఉత్తుత్తి చదువులు కార్పోరేట్ల యజమానులకు లాభం. వారి ఇంటర్ విద్యా వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయల్లా జోరుగా సాగుతుంది. డబ్బున్న పిల్లలు అర్హతలతో సంబంధం లేకుండా పాసైన వాళ్లంతా ఇంటర్లో చేరిపోతారు. డబ్బు లేనివాళ్లు కూడా అప్పులు చేసి ఆస్తులు అమ్మి ప్రైవేట్ జూనియర్ కాలేజీల సామంతరాజులకు పన్నులు చెల్లించుకొంటారు. అవసరమనుకుంటే అక్కడ కూడా పిల్లల్ని పైకి ఎక్కిస్తారు. ఎందుకంటే కుప్పలు తెప్పలుగా ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయి గదా! వాటిలో ప్రవేశించడానికి ముందు కోచింగ్ అనే వ్యాపారం ఉండనే ఉంది. అంతా వ్యాపారమే. డబ్బులే డబ్బులు.

ఆ ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ, మెడికల్ కాలేజీల్లోనూ నెగ్గారనుకోండి ఏం జరుగుతుంది? మెరికల్లాంటి యువతీ యువకులు అమెరికాకు ఎగిరిపోతారు. లేదా ఏ విదేశాలకో వలసలు పోతారు. చివరకు మనకు మిగిలిందేమిటి? తల్లిదండ్రులకు అప్పులు. పరిశ్రమలకు నిపుణుల కొరత, ఆసుపత్రులలో వైద్యుల కొరత.

ఇది ఎలా ఉందంటే "పక్కింటోడు మన చేలో పంట కోసుకు పోతుంటే నేను పరిగ ఏరుకొంటాలే" అన్నట్లు ఉంది. పరిస్థితులు ఇలా పెట్టుకొని "నవ్యాంధ్రప్రదేశ్, విద్యాంధ్రప్రదేశ్, విజ్ఞానాంధ్ర ప్రదేశ్" అంటూ చెప్పే బడాయి కబుర్లకు అర్థమే లేదు.

పరిస్థితులు ఇంతటితో ఆగిపోవు. పట్టాలు పుచ్చుకొని ఎలాంటి నైపుణ్యం లేని నిరుద్యోగులైన యువకులు గోళ్లు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చొని ఉండరు. బతకడానికీ దొడ్డిదార్లు వెదుకుతూ ఉంటారు. మన నవ్యాంధ్రను, ఆందోళనాంధ్రగా, నేరాంధ్రగా మార్చడానికి శక్తికొలది ప్రయత్నిస్తూ ఉంటారు.

దీనికి ఒక్కటే పరిష్కారం. ప్రాథమిక విద్యను పటిష్టం చెయ్యడం. హైస్కూల్ దాటగానే ఏదో ఒక సాంకేతిక విద్యను (వృత్తి) అందించడం. **అటువంటి "విద్య చేతిలో ఉన్నవాడికి జీవితంపైన ఆశ, ఆత్మబలం ఉంటుంది. ఇలాంటి వారితోనే సమాజం ముందుకు వెళ్తుంది."**

# ఆంధ్రప్రదేశ్ - ప్రత్యేక హోదా ఆవశ్యకత



కెఎస్ లక్ష్మణరావు
మాజీ ఎమ్మెల్సీ

ప్రత్యేక హోదా ద్వారా ఒక రాష్ట్రం త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి, కేంద్రం నుంచి గ్రాంట్‌లు, సహాయం పొందటానికి అవకాశం ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లుపై చర్చ సమయంలో ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ 20.02.2014న పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరి హోదాను ఐదేళ్లపాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆనాడు రాజ్యసభలో ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ 'కేవలం ఐదేళ్లు మాత్రమే ప్రత్యేక హోదా కల్పిస్తే ఆంధ్ర ప్రదేశ్‌కు కొత్తగా పరిశ్రమలు రావడానికి, ఉత్పత్తి ప్రారంభించడానికి సమయం సరిపోదు. అందువల్ల ప్రత్యేక హోదాను పదేళ్లకు పెంచాలి' అని కోరారు. ఇప్పుడు అనేకమంది కేంద్ర మంత్రులు ప్రత్యేక హోదా సాధ్యంకాదు అని ప్రకటించడం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయడమే. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 14వ ఆర్థికం సంఘం ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వొద్దు అని చెప్పినదని చెప్పడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించడమే అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక హోదా పూర్వా పరాలు పరిశీలిద్దాం.

**ఆర్థిక వనరుల పంపిణీ :**

కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి భారత రాజ్యాంగం 280వ నిబంధన ప్రకారం ఐదేళ్లకొకసారి ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయాలని చెప్పింది. ఇప్పుడు 14వ ఆర్థిక సంఘం పనిచేస్తున్నది. పన్నుల ద్వారా వచ్చే లక్షలకోట్లు ఆదాయాన్ని ఈ సంఘం కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది. దీనితోపాటు ఐదో పంచవర్ష ప్రణాళికా కాలంలో నిధుల పంపిణీకి సంబంధించి ఆనాటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గాడ్గిల్ కొన్ని ప్రతిపాదనలు చేశారు. దీనిని 'గాడ్గిల్ ఫార్ములా' అంటారు. కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆయన ప్రతిపాదించారు.

**ప్రత్యేక హోదా పొందిన రాష్ట్రాలు :**

ప్రస్తుతం భారతదేశంలో 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఉంది. 1969లో తొలుత గాడ్గిల్ ఫార్ములా ప్రకారం అస్సాం, నాగాలాండ్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా లభించింది. తరువాత అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఉత్తరాఖండ్, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా లభించింది. ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా లభించాలంటే కేంద్రం ప్రతిపాదించిన తీర్మానాన్ని 'జాతీయ అభివృద్ధి మండలి(ఎన్‌డిసి) ఆమోదించాలి. ఎన్‌డిసికి ప్రధానమంత్రి చైర్మన్‌గా, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు, కొంతమంది కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు.

**ప్రత్యేక హోదా పొందాలంటే :**

ఒక రాష్ట్రం ప్రత్యేక హోదా పొందాలంటే ప్రణాళికా సంఘం కొన్ని సూచికలు రూపొందించింది. అవి....

1. కొండ ప్రాంతాల రాష్ట్రాలు 2. తక్కువ జనసాంద్రత గల రాష్ట్రాలు 3. గిరిజన జనాభా ఎక్కువగా గల రాష్ట్రాలు 4. వ్యూహాత్మకంగా ఇతర దేశాలతో సరిహద్దులు గల రాష్ట్రాలు 5. ఆర్థిక, మౌలిక వసతులలో వెనకబడిన రాష్ట్రాలు 6. ఆర్థిక వనరుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలు (నాన్ వయబల్ నేచర్ ఆఫ్ స్టేట్ ఫైనాన్స్).

పై సూచికలు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు చివరి రెండు అంశాల ద్వారా ప్రత్యేక హోదా కల్పించాలి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రూ.16000 కోట్ల రెవెన్యూ లోటు ఎదుర్కొంటున్నది. గత ఆరు దశాబ్దాల్లో 13 జిల్లాలు పారిశ్రామికంగా, ఆర్థికంగా వెనుకబడ్డాయి.

**ప్రత్యేక హోదా ప్రయోజనాలు :**

ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అనేక ప్రయోజనాలు చేకూరతాయి. వాటిలో ముఖ్యమైనవి....

1. ఎక్సైజ్ సుంకాలు, కస్టమ్స్ పన్నులు, ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నులు తదితరాల్లో రాయితీలు లభిస్తాయి. దీనివల్ల పారిశ్రామికాభివృద్ధి వేగంగా జరుగుతుంది.
2. ప్రత్యేక హోదా గల రాష్ట్రాలకు కేంద్రం అందించే సహాయం 90% గ్రాంట్‌ల రూపంలో, 10% లోన్లు రూపంలో ఇస్తుంది. మిగిలిన రాష్ట్రాలకు 30% గ్రాంట్‌లు, 70% లోన్లు రూపంలో సహాయం అందుతుంది.
3. కేంద్ర ప్రణాళికా వ్యయంలో 30% ప్రత్యేక హోదా రాష్ట్రాల్లోనే ఖర్చు చేయాలి. మిగిలిన అన్ని రాష్ట్రాలకు 70% లభిస్తుంది.
4. కేంద్ర ప్రాయోజిత, విదేశీ రుణ ఆధారిత ప్రాజెక్ట్ నిధుల్లో 90% రాష్ట్రానికి గ్రాంట్‌గా లభిస్తాయి.
5. గిరిజన ఉప ప్రణాళికకు, కొండ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రత్యేక నిధులు లభిస్తాయి.
6. 2011-12లో కేంద్ర రాష్ట్రాలకు అందించిన సహాయం పరిశీలిస్తే ప్రత్యేక హోదా ఆవశ్యకత అర్థమవుతుంది.

రాష్ట్రాలకు కేంద్రం అందించిన సహాయం రూ.1,04,016 కోట్లు.
ప్రత్యేక హోదా రాష్ట్రాలకు రూ.58,103 కోట్లు (55.86%)
సాధారణ రాష్ట్రాలకు రూ.45,913 కోట్లు (44.14%)

**ఆంధ్రప్రదేశ్‌కు ఆవశ్యకత :**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని ఆదేశించింది. ఎన్‌డిసి ఆమోదం తరువాత ప్రత్యేక హోదా అమలు చేస్తామని ప్రణాళికా సంఘం ప్రకటించింది. 2014 జులై 31న కేంద్రమంత్రి ఇంద్రజిత్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా యిచ్చే విషయాన్ని ప్రణాళికా సంఘం పరిశీలిస్తుందని పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కప్పదాటు వేస్తోంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాజకీయ పక్షాలను విశ్వాసంలోకి తీసుకొని అఖిల పక్షాన్ని ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడాలి. మేధావులు, విద్యావంతుల ఆలోచనను పరిగణలోకి తీసుకోవాలి.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధించాలి



**నాగటి నారాయణ**, STFI జాతీయ ఉపాధ్యక్షులు

**మా**నవ సమాజ అభివృద్ధిలో అనేక అసమానతలు, హెచ్చుతగ్గులు, వివక్షతలు కొనసాగినట్లు చరిత్ర తెలియజేస్తోంది. భారతదేశంలో సుదీర్ఘకాలం ఘనీభవించిన వర్ణవ్యవస్థ, కులాల విభజన వలన ఆధునిక కాలంలోనూ అసమానతలు, వివక్షతలు కొనసాగుతూనే వున్నాయి. ఈ సామాజిక సమస్యను కొంతమేరకు అధిగమించటానికే రిజర్వేషన్‌లు అమల్లోకి వచ్చాయి. విద్య, ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు వుండాలని రాజ్యాంగం ఆదేశించింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగల వారికి తగినంత ప్రాతినిధ్యం కోసం రిజర్వేషన్లు కల్పించాలని ఆర్టికల్ 16 (4-ఎ)లో పేర్కొనబడింది. వెనకబడిన తరగతుల వారికి అలాంటి అవకాశం కల్పించాలనే నిబంధన చేర్చబడింది. జనాభా ప్రాతిపదికన నిర్ణయించిన కోటాలు గనుక వివిధ రాష్ట్రాల్లోని రిజర్వేషన్‌ల శాతాల్లో తేడాలు వుంటాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 6%, బీసీలకు 29% రిజర్వ్ చేయబడినవి. కేంద్రప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 7% రిజర్వ్ చేయబడినవి. గడిచిన ఐదున్నర దశాబ్దాల్లో అమలు జరిగిన రిజర్వేషన్‌ల వలన దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల ప్రజలు చాలామంది చదువుకున్నారు. కొంతమందికి ఉద్యోగాలు వచ్చాయి. చట్టసభలు, స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్‌లు అమలు జరగటం వలన రాజకీయ రంగం, ప్రజాప్రాతినిధ్యాల్లోనూ రాణించగలిగారు. ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో కూడా కొంత అభివృద్ధి చెందారు. కానీ యిప్పుడు ఆ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

### ఎస్సీ, ఎస్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ షరతులకు తలవంచి, ప్రైవేట్ పెట్టుబడిదారుల ఒత్తిళ్లకు లొంగిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు అమలు చేస్తున్న తప్పుడు ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగం క్రమంగా క్షీణించిపోతోంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రభుత్వరంగ కార్యాలయాలు, సంస్థల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయటంలేదు. రేషన లైజేషన్, సర్దుబాటు పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయటం, ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్‌లను విలీనం చేయటం జరుగుతోంది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో ప్రభుత్వ అవసరాలు తీర్చుకొంటూ రెగ్యులర్ నియామకాలు చేయటం లేదు. అందువలన అందరితోపాటు ఎస్సీ, ఎస్టీలకు రావాల్సిన ఉద్యోగాలు రావటం లేదు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు, వృత్తివిద్యా సంస్థల పనివిధానం కుంటుపడటంతో బడుగుబలహీన వర్గాల పిల్లలు పోటీ ప్రపంచంలో నిలబడలేక పోతున్నారు. ప్రభుత్వరంగంలో రిజర్వేషన్‌లు వున్నా ఆచరణలో విద్యా ఉద్యోగ అవకాశాలు ఎండమావుల్లా మారిపోయాయి. నిరుద్యోగ యువత పెరిగిపోతోంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి తరగతుల్లో అసంతృప్తి, అలజడి రగులుతోంది. క్రొత్త ఆలోచనలు, సరిక్రొత్త డిమాండ్లు ముందుకొస్తున్నాయి.

### ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కావాలి

స్వతంత్ర భారతదేశం ఎంచుకున్న మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండూ వున్నాయి. రిజర్వేషన్లు మాత్రం ప్రభుత్వరంగానికే పరిమితం అయినవి. పాలకవర్గాలు అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణకు పెద్దపీట వేయటంతో ప్రభుత్వ రంగ సంస్థలు 15 శాతానికి తగ్గిపోగా ప్రైవేట్‌రంగం 85 శాతానికి పెరిగిపోయింది. విద్యాఉద్యోగ అవ కాశాల్లో కూడా ఆ మార్పు వచ్చింది. రిజర్వేషన్‌లు వున్న ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలులేవు, ఉద్యోగాలువున్న ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్‌లు లేవు. అందువలన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అపారమైన అన్యాయం జరుగుతోంది. ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్‌లు అమలు జరిగితేనే ఎంతో కొంత న్యాయం లభించగలదు. రాజ్యాంగ నిర్మాణ సభలో జరిగిన చర్చల్లో 1946లోనే ప్రైవేట్‌రంగంలో కూడా రిజర్వేషన్ లు పాటించాలనే నిబంధనను చేర్చాలని అంబేద్కర్ ప్రతిపాదించినా మిగిలిన సభ్యులు అంగీకరించ లేదు. ఆనాడు ప్రైవేట్‌రంగం కూడా చాలా చిన్నదిగా ఉండడమూ ఒకకారణం కావచ్చు. 1960 దశకంలోనే ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్‌ల కోసం చెదురుమదురుగా ఉద్యమాలు ఉద్భవించాయి. అందుకను గుణంగా 1965లో కేంద్రప్రభుత్వం ఒక ప్రయత్నం చేసి మళ్లీ వెనక్కితగ్గింది. 1972లో ఇందిరాగాంధీ అనుసరించిన ఓటుబ్యాంక్ రాజకీయాల్లో భాగంగా ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్‌లు అంటూ హడావిడి చేసి ప్రైవేట్ కంపెనీల అభ్యంతరంతో వెనకడుగువేసింది. ఆ తర్వాత 2004 ఎన్నికల సమయంలో ఈ డిమాండ్ మరింత ముందుకొచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి తగిన మెజార్టీ రాకపోవటం, 'యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్' ఏర్పడటం దానికి వామపక్షాల మద్దతూ అవసరం కావటంతో ఆనాడు రూపొందిన 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్'లో ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్‌ల కోసం అవసరమైన చర్యలు చేపట్టాలనే అంశాన్ని చేర్చటం జరిగింది. ఆ మేరకు 2004 నవంబర్ 18న 218 కార్పొరేట్ సంస్థలకు కేంద్రప్రభుత్వ సామాజికన్యాయం, సాధికారిత శాఖమంత్రి మీరాకుమార్ లేఖలు వ్రాశారు. 21 సంస్థలు తమకు సాధ్యం కాదని జవాబు వ్రాశాయి. మిగిలిన సంస్థలు కేంద్రప్రభుత్వ లేఖలను చెత్తబుట్టదాఖలు చేశాయి. కావాలంటే ఎస్సీ, ఎస్టీలు చదువుకోవటానికి కొన్ని స్కూళ్లు పెడతాం, కొంతమందికి స్కాలర్ షిప్‌లు ఇస్తాం, వృత్తి విద్యా శిక్షణలు కల్పిస్తాం అంతేగానీ ఉద్యోగాలు మాత్రం ఇచ్చేదిలేదని 22 సంస్థలు తిరుగులేఖలు వ్రాశాయి. పోటీతత్వంతో నడిచే ప్రైవేట్ సంస్థల్లో ప్రతిభా నైపుణ్యంగల ఉద్యోగులే పనిచేయగలరని, రిజర్వ్‌డ్ అభ్యర్థులకు ఉద్యోగాలు యిస్తే సామర్థ్యం దెబ్బతింటుందనీ, కంపెనీలు దివాళా తీస్తాయని వాదించారు. ఆ మేరకు కార్పొరేట్ దిగ్గజాలైన రాహుల్ బజాజ్, కె.ఎం.బిర్లా, నౌషద్‌ఫోర్బ్స్, జె.ఎన్.గోద్రెజ్, అజీమ్‌ప్రేమ్‌జీ, గౌతమ్‌థాపర్ తదితరులు తమ నిశ్చితాభిప్రాయాన్ని నొక్కివక్కాణిస్తూ కేంద్రానికి పెద్ద లేఖ వ్రాశారు.

### ఎస్సీ, ఎస్టీల్లో ప్రతిభగల వారు లేరా?

ప్రతిభ పేరుతోనే ప్రైవేట్ సంస్థలు రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తు న్నాయి. అది అబద్ధం అని కేంద్రప్రభుత్వం ఒప్పించలేక పోతోంది. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌లో ప్రతిభలేదా? ఐఏఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్ తదితర

# రేషనలైజేషన్‌పై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం

పాఠశాల విద్యాశాఖలో రేషనలైజేషన్, బదిలీల ప్రక్రియలపై ఉపాధ్యాయ సంఘాలతో ముందుగా చర్చించాలని అనేక సార్లు విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేశారు.

మే 16వ తేదీన విద్యాశాఖ కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, డైరెక్టర్ కె.సంధ్యారాణిల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో డైరెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది.

సమావేశం ప్రారంభంలో పాఠశాల విద్యాశాఖ తయారుచేసిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలోని విద్యారంగ పరిస్థితులు వివరించారు. దేశంలోనే మన రాష్ట్రం అగ్రభాగాన నిలవాలంటే పంచశీల సూత్రాలను అమలు చేయాలని వివరించారు. అందుకోసం రేషనలైజేషన్ జరగాలని విద్యాశాఖ ప్రతిపాదించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం 1 కి.మీ. పరిధిలో 30మందిలోపు విద్యార్థులుగల ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయాలని, 3 కి.మీ. పరిధిలో 6,7 తరగతుల్లో 35లోపు, 6,7,8 తరగతుల్లో 55లోపు విద్యార్థులుంటే విలీనం చేయాలని, 5 కి.మీ. పరిధిలో 75లోపు విద్యార్థులున్న ఉన్నత పాఠశాల విలీనం చేయాలని, ఒకేచోట రెండు పాఠశాలలున్న ప్రాంతాల్లో (బాలురు, బాలికలు) తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా మార్చాలని ప్రతిపాదించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుల్ని నియమిస్తామని ప్రతిపాదనలు చేశారు.

15వ తేదీన ఫ్యాప్టో హైదరాబాద్ యుటియఫ్ ఆఫీసులో సమావేశమై 16వ తేదీ సమావేశం అజెండాపై చర్చించి ఏకాభిప్రాయంతో ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడమైనది.

**రేషనలైజేషన్ గురించి ముఖ్యమైన ప్రతిపాదనలు :**

1. ప్రతి గ్రామంలో తరగతికి ఒక టీచర్, అన్ని సౌకర్యాలతో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.
2. సమగ్ర మూల్యాంకనము, ఇంగ్లీషు బోధన దృష్ట్యా, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా ఉండాలి.
3. పిఎస్‌హెచ్‌ఎం (ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టులు) పోస్టులన్నింటిని జిల్లాల్లో అన్ని మండలాలకు సమానంగా కేటాయించి, ఆయా పాఠశాలల్లో శాశ్వతంగా ఉంచాలి.
4. యుపి పాఠశాలలకు అన్ని సబ్జెక్టు టీచర్ పోస్టులు మంజూరు చేయాలి.
5. ఉన్నత పాఠశాలల్లో జిఓలు 55,61 రద్దు చేసి 1:30 నిష్పత్తిలో స్టాఫ్ ప్యాట్రన్ మార్చాలి. ప్రతి మీడియంకు 7 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఇవ్వాలి. ప్రతి 250 మంది విద్యార్థులకు పిఇటి పోస్టులు మంజూరు చేయాలి, ప్రతి రెండవ పిఇటి పోస్టు మహిళలకు ఇవ్వాలి.
6. కంప్యూటర్ బోధనకు టీచర్లను ప్రత్యేకంగా నియమించాలి.
7. ప్రతి 400మందికి ఒక డ్రాయింగ్, ఒక క్రాఫ్ట్ పోస్టులు మంజూరు చేయాలి. ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలి.

అన్ని రకాల జాబితాలు డిఇఓ కార్యాలయాల్లో ప్రదర్శించాలి. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ సంఘాల సమావేశాలు నిర్వహించి అభ్యంతరాలు తొలగించాలి.

---

ఆలిండియా పోటీ పరీక్షల్లో నెగ్గి ఆయారంగాల్లో రాణించిన వారిలో దళితులు, గిరిజనులు లేరా? ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి అందరి ప్రశంసలు పొందిన ఆనంద్, పూర్ణ దళితులు కారా? ఎం.పీ.లు, ఎంఎల్ఏలతో పాటు మంత్రులు, ఉన్నత పదవుల్లో ఎస్సీలు, ఎస్టీలు వుండటం వలన ప్రతిభాపాటవాలు దెబ్బతిన్నాయని చెప్పగలరా? ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ప్రజలకు ఎంతో వుపయోగపడుతున్న భారతరైల్వేలో రిజర్వేషన్‌లు వున్నాయి. రిజర్వేషన్‌లు అమల్లో వున్న ఎల్‌ఐసి, బ్యాంక్‌లు లాభాల్లో నడుస్తున్నాయి. రిజర్వేషన్‌లు లేని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు దివాళా తీస్తున్నాయి. ప్రతిభగల వారితోనే పనిచేసిన లక్షలాది ప్రైవేట్ కంపెనీలు, ఫ్యాక్టరీలు నష్టాలతో నడుస్తూ మూతపడుతున్నాయి. ప్రతిభ అనేది పుట్టుకతోనో, కులంతోనో వచ్చేది కాదని, పరిసరాల ప్రభావం, కుటుంబ నేపథ్యం, ఆర్థిక సాంస్కృతిక ఆలంబన, అవకాశాల అందుబాటు వలన ప్రజ్ఞాపాటవాలు సమకూరుతాయని అనేకమంది శాస్త్రవేత్తలు చెప్పారు. కనుక ఆ వంకతో ప్రైవేట్ సంస్థలు రిజర్వేషన్‌లను నిరాకరించడం మరీ అన్యాయం.

## ప్రైవేట్ సంస్థలూ సామాజిక బాధ్యత వహించాలి

స్వతంత్ర భారతదేశం సత్వరాభివృద్ధికోసమంటూ పాలకవర్గాలే ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాయి. భూములు, విద్యుత్, రహదారులు, నీరు, సహజ వనరులను ఉచితంగా లేదా నామమాత్రపు ధరలతో వినియోగించుకుని విపరీతమైన లాభాలు గడించాయి. కార్పోరేట్ దిగ్గజాలుగా, బహుళజాతి సంస్థలుగా విస్తరించి ఆడిందే ఆట పాడిందే పాటగా ప్రవర్తిస్తున్నాయి. లక్షలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని రాయితీల పేరుతో కొల్లగొడుతున్నాయి. మొన్న 2015-16 వార్షిక బడ్జెట్‌లో కార్పోరేట్ పన్నులను 32% నుండి 25%కి తగ్గించనున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు. క్రొత్త ప్రాజెక్టులను ప్రైవేట్ భాగస్వామ్యంతోనే నిర్వహిస్తామని చెప్పారు. దీనితో ప్రైవేట్ సంస్థల హవా విశ్వరూపం దాల్చుతుంది. సహజ సంపదను, ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకున్న ప్రైవేట్ సంస్థలు సామాజిక బాధ్యతనూ నిర్వర్తించాలి. ఇప్పుడైనా ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్‌లకు పూనుకోవాలి. ఆపని కేంద్రప్రభుత్వమే చేయాలి. అందుకు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు పెద్దఎత్తున సమైక్య ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలి.

## రాజకీయ పార్టీలు స్పందించాలి

ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్‌ల కోసం రాజకీయ పార్టీలు నిజాయితీగా కృషిచేస్తే ఫలితం వచ్చే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పిస్తామని మేనిఫెస్టోల్లో పేర్కొంటుంది, ప్రచారాల్లో వాగ్దానం చేస్తుంది. ఎన్నికలు ముగిసిన తర్వాత మూలనపడేస్తుంది. బిజెపి మూల సిద్ధాంతమే (వర్ణవ్యవస్థ, మనుధర్మం) రిజర్వేషన్‌లకు వ్యతిరేకం. ప్రభుత్వరంగ సంస్థలను మరింత దివాళా తీయించటానికే ప్రత్యేకంగా డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్‌లను నిజాయితీగా బలపరుస్తున్నది వామపక్ష పార్టీలే. ప్రభుత్వ రంగాన్ని అడుగడుగునా బలపరుస్తూ వస్తున్న సిపిఐ(ఎం) ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనకోసం ప్రత్యేక ఉద్యమానికి పూనుకోవటం మంచి పరిణామం. అదేవిధంగా అన్ని రాజకీయపార్టీలు స్పందించాలి. దళిత, గిరిజన సంఘాలు, సామాజిక సంస్థలు, వామపక్షాలు సమైక్యంగా ఉద్యమిస్తే ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్లు సాధించే అవకాశం వుంది.

# బాలకార్మిక వ్యవస్థ చట్టబద్ధత సమాజానికి చేటు



పీడిత సమాజంలో పీడనకు బలవుతున్న ఒక వర్గం బాలకార్మికులు. బాలకార్మికులు ఎక్కువుగా ఉన్న సమాజం అభివృద్ధి చెందలేదని ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల అనుభవాలను, ఆదేశాలలో పరిస్థితులను ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, ఐక్యరాజ్యసమితి 2013 సం॥ నుండి హెచ్చరిస్తుంది. 6 యేండ్ల నుండి 14 యేండ్ల వయసుగల బాలలంతా బడులలోనే ఉండాలి, ఒక్కరు కూడా బాల కార్మికులుగా ఉండరాదనే రాజ్యాంగ సూత్రాలను, విద్యాహక్కు చట్టాలను విస్మరించి ఒక అడుగు ముందుకేసి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వము బాలకార్మిక వ్యవస్థను చట్టబద్ధం చేస్తామనే కేంద్ర కేబినేట్ నిర్ణయం విస్తుగొలుపుతున్నది.



కె.విజయగౌరి
రాష్ట్ర సహాధ్యక్షులు

పాఠశాలలు ముఖం కూడా చూడని బాలలు దాదాపు 80 లక్షలమంది ఉండగా, ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయక మధ్యలో బడి మానేసిన వారు మరో 8కోట్లమంది ఉన్నారని యునిసెఫ్ ప్రకటించింది. ఈ పిల్లలంతా వ్యవసాయ భూముల్లో, కార్ఖానాల్లో, హోటళ్లలోనూ, యాచకులుగానూ ఉన్నారు. ఈ పరిస్థితిని యునిసెఫ్ జాతీయ అత్యవసర పరిస్థితిగా చెప్పింది. నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ సర్వేలో సామాజిక వర్గాల (బడుగు, బలహీన) పిల్లలు గణనీయమైన సంఖ్యలో బాలకార్మికులుగా ఉన్నారని తేల్చిచెప్పింది.

భారత సమాజంలో వ్యవస్థాగతంగా నెలకొన్న అసమానతలు, దేశంలో 75%మంది జనాభా పేదలుగా, 42 కోట్లమంది దారిద్ర రేఖకు దిగువున నివశిస్తున్న నేపథ్యంలో ఆ బాలలు బాలకార్మికులుగా మారిపోతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు, ఆ పౌరులే మన దేశానికి పెద్దశక్తి అని చెబుతున్న ప్రభుత్వం యువతను వారి ఆలోచనలను, నైపుణ్యాలను శక్తి వినియోగించుకోవాల్సిందిపోయి బాల కార్మిక వ్యవస్థను చట్టబద్ధం చేస్తుందట.

బాలకార్మికులుగా ఉన్నారు గనుకనే ఆహార, ఆరోగ్యాలపరంగా గణాంకాలు పరిశీలిస్తే 100మందిలో 70మంది రక్తహీనతతో, కోటి మంది బాలలు అంధత్వంతో, 47%మంది పౌష్టికాహార లోపంతో, 40%మంది పిల్లలు జల కాలుష్యంతో చనిపోతున్నారని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తెలియజేసింది. వెట్టిచాకిరి చేస్తున్న బాలకార్మికుల పరిస్థితి ఇదే. ఈ బాలకార్మికులందరికీ ఆహార సమస్య తీవ్రంగా ఉంది గనుకనే బడులకు దూరం అవుతున్నారు. ఆహార సమస్య, ఇంటి ఆదాయ సామాజిక సమస్యలు వెంటాడుతున్న కుటుంబాలలో బిడ్డలు ఆకలి, కనీస అవసరాలు తీరక బాలకార్మికులుగా నెట్టబడుతున్నారనేది నగ్న సత్యం.

ఇతర దేశాలలో బాలకార్మికులు లేకుండా చర్యలు తీసుకుంటే, భారత్‌లో మాత్రం ఏకంగా బాలకార్మిక వ్యవస్థను చట్టబద్ధం చేస్తాననడం సమాజానికి సిగ్గుచేటు. అందరికీ విద్యను దేశ ఆర్థిక వ్యవస్థ విజయానికి కీలకమైన అంశంగా గుర్తించాలని ఇప్పటికి కొన్నివేల విద్యా సమ్మిట్‌లలో నిర్ణయం చేసినా నిర్లక్ష్యం చేయడం కారణంగానే బాలకార్మిక వ్యవస్థ మరింత పెరుగుతుంది. దీనికి కారణం రాజ్యాంగం ఆదేశించిన విద్య బాధ్యతల నుండి వైదొలగేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు. తాజాగా ప్రపంచ వ్యాప్తంగా మతఛాందసువాదులకు వ్యతిరేకంగా చేసిన మలాలా పోరాటం, బాలకార్మికులను వెట్టిచాకిరీ సంకెళ్ల నుండి విముక్తి కోసం కృషి చేసిన సత్యార్థి వంటి వారిని ఉన్నతమైన బిరుదులు ఇచ్చి ప్రపంచమంతా సత్కరించింది. ఇది జరిగి నిండా రెండేళ్లుకూడా కాలేదు. కేంద్రంలో నూతన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక కేబినేట్ ఆమోదాన్ని ఈ వ్యవస్థ చట్టబద్ధతకు తీసుకున్నారంటే వారిని మరింత వెట్టిచాకిరికి దగ్గర చేయడమే.

ప్రపంచంలో ధనిక దేశాలు చుట్టూ తిరిగి, వాటి తోక పట్టుకుని వెళ్తున్న మనలాంటి దేశాలు ఒకవైపు ఆర్థిక సంక్షోభానికి కారకులవుతున్న కార్పొరేట్ సంస్థలకు, వాటిని పెంచిపోషిస్తున్న ఆర్థిక సంస్థలను ఆదుకునేందుకు భారత్‌లో ఉన్న వనరులున్నంటినీ తాకట్టు పెడుతున్నారు. అన్ని దేశాలకు తిరిగి మా దేశానికి రండి అన్ని రకాల రాయితీలు కల్పిస్తామని యేడాది పాటు ఇటువంటి బృహత్తర కార్యక్రమంలో ఉన్నారు. కార్మిక చట్టాలు కార్పొరేట్లకు అనుగుణంగా మార్చబోతున్నారు. ఇవన్నీ చాలవని భారత్‌లో బాలలు బాగా కష్టపడి పనిచేస్తారు. వారి శ్రమ చాలా కారు చౌకగా లభిస్తుంది, కనుకనే కోట్లాది బాలకార్మికుల వ్యవస్థను చట్టబద్ధం చేస్తామని చెబుతున్నారు. ఎన్నోరంగాలలో వారి తెలివి తేటలను, నైపుణ్యాలను వినియోగించు కోవాల్సిన పాలకులు తిరోగమన చర్యలతో అభివృద్ధి సాధ్యమా?

తాజా సమాచారం ప్రకారం పిల్లలపై తగిన పెట్టుబడులు పెట్టని కారణంగా భారత్‌లోనే కోట్ల సంఖ్యలో బాలకార్మికులు ఉన్నారని వరల్డ్ ఎడ్యుకేషన్ సర్వే వెల్లడిస్తోంది. అంతేకాదు మన సమాజంలో బాలలు నేరగాళ్లుగా, సంఘ విద్రోహ శక్తులుగా, తీవ్రవాదులుగా ప్రథమ స్థానంలో ఉన్నారంటే ఆ ఈడు బాలల పట్ల బాధ్యత లేకపోవడమే. ఆ బాలల కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చకపోవడమే కారణాలని అనేక అంశాలు తేటతెల్లం చేశాయి. 2011 నుండి వివిధ నేరాలలో అరెస్టు అయిన వారిలో 10వ స్థాయి విద్యను



కూడా పూర్తి చేయనివారి సంఖ్య 29,444మంది. వీరిలో బాలకార్మికులు 6,122 మంది, 12,803మంది ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయలేదు. ఈ గణాంకాలు దేశాభివృద్ధిని సూచిస్తాయా?

ఇతర దేశాలైన చైనా, వెనుజులా, ఫిన్లాండ్, నార్వే, డెన్మార్కు, ఉత్తర యూరప్ దేశాలు, క్యూబా వంటి దేశాలలో అమలు జరుగుతున్న శిశు సంక్షేమ విధానాలు, పటిష్ట విద్యా విధానాలను అధ్యయనం చేసి అటువంటి పథకాలను అమలుచేస్తే భారత్ నిజంగా వెలుగుతుంది. పౌర సమాజంలో రేపటి పౌరుల పాత్రను సక్రమమైన మార్గంలో, అభివృద్ధికి ఛోదక శక్తులుగా తయారు చేయడంలో రాజ్యాంగ విలువలను కాపాడండి. బాలకార్మికుల మేధస్సుకు కొదవలేదు. అటువంటి పౌరుల పాత్రను సక్రమమైన మార్గంలో పెట్టాలంటే ఆ వ్యవస్థ నుండి విముక్తి కలిగించాలి. అది జరగకపోతే అన్ని స్థాయిలలో అసమానతలు పెరుగుతూనే ఉంటాయి. వినాశకర సంస్కరణల పుణ్యమా అంటూ రైతుకూలీగా, కార్మికుడు ఉపాధిరహిత జీవిగా, బాలలు యాచకులుగా, కుటుంబాలు వలస జీవులుగా మారిపోతున్న క్రమంలో ఆ కుటుంబాల బిడ్డలు బాలకార్మికులుగా మారుతున్నారు. ప్రతి బాలపౌరులకు మంచి భవితను కోరుకునే హక్కు ఉంది. ఇదే అమలు చేస్తే ఈ సమాజంలో అన్నార్తులు, అనాథలు, యాచకులు, నేరగాళ్లు, సంఘవిద్రోహ శక్తులు ఉండరు. అటువంటి మంచి సమాజం బాలకార్మికులను వెట్టిచారికీ నుండి, పనినుండి విముక్తి చేసి, విద్య నందించడం ద్వారా సాధ్యపడుతుంది. సమాజాభివృద్ధికి ఏ అంశాలైతే తిరోగమనంగా, అరిష్టంగా, విలువలను దిగజార్చేవిగా ఉన్నాయో వాటినే పెంచి పోషించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు చేస్తున్నది.

ఇటువంటి బిల్లులను చట్టసభలలో మెజార్టీ ప్రభుత్వాలు ఆమోదాలకు పొందితే పొందవచ్చుగాక, కాని ఇది భారతావనిలో బాలల బాల్యానికి సంబంధించినది. బాల్యాన్ని చిదిమే హక్కు ఎవరికీ లేదు. ఇటువంటి వ్యవస్థకు కారకాలుగా గల దారిద్ర్యం, సామాజిక పరిస్థితులు. ఇటువంటి పరిస్థితుల నుండి బయటపడేలా చర్యలు తీసుకుంటారని బాలకార్మికుల కుటుంబాలు ఆశ పడుతుంటే, ఆశిస్తుంటే దానికి భిన్నంగా చట్టబద్ధత అంటే, ఇంకా వాళ్ల గురించి ఆలోచించాల్సిన అవసరంలేదని తెలియజేప్పటమే. ఇదే జరిగితే ప్రపంచ దేశాలు విస్తుపోతాయి. బాలల భవిష్యత్‌కు భారత్‌లో భరోసా లేనట్లే. కనుక ఇప్పటికైనా బాలల సర్వతోముఖాభివృద్ధికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కల్పించి, బాలకార్మిక వ్యవస్థను రద్దుచేసి, బాలల హక్కులు కాపాడ టానికి చర్యలు తీసుకుంటేనే మేలు అని పాలకులు గమనించాలి.

## ముఖ్యగమనిక

**ఐక్యఉపాధ్యాయ** పత్రిక విజయవాడ కేంద్రంగా నడుప బడుతుంది. పత్రికకి పంపే వ్యాసాలు, ఉద్యమ వార్తలు, కథలు-కవితలు-గేయాలు, ప్రశ్నలు అన్ని రకాల వార్తలు **ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ- 520002 అడ్రసుకు** పంపాలి, లేదా **E-Mails : ikyopadhyaya1975@gmail.com**కి పంపాలి.

కనీసం పది పత్రికల చందాలు మాత్రమే ఆన్‌లైన్‌లో స్వీకరించబడును. పదిలోపు చందాలను డిడి / ఇఎంఓ (పోస్టల్) ద్వారా పంపాలి.

**కవిత**

# బడిబాట

– తాటికొండ సరోజిని, కందుకూరు, ప్రకాశం జిల్లా

పల్లవి : రారండోయ్ రారండి
బాలల్లారా రారండి
హాయిగా సెలవులు గడిపాము
ఆనందంగా బడిబాట పడదాము ||రారండోయ్||

చరణం : రంగు రంగుల కాగితములతో
బడినంతా అలంకరిద్దాం
చూచువారికి ముచ్చటగా
బడినంతా ముస్తాబు చేద్దాం ||రారండోయ్||

అక్క, చెల్లి అందరు కలిసి
పెద్దలందరిని పిలిచి
సమావేశము నిర్వహించి
బడిబాటని నడిపిద్దాం ||రారండోయ్||

నూతన నమోదు పిల్లలతో
కలసి మెలసి ఉందాము
చక్కని నడవడి క్రమశిక్షణతో
ఉపాధ్యాయుని గౌరవిద్దాం ||రారండోయ్||

అరక, ఆట పదములు చదివి
తెలుగు భాషనే నేర్చేద్దాం
ఏబిసిడి అక్షరములు చదివి
ఆంగ్ల భాషనే నేర్చేద్దాం ||రారండోయ్||

1,2,3 సంఖ్యలనే లెక్కిద్దాం
పచ్చని మొక్కలు పరిసరాలు
అన్నిటిని చకచక చదివేద్దాం
అందరి మెప్పులు పొందేద్దాం ||రారండోయ్||

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం|| / 10 సం|| / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు.

– సంపాదకవర్గం

# పదవ తరగతి పరీక్షా ఫలితాలు - విశ్లేషణ



**నూ**తన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొట్టమొదటి పరీక్షలు ఈ పదవ తరగతి పరీక్షలు. ఈ బ్యాచ్ విద్యార్థులు నూతన సిలబస్‌తో పాత మోడల్ పరీక్షా విధానంలో ఈ పరీక్షలు వ్రాశారు. పరీక్షా ఫలితాలు విశ్లేషించినపుడు పలు ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. ఆ విషయాలు తెలుసు కుందాం...

మార్చి 2015 పబ్లిక్ పరీక్షలకు రెగ్యులర్‌గా 6,06,575మంది, ప్రైవేట్‌గా 38,386 మొత్తంగా 6,44,961మంది విద్యార్థులు హాజర య్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 5,54,536మంది ఉత్తీర్ణత సాధించి 91.42%తో చరిత్ర సృష్టించారు. ప్రైవేట్‌గా హాజరయిన వారిలో 22,483మంది ఉత్తీర్ణులై 58.57% సాధించారు.

మార్చి 2014 పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం 91.16% ఉంటే ఈ సంవత్సరం అదనంగా 0.26% పెరిగింది. క్రిందటి సంవత్సరం నూరుశాతం ఉత్తీర్ణతా శాతం సాధించిన పాఠశాలలు 3300 వరకు ఉండగా ఈ సంవత్సరం 3645 పాఠశాలలు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయి. కేవలం రెండు పాఠశాలలు మాత్రమే సున్నా శాతంగా నమోదు అయ్యాయి.



**యన్.కుమార్ రాజా**
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**జిల్లాలవారీగా ఫలితాలు :**

| జిల్లా పేరు | బాలురు ఉత్తీర్ణత | బాలికలు ఉత్తీర్ణత | మొత్తం ఉత్తీర్ణత | ఉత్తీర్ణత శాతం |
|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 17,410 | 16,688 | 34,098 | 92.79 |
| విజయనగరం | 14,076 | 13,639 | 27,715 | 92.99 |
| విశాఖపట్నం | 26,273 | 24,435 | 50,708 | 91.76 |
| తూర్పుగోదావరి | 31,367 | 31,850 | 63,217 | 96.75 |
| పశ్చిమగోదావరి | 22,170 | 23,051 | 45,222 | 95.15 |
| కృష్ణా | 25,916 | 24,433 | 50,349 | 91.36 |
| గుంటూరు | 27,606 | 25,142 | 52,748 | 94.59 |
| ప్రకాశం | 17,980 | 16,901 | 34,881 | 91.83 |
| నెల్లూరు | 15,790 | 15,288 | 31,078 | 90.29 |
| చిత్తూరు | 19,852 | 19,290 | 39,141 | 71.29 |
| కడప | 17,733 | 17,115 | 34,848 | 98.54 |
| అనంతపురం | 23,454 | 22,936 | 46,390 | 93.11 |
| కర్నూలు | 23806 | 20334 | 44140 | 90.97 |
| మొత్తం | 2,83,433 | 2,71,103 | 5,54,536 | 91.42 |

గత యేడాదితో పోల్చుకుంటే దాదాపు అన్ని జిల్లాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. రాష్ట్రంలో వైఎస్ఆర్ కడప జిల్లా 98.54% ఉత్తీర్ణతతో ప్రథమ స్థానం సాధించగా 71.29% శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణతలో బాలురు 91.15% ఉత్తీర్ణత సాధించగా బాలికలు 91.72% ఉత్తీర్ణత సాధించారు. కడప జిల్లా 98.54%తో అగ్రస్థానంలో ఉన్నప్పటికి రాష్ట్ర సగటు ఉత్తీర్ణత కన్నా నాలుగు జిల్లాలు తక్కువ ఉండటం, గత సం॥ 92.87% గల చిత్తూరు 71.29% ఫలితాలపై మరింత లోతుగా విశ్లేషణ చేయాలి.

**మేనేజ్‌మెంట్ వారీగా ఫలితాలు :**

మేనేజ్‌మెంట్ వారీగా విద్యార్థుల ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.

| మేనేజ్‌మెంట్ | పాఠశాలల సంఖ్య | ఉత్తీర్ణతా శాతం | 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు |
|---|---|---|---|
| ప్రభుత్వ | 584 | 85.09 | 145 |
| జిల్లా పరిషత్ | 4,366 | 89.08 | 1,105 |
| మున్సిపల్ | 313 | 83.72 | 20 |
| గురుకుల (సొసైటీ) | 233 | 94.45 | 124 |
| సాంఘిక సంక్షేమ గురుకుల | 153 | 92.91 | 54 |
| గిరిజన సంక్షేమ గురుకుల | 148 | 93.69 | 62 |
| ఎయిడెడ్ పాఠశాలలు | 432 | 85.2 | 80 |
| ప్రైవేట్ పాఠశాలలు | 4,326 | 96.62 | 2,055 |
| మొత్తం | 10,555 | 91.42 | 3,645 |

ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో రాష్ట్ర ఉత్తీర్ణత శాతంకంటే తక్కువగా ఫలితాలు వచ్చాయి. సబ్జెక్టు టీచర్ల కొరత, పర్యవేక్షణాధికారులు లేకపోవడం, చాలా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాధికారులుగా అదనపు బాధ్యతలు అప్పగించడం ఇందుకు కారణాలుగా విశ్లేషించవచ్చు. దీనికి ఉపాధ్యాయులకంటే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వుంటుంది. పలు ఎయిడెడ్ పాఠశాలల్లో దీర్ఘకాలంగా పదోన్నతులు, ఖాళీలు భర్తీ చేయక పోయినప్పటికీ 85.2% ఫలితాలు సాధించడం శ్లాఘనీయం.

ఆంధ్రప్రదేశ్‌లో నూరుశాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు 3,645 ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లోనూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల సంఖ్య గణనీయంగా పెరిగింది. గత సం॥ 1233 పాఠశాలలు 100% ఫలితాలు సాధించగా ఈ సం॥ 1350 పాఠశాలలు 100% సాధించారు. గురుకులాలు కూడ గత సం॥ 196% కంటే ఈ సం॥ 240 పాఠశాలలు 100% మార్కులు. స్పష్టమైన పరీక్షా విధానం ప్రకటించకపోయినా, నూతన సిలబస్‌పై పూర్తి స్థాయిలో ట్రైనింగ్స్ లేకున్నా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు కొంత మెరుగయ్యాయి.

**గ్రేడ్ పాయింట్లు :** 10 జిపిఏ పొందిన విద్యార్థుల వివరాలు మేనేజ్‌మెంట్ల వారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| మేనేజ్‌మెంట్ | హాజరైన విద్యార్థులు | 10 జిపిఏ సాధించిన వారు |
|---|---|---|
| ప్రభుత్వ | 36,321 | 14 |
| జిల్లా పరిషత్ | 2,72,400 | 145 |
| మున్సిపల్ | 23,771 | 12 |
| ఏపీ గురుకుల | 10,331 | 60 |
| సాంఘిక సంక్షేమ గురుకుల | 10,925 | 8 |
| గిరిజన సంక్షేమ గురుకుల | 7,929 | 0 |
| ఎయిడెడ్ | 25,338 | 83 |
| ప్రైవేట్ | 2,20,197 | 4,388 |
| మొత్తం | 6,06,575 | 4,680 |

పదవ తరగతి పరీక్షల సంస్కరణల్లో భాగంగా అమలు అవుతున్న గ్రేడ్ పాయింట్ల ఫలితాల్లోను ఈ సంవత్సరం మంచి ప్రగతి కన్పిస్తోంది. గత యేడాది 4085మందికి 10 గ్రేడ్ పాయింట్లు వస్తే ఈ యేడాది 4680మందికి 10 గ్రేడ్ పాయింట్లు వచ్చాయి.

**సామాజిక తరగతుల వారీగా ఉత్తీర్ణత :**

| కమ్యూనిటీ | హాజరైన అభ్యర్థులు | ఉత్తీర్ణులైన అభ్యర్థులు | ఉత్తీర్ణత శాతం |
|---|---|---|---|
| ఓసీ | 1,59,768 | 1,51,630 | 94.91 |
| బిసి | 3,02,745 | 2,76,599 | 91.36 |
| ఎస్సీ | 1,15,392 | 1,00,491 | 87.09 |
| ఎస్టీ | 28,670 | 25,816 | 90.05 |

ఈ ఫలితాలు గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే మెరుగైన ఉత్తీర్ణత శాతం కన్పిస్తున్నది. అయినప్పటికి గురుకుల, సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల అభివృద్ధికై ప్రభుత్వం మరింత మెరుగైన చర్యలు తీసుకొంటే ఆయా సామాజిక వర్గాల ఉత్తీర్ణత శాతం మరింత మెరుగు పరచవచ్చు.

**సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత :** రాష్ట్రంలో 10వ తరగతి రెగ్యులర్ విద్యార్థులు 6,06,575 మందిలో 91.42% ఉత్తీర్ణత సాధించారు. వారిలో సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణతా శాతం మరియు ఎ1 గ్రేడ్‌లో ఉత్తీర్ణత ఈ విధంగా ఉంది.

| సబ్జెక్టు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|
| తెలుగు | 5,94,456 | 98.00 |
| హిందీ | 6,05,462 | 99.82 |
| ఆంగ్లం | 5,97,769 | 98.55 |
| గణితం | 5,73,003 | 94.47 |
| సామాన్య శాస్త్రం | 5,83,259 | 96.16 |
| సాంఘిక శాస్త్రం | 6,04,286 | 99.62 |

**సబ్జెక్టుల వారీగా ఏ1 గ్రేడ్ :**

| సబ్జెక్టు | మార్చి 2014 ఎ1 గ్రేడ్ | శాతం | మార్చి 2015 ఎ1 గ్రేడ్ష | శాతం |
|---|---|---|---|---|
| మొదటి భాష (తెలుగు) | 80,666 | 14.83 | 63,008 | 10.32 |
| ద్వితీయ భాష (హిందీ) | 44,650 | 8.06 | 78,357 | 12.84 |
| తృతీయ భాష (ఆంగ్లం) | 8,363 | 1.54 | 42,739 | 7.00 |
| గణితం | 1,06,418 | 19.72 | 1,03,115 | 16.89 |
| సామాన్య శాస్త్రం | 1,22,426 | 22.32 | 28,053 | 4.60 |
| సాంఘిక శాస్త్రం | 81,232 | 14.65 | 48,523 | 7.95 |

సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత పరిశీలిస్తే హిందీలో అధికశాతం ఉత్తీర్ణత పొందారు. ఆ తర్వాత సాంఘీక శాస్త్రంలో అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆంగ్లం సబ్జెక్టులో ఉత్తీర్ణత తగ్గుతున్నందున శ్రేణి మార్చాలన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం నుంచి విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో ఈ యేడాది ఆంగ్ల పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినారు. ఆంగ్లంలో కిందటి సంవత్సరం 8,363 మంది ఎ1 గ్రేడ్ సాధించగా ఈ సంవత్సరం 42,739మంది ఎ1 గ్రేడ్ సాధించారు. గణితంలోనూ అత్యధికంగా 1,03,115 (16.89%) మంది విద్యార్థులు ఎ1 శ్రేణి సాధించి ప్రత్యేకతను నిలుపుకొన్నారు.

**మీడియం వారీగా ఉత్తీర్ణత :**

| మీడియం | హాజరైన విద్యార్థులు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| తెలుగు | 3,13,096 | 2,73,207 | 87.26 |
| ఆంగ్లము | 2,88,537 | 2,77,085 | 96.03 |
| ఉర్దూ | 2,839 | 2,515 | 88.59 |
| హిందీ | 14 | 14 | 100 |
| ఒరియా | 1,113 | 966 | 86.79 |
| తమిళం | 554 | 336 | 60.65 |
| కన్నడ | 422 | 413 | 97.87 |
| మొత్తం | 6,06,575 | 5,54,536 | 91.42 |

పాఠశాల విద్యలో పెరుగుతున్న ఇంగ్లీషు మీడియం ప్రాబల్యం పరీక్షా ఫలితాల్లోను స్పష్టంగా కన్పిస్తున్నది. పరీక్ష వ్రాసిన 6,06,575 మందిలో 2,88,537 మంది ఇంగ్లీషు మీడియంవారే. వారిలో 96.03% ఉత్తీర్ణులైనారు. ఆ తర్వాతి స్థాయిల్లోనే ఉర్దూ, తెలుగు మీడియంలు ఉన్నాయి. ప్రైవేట్ స్కూళ్ళలో దాదాపు అన్నింటిలోను ఇంగ్లీషు మీడియం ఉన్నది. ప్రభుత్వ, జిల్లా పరిషత్ మేనేజ్‌మెంట్లలో ఉన్న ఇంగ్లీషు మీడియం పాఠశాలలను మరింత బలోపేతం చేసి, తగినంతమంది సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించి ఇంగ్లీషు బోధనలో మంచి తర్ఫీదు యిస్తే మరిన్ని ఉత్తమ ఫలితాలు ప్రభుత్వ రంగంలోనూ సాధించవచ్చు.

ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల విశ్లేషణను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ, ప్రభుత్వరంగ పాఠశాలలను ప్రోత్సహించేలా సంస్కరణలను చేపట్టి ప్రభుత్వ విద్యారంగ వికాసానికి తోడ్పడుతుందని ఆశిద్దాము.

## ఏజి కార్యాలయంలో ఆన్‌లైన్ ఫిర్యాదుల విభాగం

పెన్షన్, జిపిఎఫ్ కేసుల పరిష్కారం కోసం అకౌంటెంట్ జనరల్ హైదరాబాద్ కార్యాలయంలో ఆన్‌లైన్ ఫిర్యాదుల విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇ-మెయిల్, ఫోన్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి సమస్య పరిష్కరిస్తారు. సమాచారాన్ని తిరిగి ఇ-మెయిల్, ఫోన్ ద్వారానే సంబంధిత వ్యక్తులకు తెలియజేస్తారు. పెన్షన్, జిపిఎఫ్ కేసుల సమాచారం తెలుసుకోవడానికి ఏజి కార్యాలయానికి ఎవరూ రావలసిన అవసరం లేదని, అనివార్యమైన పరిస్థితులలో కార్యాలయాన్ని సందర్శించాల్సి వస్తే సంబంధిత వ్యక్తులను మాత్రమే అనుమితిస్తాము. ఇతరులనెవరినీ అనుమతించబోమని ప్రిన్సిపల్ అక్కౌంటెంట్ జనరల్ తెలిపారు.

**ఏజి కార్యాలయాన్ని సంప్రదించాల్సిన ఫోన్ నం. 9492233447**

**Pension E-mail ID : pagaeap.pension@gmail.com**

**G.P.F. e-mail ID : pagaeap.gpf@gmail.com**

# ఉద్యోగ నియామక ప్రక్రియ - సీనియార్టీ



కె.జోజయ్య

(గత సంచిక తరువాయి)

**II సెలక్షన్ లిస్ట్ - కొన్ని ముఖ్య నిబంధనలు :**

7. డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నింపవలసివున్న పోస్టులు పూర్తిగా మహిళలకు రిజర్వ్ చేయబడివున్నచో అట్టి పోస్టులన్నిటిని కేవలం మహిళల ద్వారానే నింపవలసి వుంటుంది. కాగా ఏవైనా పోస్టులకు పురుషులకంటే మహిళలు బాగా తగినవారని భావించ బడిన సందర్భంలో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వ బడుతుంది. అయితే అట్టి ప్రాధాన్యత యివ్వడం ద్వారా పురుషులకు అసలు నియామకాలే లేకుండా చేయరాదు.
8. **క్యారీ ఫార్వర్డ్ పాయింట్లు నింపుట :** తాజా నియామక ప్రక్రియ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయునప్పుడు గత నియామక ప్రక్రియ సందర్భంలో తగిన రిజర్వేషన్ అభ్యర్థులు లేనందువలన నింపబడక 'క్యారీ ఫార్వర్డ్' చేయబడిన రోస్టర్ పాయింట్లకు తగిన అభ్యర్థులను ముందుగా ఎంపిక చేయాలి.
9. **ప్రారంభ రోస్టర్ పాయింట్ :** రూల్-22(ఇ)లో యివ్వబడిన 100 రోస్టర్ పాయింట్ల జాబితాలోని ఏ పాయింట్ వరకు గత రిక్రూట్మెంట్లో అభ్యర్థుల ఎంపిక జరిగిందో దాని తదుపరి పాయింట్ నుండి తాజా నియామకాల కొరకు అభ్యర్థుల ఎంపికను ప్రారంభించాలి. ఉదా: గత రిక్రూట్మెంట్లో 45వ రోస్టర్ పాయింట్ వరకు అభ్యర్థుల ఎంపిక జరిగివున్నచో తాజా ప్రక్రియలో అభ్యర్థుల ఎంపికను 46వ పాయింట్ నుండి ప్రారంభించాలి.
10. **రోస్టర్ పాయింట్లు పూరింపు క్రమము :** తాజా నియామక ప్రక్రియ ద్వారా నింపవలసివున్న నిర్ణీత రోస్టర్ పాయింట్లలో మొదట ఓపెన్ కాంపెటిషన్ (జనరల్‌గా అందరు) పాయింట్లను, తదుపరి ఓపెన్ కాంపెటిషన్ (మహిళలు) పాయింట్లను, ఆ తదుపరి ఆయా రిజర్వ్‌డ్ కేటగిరీలకు చెందిన పాయింట్లను వరుసగా నింపాలి. అలా చేయడం వలన రోస్టర్ పాయింట్లను నింపడం సులభమవుతుంది. పైగా పొరపాటు జరిగేదానికి అవకాశ ముండదు.

**III సీనియార్టీ లిస్ట్ :** ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా నిర్ణీత ఖాళీలను నింపడానికి తయారు చేయబడిన సెలక్షన్ లిస్ట్ ద్వారా నియామకాలు జరిగిన మీదట రంగం మీదకు వచ్చే అంశము - సీనియార్టీ లిస్ట్ తయారు చేయడం.

ఈ సందర్భంలో సీనియార్టీ నిర్ణయాల మెరిట్-కం-రోస్టర్ (సెలక్షన్ లిస్ట్) ఆధారంగా జరగాలని కొందరు ఉద్యోగంలో చేరిన తేదీ ప్రాతిపదికగా జరగాలని మరికొందరు, కేవలం మెరిట్ / ర్యాంక్ ప్రాతిపదికగానే జరగాలనే ఇంకొందరు వాదిస్తుంటారు. అట్టి వాదనలతోనే అనేకమంది ఉద్యోగులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంటారు. అట్టి వివాదాలు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు నడుస్తుంటాయి. కాగా మెరిట్ / ర్యాంకు ప్రాతిపదికగానే ఉద్యోగులు సీనియార్టీ నిర్ణయం జరగాలని పలు తీర్పులతో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

మన రాష్ట్రమునకు చెందిన అట్టి ఒక వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన తదుపరి ఆ విషయాన్ని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ మెమో నం.16/సర్వీసెస్-ఎ/((93-39 జిఏడి, తేది.21.04.1999 ద్వారా వివరణ ఉత్తర్వులనిచ్చింది. మన అవగాహన కొరకు సదరు ఉత్తర్వులోని రెండు ప్రధాన భాగాలను పరిశీలిద్దాం.

I) Subject : PS – Quota / Rota rule applicable only for purpose of recruitment and not for purpose of determining inter-se-seniority of the incumbents – clarification orders – Issued.

II) Para -14(d) : The inter-se-seniority of direct recruits shall be as per the ranking assigned to them by the recruiting agency irrespective of their datas of joing provided they all joined with the time allowed for them to join as per rule-11 of AP State and subordinate Service Rules.

ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా క్రొత్తగా నియామకం పొందిన ఉద్యోగుల సీనియార్టీ వారి వారి మెరిట్ / ర్యాంక్ ఆధారంగానే నిర్ణయించబడుతుందని పై రెండు అంశముల ద్వారా స్పష్టమవుతున్నది గదా!

కాగా వివిధ రిక్రూట్మెంట్ ప్రక్రియల ద్వారా నియామకం పొందిన ఉద్యోగుల యొక్క ఉమ్మడి సీనియార్టీ, అట్లే వివిధ నియామక యూనిట్ల నుండి ఒకే క్యాడర్ / కేటగిరిలో నియామకం పొందిన ఉద్యోగుల యొక్క ఉమ్మడి సీనియార్టీకి సంబంధించిన నిబంధనలు ఏపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌నందలి రూల్స్ 33,34, 35, 36 & 37లలో పొందుపరచబడినవి. వాటిని కూడా తదుపరి పేరాలలో పరిశీలిద్దాం.

దానితోపాటు ఉద్యోగుల నియామక ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు పరిశీలించిన నిబంధనలను మరింతగా అవగాహన చేసుకోవడానికై మాదిరి మెరిట్‌లిస్ట్, సెలక్షన్ లిస్ట్, సీనియార్టీ లిస్ట్‌లను తయారు చేసిచూద్దాం.

**I మెరిట్‌లిస్ట్ (మోడల్) :** ఒక రిక్రూట్మెంట్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కులు ఆధారంగా తయారు చేయబడిన మెరిట్‌లిస్ట్ క్రింది విధంగా వున్నదని అనుకుందాం.

| వ. సంఖ్య | అభ్యర్థి పేరు | పుట్టిన తేదీ | స్త్రీ / పురుషుడు | సామాజిక తరగతి | సాధించిన మార్కులు | ర్యాంక్ |
|---|---|---|---|---|---|---|
| 1 | AA | 10.05.1983 | పు | బిసి (బి) | 86 | 01 |
| 2 | AB | 01.07.1986 | పు | ఓసి | 85 | 02 |
| 3 | AC | 09.09.1986 | పు | ఓసి | 85 | 03 |
| 4 | AD | 15.09.1983 | స్త్రీ | ఓసి (ఓహెచ్) | 83 | 04 |
| 5 | AE | 15.09.1983 | పు | బిసి (ఎ) | 83 | 05 |
| 6 | AF | 20.02.1988 | పు | ఎస్‌టి | 82 | 06 |
| 7 | AG | 13.10.1986 | స్త్రీ | బిసి (ఇ) | 81 | 07 |
| 8 | AH | 19.06.1981 | పు | ఓసి | 80 | 08 |
| 9 | AI | 20.07.1985 | స్త్రీ | ఓసి | 80 | 09 |
| 10 | AJ | 17.07.1985 | పు | ఎస్‌సి | 79 | 10 |
| 11 | AK | 11.05.1984 | పు | ఎస్‌టి | 77 | 11 |
| 12 | AL | 27.03.1981 | పు | ఓసి | 76 | 12 |
| 13 | AM | 21.08.1985 | స్త్రీ | ఓసి | 76 | 13 |
| 14 | AN | 23.08.1985 | స్త్రీ | బిసి (సి) | 75 | 14 |
| 15 | AO | 30.09.1985 | పు | ఓసి | 75 | 15 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 16 | AP | 10.08.1982 | పు | ఓసి | 73 | 16 |
| 17 | AQ | 13.08.1982 | పు | ఓసి | 73 | 17 |
| 18 | AR | 28.03.1987 | స్త్రీ | ఎస్‌సి | 71 | 18 |
| 19 | AS | 14.12.1984 | పు | బిసి (ఎ) | 70 | 19 |
| 20 | AT | 15.11.1981 | స్త్రీ | ఓసి | 69 | 20 |
| 21 | AU | 19.05.1985 | స్త్రీ | ఓసి | 69 | 21 |
| 22 | AV | 16.07.1983 | పు | బిసి (డి) | 68 | 22 |
| 23 | AW | 19.06.1984 | స్త్రీ | ఎస్‌సి | 67 | 23 |
| 24 | AX | 20.08.1983 | పు | ఓసి | 66 | 24 |
| 25 | AY | 25.07.1986 | పు | ఎస్‌సి | 66 | 25 |
| 26 | AZ | 20.09.1986 | పు | ఓసి | 66 | 26 |
| 27 | BA | 10.10.1985 | పు | బిసి (బి) | 65 | 27 |
| 28 | BB | 01.07.1984 | స్త్రీ | బిసి (డి) | 64 | 28 |
| 29 | BC | 14.11.1985 | పు | ఎస్‌సి | 64 | 29 |
| 30 | BD | 13.09.1984 | పు | ఓసి | 63 | 30 |
| 31 | BE | 19.10.1985 | స్త్రీ | ఎస్‌టి | 63 | 31 |
| 32 | BF | 19.10.1985 | పు | బిసి (ఎ) | 63 | 32 |
| 33 | BG | 12.08.1987 | పు | బిసి (సి) | 63 | 33 |
| 34 | BH | 16.07.1985 | స్త్రీ | ఓసి | 62 | 34 |
| 35 | BI | 21.08.1988 | స్త్రీ | ఓసి | 62 | 35 |
| 36 | BJ | 28.08.1988 | పు | ఎస్‌టి | 62 | 36 |
| 37 | BK | 14.05.1985 | స్త్రీ | బిసి(బి) | 61 | 37 |
| 38 | BL | 29.03.1986 | స్త్రీ | ఓసి | 61 | 38 |
| 39 | BM | 11.09.1987 | స్త్రీ | ఓసి | 61 | 39 |
| 40 | BN | 01.10.1997 | పు | ఎస్‌టి | 60 | 40 |

**గమనిక:** 1. పేరు బాక్స్ □ లో వున్నవారు నాన్ లోకల్ అభ్యర్థులుగా భావించాలి.

2. అవసరాన్ని బట్టి మరికొన్ని వివరములను కూడా మెరిట్ లిస్ట్‌లో చేర్చవచ్చు.

**II సెలక్షన్ లిస్ట్ (మోడల్) :**

- ఈ రిక్రూట్మెంట్‌లో 15 ఖాళీలను నింపవలసివున్నదని అనుకుందాం.
- ఈ 15 ఖాళీలలో ముందుగా 20% అనగా మొదటి 3 ఖాళీలను ఓపెన్ కంపెటిషన్ (లోకల్ & నాన్ లోకల్) మెరిట్ ద్వారా నింపాలి. ఆ తదుపరి మిగిలిన 12 ఖాళీలను లోకల్ వారితో మాత్రమే నింపాలి.
- గత రిక్రూట్మెంట్‌లో నియామకాలు 45వ రోస్టర్ పాయింట్ వరకు జరిగాయని అనుకుంటే ఈ తాజా రిక్రూట్మెంట్‌లో సెలక్షన్ లిస్ట్ 46వ రోస్టర్ పాయింట్ నుండి ప్రారంభమవుతుంది.
- రోస్టర్ పాయింట్ ఓపెన్ కాంపెటిషన్‌కు చెందినదైనప్పుడు సమాజిక తరగతి, స్త్రీ – పురుష తేడాలు లేకుండా మెరిట్‌పైన ఎవరినైనను ఎంపిక చేయవచ్చు.
- ఎంపిక చేయబడిన అభ్యర్థి పేరును మెరిట్‌లిస్ట్‌లో గుర్తించడానికి అతని / ఆమె వరుస నెంబరును రౌండప్ చేయవచ్చు. అది తదుపరి ఎంపికకు సౌకర్యవంతంగా ఉంటుంది.

| వ. సంఖ్య | రోస్టర్ పాయింట్ | నిర్ణీత సామాజిక తరగతి | ఎంపికైన అభ్యర్థి | ర్యాంక్ | ఓసి లోకల్ |
|---|---|---|---|---|---|
| 1 | 46 | ఓసి | AA | 01 | ఓసి |
| 2 | 47 | ఎస్‌సి – మహిళ | AR | 18 | ఓసి |
| 3 | 48 | ఓసి | AB | 02 | ఓసి |
| 4 | 49 | బిసి(బి)–మహిళ | BK | 37 | లోకల్ |
| 5 | 50 | ఓసి – మహిళ | AI | 09 | లోకల్ |
| 6 | 51 | ఓసి | AC | 03 | లోకల్ |
| 7 | 52 | ఎస్‌సి | AJ | 10 | లోకల్ |
| 8 | 53 | ఓసి | AD | 04 | లోకల్ |
| 9 | 54 | బిసి (ఎ) | AS | 19 | లోకల్ |
| 10 | 55 | ఓసి – మహిళ | AN | 14 | లోకల్ |
| 11 | 56 | ఓహెచ్ | - | – | లోకల్ |
| 12 | 57 | ఓసి | AE | 05 | లోకల్ |
| 13 | 58 | ఎస్‌టి–మహిళ | BE | 31 | లోకల్ |
| 14 | 59 | ఓసి – మహిళ | AN | 21 | లోకల్ |
| 15 | 60 | బిసి (బి) | BA | 27 | లోకల్ |

**గమనిక:** 1. మొదట ఓసి రోస్టర్ పాయింట్లకు, తదుపరి ఓసి (మహిళ) పాయింట్లకు, ఆ తదుపరి ఆయా రిజర్వేషన్ కేటగిరి పాయింట్లకు (జనరల్...మహిళ క్రమంలో) ఎంపిక చేయ డమైనది.

2. మొదటి 3 రోస్టర్ పాయింట్లు (20% ఓసి) తరువాత మెరుగైన మెరిట్ వున్నను నాన్ లోకల్ అభ్యర్థులను ఎంపిక చేయలేదు.

3. రోస్టర్ పాయింట్–56 ఆర్థోపెడికల్లీ హ్యాండిక్రాఫ్ట్ (ఓహెచ్) నకు తగిన అభ్యర్థి లేనందున ఖాళీగా వుంచడమైనది.

**III సీనియార్టీ లిస్ట్ (మోడల్) :**

- ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా తయారుచేయబడిన సెలక్షన్ లిస్ట్ నుండి వారివారి ర్యాంకుల ప్రాతిపదికగా అభ్యర్థులను వరుస క్రమంలో వ్రాయడం ద్వారా సీనియార్టీ లిస్ట్ తయారు చేయ బడుతుంది.
- ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడి, నిర్ణీతకాలము (30 రోజుల)లో విధులలో చేరినచో ముందు, వెనుక చేరిక తేదీలతో సంబంధం లేకుండగానే సీనియార్టీ నిర్ణయించబడుతుంది.
- పై విధంగా ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా నియమించబడిన అభ్యర్థుల సీనియార్టీని "ఇంటర్–సె–సీనియార్టీ" అంటారు. అది మారదు.

| వ. సంఖ్య | ర్యాంక్ | అభ్యర్థి పేరు | పుట్టిన తేదీ | స్త్రీ / పురుషులు | సామాజిక తరగతి | నియామకపు తేదీ |
|---|---|---|---|---|---|---|
| 1 | 01 | AA | 10.05.1983 | పు | బిసి(బి) | 15.10.2013 |
| 2 | 02 | AB | 01.07.1986 | పు | ఓసి | 14.10.2013 |
| 3 | 03 | AC | 09.09.1986 | పు | ఓసి | 17.10.2013 |
| 4 | 04 | AD | 15.09.1983 | స్త్రీ | ఓసి (ఓహెచ్) | 14.10.2013 |
| 5 | 05 | AE | 15.09.1983 | పు | బిసి (ఎ) | 14.10.2013 |
| 6 | 09 | AI | 20.07.1985 | స్త్రీ | ఓసి | 15.10.2013 |
| 7 | 10 | AJ | 17.07.1985 | పు | ఎస్‌సి | 14.10.2013 |
| 8 | 14 | AN | 21.08.1985 | స్త్రీ | బిసి (సి) | 14.10.2013 |
| 9 | 18 | AR | 28.03.1987 | స్త్రీ | ఎస్‌సి | 14.10.2013 |
| 10 | 19 | AS | 14.12.1984 | పు | బిసి (ఎ) | 18.10.2013 |
| 11 | 21 | AU | 19.05.1985 | స్త్రీ | ఓసి | 20.10.2013 |
| 12 | 27 | BA | 10.10.1985 | పు | బిసి (బి) | 14.10.2013 |
| 13 | 31 | BE | 19.10.1985 | స్త్రీ | ఎస్‌టి | 15.10.2013 |
| 14 | 37 | BK | 14.05.1985 | స్త్రీ | బిసి (ఎ) | 14.10.2013 |
| 15 | - | - | - | - | – | – |

**జనరల్ సీనియార్టీ :** పైన పేర్కొన్న సీనియార్టీ కేవలం ఒక నియామక ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులకు సంబంధించినది మాత్రమే. వివిధ సందర్భాలలో, వివిధ నియామక ప్రక్రియల ద్వారా, వివిధ నియామక యూనిట్‌లలో నియామకము పొందిన ఒక కేడర్ /

కేటగిరి ఉద్యోగుల యొక్క సాధారణ సీనియార్టీని నిర్ణయించుటకు సంబంధించిన నిబంధనలు ఏపి స్టేట్ & సబార్డినేట్ సర్వీస్ రూల్స్ –1996 నందలి రూల్స్–33,34,35,36 & 37లలో పొందుపరచ బడినవి. వాటిని పరిశీలిద్దాం.

**రూల్ – 33 :**

ఎ) ఒక సర్వీసు, క్లాస్, కేటగిరి లేక గ్రేడ్‌కు చెందిన ఉద్యోగి యొక్క సీనియార్టీ అతను విధులలో చేరిన తేదీ (నియామక తేదీ) ప్రాతి పదికగా నిర్ణయించబడుతుంది.

బి) ఒక నియామకాధికారి ఒకేసారి ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మందికి నియామక ఉత్తర్వులు యిచ్చినప్పుడు, రిజర్వేషన్ నిబంధనలు లేక ఇతర కారణాల వలన వారి ప్రాధాన్యతా క్రమమును స్థిరీకరించినచో అట్టి క్రమము ననుసరించేవారి సీనియార్టీ నిర్ణయించబడుతుంది.
అయితే పబ్లిక్ సర్వీస్ కమీషన్ లేక మరొక సెలక్షన్ ఏజెన్సీచే తయారు చేయబడిన అభ్యర్థుల ఎంపిక లిస్ట్‌లోని మెరిట్ లేక ప్రాధాన్యతా క్రమంలో ఎటువంటి అంతర్గత (ఇంటర్–సే) మార్పు జరుగరాదు.

సి) నోషనల్ ప్రమోషన్ ఇవ్వబడినప్పుడు, పై స్థాయి పోస్టులకు ప్రమోషన్ ఇచ్చుట కొరకు అర్హదాయక సర్వీస్‌ను మదింపు చేయుటలో సదరు నోషనల్ ప్రమోషన్ తేదీ పరిగణనలోనికి తీసుకొనబడుతుంది.

డి) ఒక సర్వీస్‌కు చెందిన ఒక క్లాస్ / కేటగిరి నుండి ఒక ఉద్యోగి ఒకే వేతన స్కేల్‌తో అదే సర్వీస్‌కు చెందిన మరొక క్లాస్ / కేటగిరికి బదిలీ చేయబడినప్పుడు పూర్వపు క్లాస్ / కేటగిరిలోని నియామకపు తేదీ నుండే అతని సీనియార్టీ పరిగణించబడుతుంది.

ఇ) ఒక సర్వీస్ / క్లాస్ / కేటగిరికి చెందిన ఉద్యోగి మరొక క్రింది స్థాయి సర్వీస్ / క్లాస్ / కేటగిరి / గ్రేడునకు తగ్గించబడినచో–

1) అట్టి తగ్గింపు వలన భవిష్యత్ ఇంక్రిమెంట్ వాయిదా వేయ బడనిచో, అతడు పునఃపదోన్నతి పొందినప్పుడు అంతకు ముందు పనిచేసిన పైస్థాయి క్లాస్/కేటగిరి/గ్రేడ్‌లోని అతని సీనియార్టీ కొనసాగుతుంది.

2) అట్టి తగ్గింపువలన భవిష్యత్ ఇంక్రిమెంట్ వాయిదా వేయ బడినచో అతడు పునః పదోన్నతి పొందినప్పుడు అంతకు ముందు పనిచేసిన పైస్థాయి క్లాస్/కేటగిరి/గ్రేడ్‌లోని సర్వీస్ కలుపబడదు.

ఎఫ్) ఆర్థిక పొదుపు చర్యలు కారణంగా ఒక సర్వీస్‌లోని సిబ్బందిని తగ్గించినప్పుడు రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగి తిరిగి నియామకం పొందినచో అట్టి పునఃనియామకపు తేదీ నుండి మాత్రమే అతని సీనియార్టీ లెక్కించబడుతుంది.

జి) ఒక రిక్రూట్మెంట్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థి, ఉద్యోగంలో చేరకుండానే కొంతకాలము మిలటరీ సర్వీస్ చేసి వచ్చి, నియామకము పొందినచో మొదటి సెలక్షన్ లిస్ట్‌లోని అతని ప్రాధాన్యతా క్రమముననుసరించే అతని సీనియార్టీ పరిగణించ బడుతుంది.

34. **వేర్వేరు నియామక యూనిట్లకు చెందిన ఉద్యోగుల యొక్క ఏకీకృత / ఉమ్మడి సీనియార్టీ లిస్ట్‌ను తయారుచేయుట.**

వేర్వేరు నియామక యూనిట్లుగల ఒక క్లాస్ / కేటగిరికి ప్రమోషన్ ఇచ్చుట కొరకు లేక బదిలీపై నియామకం (అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్) చేయుట కొరకు ఏదైనా సర్వీస్‌కు చెందిన వేర్వేరు నియామక యూనిట్లలోని ప్రత్యేక క్లాస్/కేటగిరి/గ్రేడ్ ఉద్యోగుల యొక్క ఏకీకృత / ఉమ్మడి సీనియార్టీ లిస్ట్ తయారు చేయాలి. రూల్–33(ఎ)నందలి నిబంధన ననుసరించి (అనగా నియామక తేదీ ప్రాతిపదికగా) అట్టి ఏకీకృత సీనియార్టీ లిస్టును తయారుచేయాలి. అయితే ఒకే యూనిట్‌లోని ఉద్యోగుల యొక్క "కౌంటర్–సే–సీనియార్టీ"కి భంగం కలుగరాదు.

35. **అభ్యర్థన లేక పాలనాపర బదిలీలు – సీనియార్టీ :**

ఎ) పాలనాపర కారణాలపై ఉద్యోగి ఒక నియామక యూనిట్ నుండి మరొక నియామక యూనిట్‌కు బదిలీ చేయబడినప్పుడు పూర్వ యూనిట్‌లోని అతని సీనియార్టీ క్రొత్త యూనిట్‌లో కూడా కొనసాగుతుంది.

బి) ఒక ఉద్యోగి తన అభ్యర్థనపై ఒక నియామక యూనిట్ నుండి మరొక నియామక యూనిట్‌కు బదిలీ చేయబడినప్పుడు క్రొత్త యూనిట్‌లో చేరినప్పటి నుండి అతని సీనియార్టీ పరిగణించ బడుతుంది.

36. **ప్రొబేషన్ ప్రారంభ తేదీలు ఒకటే అయినప్పుడు సీనియార్టీ :** సర్వీస్‌లోనున్న ఉద్యోగుల సీనియార్టీ క్రింది వివరముగా నిర్ణయిం చబడుతుంది.

1) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లేక ఇతర ఎంపిక అధికారు లచే ఎంపిక చేయబడిన అభ్యర్థి విషయంలో, అతని ప్రొబేషన్ ప్రారంభంతో సంబంధము లేకుండానే, అతని ర్యాంక్‌ను బట్టి సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

2) ప్రమోషన్ పొందిన లేక బదిలీపై నియామకము (ప్రమోషన్‌తో) పొందిన అభ్యర్థుల విషయంలో వారి వారి ప్రొబేషన్ ప్రారంభ తేదీల నుండి వారి వారి సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

3) పై రెండవ (**II**) అంశములోని అభ్యర్థుల యొక్క ప్రొబేషన్ ప్రారంభ తేదీ ఒకటే అయినప్పుడు, ఎక్కువ వయసుగల వారు సీనియర్‌గా పరిగణించబడతారు.

4) పాలనా సంబంధ కారణాల వలన బదిలీలపై నియామకం పొందిన ఉద్యోగి యొక్క సీనియార్టీ పూర్వపు శాఖలో అతని ప్రొబేషన్ ప్రారంభ తేదీ నుండి పరిగణించబడుతుంది.

5) అభ్యర్ధన బదిలీపై నియామకము పొందిన ఉద్యోగి యొక్క సీనియార్టీ అతడు క్రొత్త శాఖ యూనిట్ చెందిన విధులలో చేరిన తేదీ నుండి పరిగణించబడుతుంది.

37. **క్రొత్తగా నియమించిన అభ్యర్థిని ఏపిపిఎస్‌సితో సంప్రదించిన మీదట పునఃకేటాయింపు చేసినప్పుడు సీనియార్టీ :** రూల్–4(సి) క్రింద (అనగా ఒకసారి కేటాయించిన అభ్యర్థిని, సంబంధిత యూనిట్‌లు నియామకాధికారుల పరస్పర అంగీకారంతో సర్వీస్ కమీషన్ యొక్క ఆమోదంతో పునఃకేటాయింపు చేయుట) పునఃకేటాయింపు చేయబడిన అభ్యర్థికి, క్రొత్త యూనిట్‌నందలి సంబంధిత క్లాస్/కేటగిరిలోని చివరి రెగ్యులర్ అభ్యర్థి తరువాత స్థానములో, సీనియార్టీ యివ్వబడుతుంది.

**సవరణ :** 2015 మే ఐక్యఉపాధ్యాయ పత్రిక ఉద్యోగుల నియామక ప్రక్రియ –సీనియార్టీ (పేజి నం.12లో) ముద్రణ తప్పుగా పడింది. సవరణగా మాజీ సైనికోద్యోగులకు (క్లరికల్ పోస్టులు)–2 (12,37) బదులుగా (13,37)గా, మహిళా రిజర్వేషన్ స్థానాలలో మహిళలకు 33 1/2% బదులుగా 33 1/3గా చదువుకోవాలి.




# ఇకనైనా చెప్పండి మామయ్యా!

గన్నవరం విమానాశ్రయానికి వెళ్ళి మా బాస్ కుమారుడు దయానంద్ అండ్ ఫ్యామిలీని రిసీవ్ చేసుకొని తిరిగొస్తున్నాం. బొలేరా తెనాలి తిన్నని రోడ్‌పై చురుగ్గా పరుగులు తీస్తోంది.

మరో నాల్గు రోజుల్లో మా బాస్ రిటైర్ కాబోతుండగా ఆ 'ముచ్చట'కు హాజరవటానికి వచ్చారు. అమెరికాలో ఇంజనీర్లుగా స్థిర పడిన ఆయన కొడుకు, కోడలు, వారి కుమారులు అంతా కలిసి సొంతూరు తెనాలికి వెళ్తున్నాం. ఇదేదో నా విధుల్లో భాగం అన్నట్టు నేనూ తెల్లారుఝామునే లేచి బాస్‌తో పాటే మర్యాదపూర్వకంగా తోడెళ్ళాను. కొన్నుద్యోగాలు పది టు అయిదుండవు. పర్సనలు జీవితాన్నీ టచ్ అవుతాయి. అలాంటి ఉద్యోగమే నేను నీటిపారుదల శాఖలో చేస్తోంది కూడా.

కారు డ్రైవింగ్ పొజిషన్‌లో మా ఆఫీసు డ్రైవర్ 'నర్సింగూ' పక్కనే నేనూ, వెనుక మా బాసూ, కుమారుడూ తదితరులు. నర్సింగు ఆ సన్నని కాలువ రోడ్‌పై మెరుపులా వాహనాలను తప్పిస్తూ కారుని లాఘవంగా నడుపుతున్నాడు.

తెనాలికి పోయే రోడ్డు ఓవైపంతా సుదీర్ఘ కాలువ ప్రవాహం. సన్న రోడ్డు కవతలంతా తుప్పలు, పోరంబోకు స్థలాలు.

"ఏంటి నాన్నగారూ, ఈ కన్‌జెస్టెడ్ రోడ్స్. కాస్త ఆ అన్ వాంటెడ్ ప్లాంట్స్ కొట్టేసి రోడ్ వైడెన్ చేసే ఆలోచనే వీళ్లకి రాదా?...ఛ... అక్కడైతే.... ఇలా ఊరుకుంటారా?... వెతికినా దొరకవ్ ఇలాంటి చెత్త రూట్లు".

"అవునయ్యా! తమరీ దేశం దుడ్డుతో ఎంచక్కా చదివేసుకొని పరదేశంలో లాభాలకి సేవలమ్ము కుంటూ... మధ్యలో ఇలా షైరుకి వచ్చే లోపు మేం రోడ్ల వెడల్పు చేయించొద్దూ. పొరపాటేగాండీ", నా చెవికి వంగి డ్రైవు చేస్తూ మెల్లగా సెటైరేసాడు నర్సింగు.

పి. మనోజ, కృష్ణా జిల్లా

"ఊరుకో నర్సింగ్ ఏదో ఆ దేశపు బ్రెడ్డు ముక్కలు తిన్న విశ్వాసం". నేనూ అతడికే వినపడేలా గొణిగాను.

"విశ్వాసం కాదు సార్. అజ్ఞానానికి విశ్వరూపం'. పళ్లు నూరాడు నర్సింగు. తల్లి నేల నెవరేమన్నా అలాగే గిలగిల్లాడుతాడతడు.

అవును. భారతీయ రక్తం! ఆ రక్తంలో పురిటిగడ్డపై తీపీ, ప్రేమా, గౌరవం ఉంటుంది. అయితే కొందరిలో మాత్రం.... ఏ విదేశీ విస్కీతోనో ప్రపంచబ్యాంకు యిచ్చిన అప్పుతో ఏర్పాటైన కొనుక్కొనే నీళ్ళతోనో కడుక్కుపోతోంది అంతే. ఈలోపు 'దయానంద్'గారి దృష్టి కాలువ పొడుగూతా తీరి ఉన్న చిన్న చిన్న పాకలపై పడింది.

తనూ అటే చూసిన దయాగారి పెద్దోడు "వీళ్లేమిటి నాన్నా, అలా నీళ్ళలోకి హట్స్ వేసేసుకున్నారు? మునిగిపోరూ ఫ్లడ్‌లో"? అంటూ అడిగాడు.

దయ ఆ ప్రశ్నకు ఎంతో ఉత్సాహిస్తూ "వాళ్ళంతేరా ఎక్కడ పడితే అక్కడ గుడిశెల్లేపి "దర్జాగా' బ్రతికేస్తారు. ఇక్కడైతే నీళ్లు ఫ్రీ... గాలి ఫ్రీ... చోటు ఫ్రీ... ఎవ్వడూ అడగడు వీళ్లని", చెప్పాడు.

అయ్యో! గాలీ, నీరూ అందరికీ ఫ్రీయేసామీ! మనమే కొనుక్కుంటే గానీ అనుభవించలేకపోతుండాం"

"నర్సింగూ కాస్త ఆగుతావా"? కసిరాను.

"ఇదేకదూ స్లమ్స్ అంటే తాతగారూ?" పెద్దమనుమడు తన జి.కెను ప్రదర్శించాడు ముద్దుగా.

"అవున్నాన్నా. ఆ పిల్లల ఆకారాలు చూడు. ముక్కులు కారుతూ గుడ్డలు కూడా వెయ్యరు నా కొడుకులు. పిల్లల్ని కని గాలికొదిలేస్తారు. చదువు సంధ్యలుండవే.

"అసలిలాంటి ఏరియాలో ఎందుకు డాడీ. మనకా ఇల్లు. రిటైర్మెంట్‌కి వెంటనే మన 'స్టేటస్"కి తగ్గట్టు విజయవాడలోనే, వైజాగ్‌లోనే ఒక అపార్ట్‌మెంట్ కొనండి". దయానంద్ సూచనలా కన్పించే ఆర్డరు లాంటిది వేసాడు తండ్రికి.

"అయ్యో. అలా చేయద్దు మామయ్యా. చెదల పుట్టల్లాంటి ఇళ్ళల్లో ఉండీ ఉండీ విసుగొస్తుంది. ఈ నేలమీద కొబ్బరిచెట్ల మధ్య ఇల్లు అమ్మకండి మామయ్యా ప్లీజ్". మొదటిసారి కోడలుగారి గొంతు స్థిరంగా, 'భావం' గౌరవం కలిగేలా మా చెవులకు తాకింది.

"ఎందుకట. నాకు లేని తీపి నీకు మాత్రం. మా ఇంటి మీద"?! భర్త అడిగాడామెను చిరాగ్గా.

"నా పిల్లలు కాలుతీరా పరుగులు పెట్టి ఆడుకోవాలని! వాళ్లకి కొబ్బరాకుల సందుల్లో జాలువారే వెన్నెల, వర్షంలో, మంచులో తడిసి విరిసిన పువ్వులు, పరిమళాలు, ఏటిలోని చేపల గెంతులు...అన్నీ చవి చూపించాలని నా ఆశ!

ఆమెవైపు ఆశక్తిగా ఓసారి చూడకుండా ఉండలేకపోయాను ఎందుకో.

×××

నూతక్కి దారికి పక్కగా బండి ఆపించారు. 'బాస్' ఆదేశానుసారం 'నర్సింగు' అందరికి 'స్ప్రయిట్' డ్రింక్ బాటిల్స్ తెచ్చిచ్చాడు.

'ఇవి తాగైనా సూటీగా మాట్లాడితే బాగుండు సార్. ఆయన సుత్తి లేకుండా" నర్సింగు మాటలకి నవ్వుకుంటూ ఇద్దరం కల్సి డ్రింక్స్ తాగుతుండగా జరిగిందా సంఘటన. "దయానంద్ గారి పేరులో తప్ప 'వారి'లో లేశమాత్రం 'దయ'లేదనీ. పక్కవాడి ఆనందానికెపుడూ అడ్డే పోతాడనీ తెలిపే ఘటన.

దించిన కారు అద్దాల దగ్గర నిలబడి ఓ చురుకైన నల్లని ఆడపిల్ల, భుజాల జారుతున్న గౌనునీ, చెంపల కారుతున్న చెమటనీ భరిస్తూ... 'అమ్మా ఆకలిగుంది ఏమైనా'...అంటూ పిల్లల చేతిలోని డ్రింక్స్ చూసి "చాలా దాహంగా ఉంది బాబూ" అంటూ తన అభ్యర్థనని సరిచేసు కుంది. కారులోని మిగిలిన వాళ్లు ఆ పిల్లని గమనించేలోపే దయాగారి చిన్నాడు తన కూల్‌డ్రింక్‌ని ఆ పిల్ల చేతిలో పెట్టి, "తాగు సిస్టర్"... అని మెరిసే కళ్ళతో చూస్తూ ఆ పిల్ల చేయి పట్టుకున్నాడు.

ఈ లోపు వాడి వీపు వాళ్ల నాన్న దెబ్బకు దద్దరిల్లిపోగా, వాడికి తను చేసిన తప్పేమిటో అర్థంగాక అమ్మపొట్టలో కూరుకుపోయి రాగం ఎత్తుకున్నాడు.

దయానంద్ ఉగ్రుడైపోయాడు. "దర్టీఫెలో. ఆ మురికి పిల్ల చేయి

పట్టుకొని మరీ బ్రతిమిలాడుతున్నావా? అలా అలగాజనాన్నంతా అంటుకోకుండా కొంచెం పద్ధతి నేర్పు పిల్లలకి". భార్యని గద్దించాడు దయా. అసలే తప్పు చేయని పసివాడిపై చేయి చేసుకున్నందుకు కోపంగా ఉన్న ఆ తల్లికి అతడి హెచ్చరికతో పూనకమే వచ్చినట్టయింది.

ఆమె ఎరుపెక్కిన ముఖంతో... ఉక్రోషంగా...మామగారివైపు చూస్తూ సూటిగా ఇలా అంది.

"మామయ్యా...మీ అబ్బాయికి మీరెప్పుడూ చెప్పలేదూ...? 'అలగా జనం' అనే 'సర్వనామంతో' గుక్కెడు నీళ్ల కోసం, ఊరి చివర బావి దగ్గర, మండుటెండల్లో.... ఎన్నెన్ని గంటలు వేచి చూసేవారమో! దయగల బాబు ఎత్తెత్తిపోసే బుంగెడు నీళ్లకోసం"!

"మీరెప్పుడూ చెప్పలేదా? ...ఎండనక, వాననక శ్రమచేసి మనం పండించిన గింజల్నే...కామందుగారు పంచే చాటెడు "కళ్లెం గింజలుగా" అందుకుందుకు...మనలో మనకే ఎన్ని కొట్లాటలు...ఎన్ని పోరాటాలు...? ఎందుకు గుంపులుగా పోయి మతాలు మారాం. మనకో పేరంటూ పలికేవాడూ, పిలిచే వాడూ లేకే కదా!?"

"ఎన్ని మాలాడి దిబ్బలు, ఎన్ని మాదిగ పల్లెలు దాటి తలెత్తుకొని... ఏవేమి అమ్ముకొని, తమ బిడ్డల్ని చదివిస్తే...ఈ రోజు ఇలా ఉద్యోగాలు చేస్తూ, మనుష్యులుగా తిరుగుతూ, సంపాయించి ... ఈ స్టేటస్ ఒలక బోస్తున్నామని....మీరెప్పుడూ చెప్పనేలేదా మామయ్యగారూ మన పూర్వీకుల గాధలు, వ్యధలు, చరిత్రలు...??

మా బాస్ మౌనంతో ఆయన్తోసహా అందరం ఏదో తీవ్రమైన, ఆలోచనలోకి వెళ్లిపోయాం. ఇంకేదోలా అయిపోయాం. బుర్రంతా తిరిగి మళ్ళీ యధాస్థానంలో కరెక్ట్‌గా కుదురుకున్నట్లు, లూజులుంటే పోయినట్లూ ఫీలయాం. ఎప్పుడు మౌనంగా కారెక్కామో, అది ఎప్పుడూ తన ప్రయాణం మళ్ళీ మొదలు పెట్టిందో ఎవరికీ తెలీలా!

"ఎందుకు అన్నేసి మాటలు. ఇప్పుడు "దయ" ఏం పెద్ద తప్పు చేసాడు?" అనే ధైర్యం మాకెవ్వరికీ లేదు దయాగారి తండ్రితో సహా! ఆ తల్లికి తెల్సు ఆ పసివాడు సాటి మనిషిపై 'మానవత్వం' చూపాడని, అందుకే ఆమె మాటల్లో అంత స్థిరత్వం పలికింది.

"క్షమించండి మామాగారూ. మిమ్మల్ని 'హర్ట్' చేయాలని కాదు. మీరు రేపు రిటైరౌతున్నారు. ఇకనైనా మీరు చెప్పాల్సినవన్నీ చెప్పండి మీ తరువాతి తరాలకి. నా పిల్లల్ని మీ దగ్గర మూడు నెలలు వదిలి వెళ్తాను".

"మీ తాతాముత్తాల పరిణామ క్రమం అంతా చెప్పండి. ఏ స్థితి నుండి ఎన్ని ఇబ్బందులు దాటి ఈ రోజు ఈ సిరిసంపదలు చూస్తు న్నామో చెప్పండి. వీళ్లకి గర్వం రాకుండా ఉంటుంది. సంపాదన బాగుపడగానే మనమే ఒక ధనిక వర్గంగా ఏర్పడి 'మనవాళ్ళనే' చీదరిం చుకోవడం మన మూలాలు తెలిస్తే వీళ్ళు మరొక నిస్సహాయుల్ని చూచి చీదరించుకోకుండా ఉంటారు. జానపదాలు, సంస్కృతీ, మనతో పాటు అన్నీ నేర్పండి మామయ్య. ఇదంతా ఇతరుల మీద కోపాన్ని పెంచేలా మాత్రం ఒద్దు. అదంతా గతించిన చరిత్ర". మనకు మనుష్యులుగా గుర్తింపు తెచ్చిన "అంబేద్కర్" వంటి మహానుభావుల గురించి చెప్పండి".

ఈ రోజు అన్ని వర్గాల వారూ 'అంటరానితనం' రూపు మాపుదామని పిలుపునిస్తూంటే మనం అక్కడినుండే ఎదిగామని మర్చిపోయి మన పిల్లల్ని ఎటు తీసుకెళ్తున్నాం...నిజాలు చెప్పకుండా...ఛ.... అన్నీ మర్చిపోయాం. మనిషికి మీ కాలంలో ఉండే అన్ని సహజ లక్షణాలు, స్పందనలూ నేర్పండి మామయ్యా. ఈ కాలంలో అవి అతిగానో, తప్పుగాను ఉన్నా సరే.... నేను నా పిల్లల్ని 'మనసున్న మనుషులుగా ఈ సమాజానికి అందియ్యాలనుకుంటున్నాను."

ఆమె ఎందుకో కళ్ళు తుడుచుకుంది. "నాన్నా పెద్దాడా. తాతారు చెప్పే గొప్ప సంగతులన్నీ వీడియో తీయే. తర్వాత మన మొద్దబ్బాయికీ, మీ పిల్లలకీ అందరికీ చూపిద్దాం" దయ వైపు చూసి నవ్వింది చల్లగా. తన మూడ్‌ని మార్చుకుంటూ.

"తను' అంటరానితనం' అనే టాపిక్‌పై థీసిస్ చేస్తుందిలే నాన్నా. నేనది మర్చిపోయా"... కారాగగానే ఆమె లోపలి కెళ్ళాక దయానంద్ తండ్రికి చెప్పాడు అపాలజీగా.

"సారీ నాన్నా... కమ్మారి పిల్లగా. కోపమెక్కువ, ఇంటర్‌కాస్ట్ చేసుకోకుండా ఉండాల్సింది. తను నీకిలా చెప్పటం.... తప్పు చేసాను నాన్నా"...నొచ్చుకున్నాడు మళ్లీ దయ.

"అది కోపం కాదురా. ఆత్మవిశ్వాసం. అంతా చాలా చక్కగా చెప్పింది. మనం 'ఏది మర్చిపోకూడదో' ఏది మర్చిపోయామో...ఆ అంశమే చెప్పింది. కోడల్ని చూచి నాకు గర్వంగా ఉందిరా దయా... ఎన్నడూ అలా ఫీలవ్వకు. నువ్వే కొంచెం మారాలిరా". ఆయన మనస్ఫూర్తిగా కొడుకుని కోరాడు.

అంతా విన్న నర్సింగూ, నేనూ ఆశ్చర్యంతో ముఖాలు చూసు కుంటూ...కూడ బలుక్కుని లోపలికెళ్లాం. ఎందుకా...?! ఆ తల్లిని మరోసారి గౌరవదర్శనం చేసుకొని" వెళ్ళొస్తాం నమస్తే" అని చెప్పడానికి!

ఆమే తనకు తెలిసీ నాలుగు కళ్లూ, తెలియకుండా మరో నాలుగు కళ్లూ తెరిపించి మా బాధ్యతని గుర్తుచేసింది.

నాకు మా ముత్తాత వెంకటనర్సయ్యా, వారి కుమారుడు నాధమునిని తల్చుకొని గర్వంతో ఛాతి పొంగింది. వారి గొప్పతనం గురించి ఇంటికెళ్ళంగానే నా సంతానానికి చెప్పాలని నా మనసు నేను నడిపే వాహనంకన్నా ముందే పరుగులెత్తుకపోయింది. ఇక నర్సింగు ముఖం కూడా తృప్తితో మెరుస్తూ నాలాగే ఉంది. ☯

## భారత సంతతి టీచర్‌కు ఆక్స్‌ఫర్డ్ పురస్కారం

**లండన్ :** భారత సంతతికి చెందిన ఉపాధ్యాయురాలు గుర్నిం రత్ నిమ్మీ సిధుకు ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయ స్ఫూర్తిదాయక ఉపాధ్యాయ పురస్కారం (యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ ఇన్‌స్పిరేషనల్ టీచర్ అవార్డు) లభించింది. లండన్ నార్త్ ఈస్ట్‌లోని ఓకస్ పార్క్ హైస్కూల్‌లో నిమ్మీ పనిచేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నడిచే పాఠశాలలను విశ్వవిద్యాలయంతో అనుసంధానమయ్యేలా ప్రోత్స హించేందుకు ఆక్స్‌ఫర్డ్ ఈ పురస్కారాన్ని నెలకొల్పింది. ఉపాధ్యాయు ల నుంచి స్ఫూర్తిపొంది, వారి ప్రోత్సహం, అండదండలతో విశ్వ విద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులే ఈ పురస్కారానికి టీచర్లను నామినేట్ చేస్తారు. అలా వచ్చిన నామినేషన్లను జ్యూరీ సభ్యులు పరిశీలించి విజేతలను ప్రకటిస్తారు. సిధును ఓడెజిమి అనే విద్యార్థి నామినేట్ చేశారు. 'మిస్ సిధు, మీకు ప్రణమిల్లుతు న్నాను. మీరు మాకెంతో స్ఫూర్తినిచ్చారు. ఎల్లవేలలా అండదండల నిచ్చే నిస్వార్థ ఉపాధ్యాయులు మీరు. మీతో ఎంతసేపు ఉన్నా ఇంకా ఏదో నేర్చుకోవాలనే తపన, ఆసక్తి మాలో పెంపొందుతుంది' అని ఆ విద్యార్థి తన నామినేషన్‌లో సిధును కొనియాడారు. ఈ పురస్కారం మరో 11మంది టీచర్లకు కూడా లభించింది.

# రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు

### విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి

**తిరుపతి :** విద్యారంగాన్ని ప్రభుత్వాలు పటిష్టంగా అభివృద్ధి చేయాలని మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి పేర్కొన్నారు. మే 3వ తేదీ తిరుపతి నగరంలో యుటియఫ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తోందని, కార్పొరేట్ సంస్థలకు విద్యారంగాన్ని ధారాదత్తం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఉపన్యాసకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు కార్పొరేట్ చేతిలో కీలుబొమ్మలుగా మారాయని దీని పర్యవసానంగా పేదలు, శ్రామికులు నష్టపోతున్నారని అన్నారు.

"విద్యారంగం - ప్రపంచీకరణ - ప్రభావం" అనే అంశంపై ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నైపుణ్యం గల వ్యక్తులు తయారుకావాలంటే గ్రామీణ విద్యను ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్వహించాలని, వనరుల అభివృద్ధికి విద్య అవసరమని, ప్రజాస్వామ్య మనుగడకు కూడా అవసరం కాబట్టి సామాన్యుడికి అందుబాటులోకి తెస్తే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు.

యుటియఫ్ రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం 2వ రోజున పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యను కార్పొరేట్ వ్యక్తులకు, మార్కెట్‌కు ధారాదత్తం చేస్తోందన్నారు. క్లస్టర్ స్కూల్ పేరుతో వేల పాఠశాలలను మూసి వేయడానికి నిర్ణయిస్తుందన్నారు. ఈ వినాశకర విధానాలపై యుటియఫ్ కార్యకర్తలు ఉద్యమించాలని" కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రాయలసీమ విద్యా సంస్థల అధినేత ఆనందరెడ్డి పాల్గొని తన సందేశాన్నిచ్చారు.

శిక్షణలో భాగంగా ఎస్.వెంకట్రావు సాంస్కృతిక రంగం - ఆవశ్యకత గురించి లోతైన విశ్లేషణతో యుటియఫ్ కార్యకర్తలకు బోధించారు. "ఈ ప్రపంచీకరణ సంస్కృతి భాష - విద్య - సాంస్కృతిక రంగంపై తన దాడి చేస్తోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి తన లాభాలకోసం ప్రతి దేశాన్ని ఒకే సంస్కృతిగా, అందరినీ మార్కెట్‌కు, వాణిజ్య ప్రకటనల కు ప్రభావితం చేస్తోంది. ఈ విషయాలన్ని మనం ఉపాధ్యాయులుగా ఎదుర్కోవాలి. ప్రత్యామ్నాయ సంస్కృతిని భావితరాలకు అందించాలి, అందుకు విద్యార్థులకు జానపద పాటలు-నాటికలు- సమిష్టి మానవ సంబంధాల పై అనేక కార్యక్రమాలు చేయా"లన్నారు.

మూడవ రోజు ఉదయం "దేశసమైక్యత సవాళ్ళు" అనే అంశాన్ని ఎంవిఎస్ శర్మ బోధించారు. కుల,మత, ప్రాంతీయ ధోరణలు పెరుగుతూ దేశ సమైక్యతను ఎలా దెబ్బతీస్తున్నాయో వివరించారు. ఉపాధ్యాయ విద్యార్థుల్లో సమైక్యత భావాన్ని పెంచాలని అన్నారు.

మధ్యాహ్నం యుటియఫ్ "నిర్మాణం-పని పద్ధతులు" అనే అంశం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు బోధించారు. నిర్మాణ్మాకంగా సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం తాజా పరిణామాలు వివరించారు.

ఈ శిక్షణా కార్యక్రమం ప్రిన్సిపాల్‌గా రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు వ్యవహరించారు. చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీరామమూర్తి, అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు, ప్రధానకార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్లాసులు విజయవంతంగా నిర్వహించ బడినాయి. రాష్ట్రంలో ఆరు జిల్లాల నుండి యుటియఫ్ కార్యకర్తలు శిక్షణలో పాల్గొన్నారు.

**రాజమండ్రి :** యుటియఫ్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు మే 4,5,6 తేదీలలో రాజమండ్రి శ్రీ ప్రకాశ్ విద్యా సంస్థలు ఆడిటోరియంలో జరిగాయి. ఈ శిక్షణా తరగతులలో 7 జిల్లాలకు చెందిన రాష్ట్ర కౌన్సిలర్, జిల్లా ఆఫీసు బేరర్స్, మహిళా విభాగం కన్వీనర్లు, ఆడిట్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ తరగతులకు రాష్ట్ర సహాధ్యక్షులు కె. విజయగౌరి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

మే 4న జరిగిన ప్రారంభ సభలో తరగతులను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య తరగతి వర్గాలను ప్రభావితం చేసేలా వేగవంతంగా విధాన పరమైన మార్పులు చేపడుతున్నారన్నారు. వీటితో ప్రజాస్వామిక హక్కులు రద్దవుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగం మీద దాడి పెరుగు తుందన్నారు. ఈ నేపథ్యంలో యుటియఫ్ కార్యకర్తలు రాజకీయ, ఆర్థిక పరిణామాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. అనంతరం మొదటి క్లాసుగా "విద్యారంగం - ప్రపంచీకరణ ప్రభావం" అనే అంశంపై శాసనమండలి సభ్యులు వి.బాలసుబ్రహ్మణ్యం బోధించారు. మధ్యాహ్నం రెండవ క్లాసు 'రాజకీయ - ఆర్థిక పరిణామాలు" అనే అంశాన్ని డి.సుబ్బారావు బోధించారు.

రెండవ రోజు మే 5న మొదటి క్లాసుగా "సాంస్కృతిక రంగం - ప్రాధాన్యత - కర్తవ్యాలు" అనే అంశాన్ని ఎస్.వెంకట్రావు బోధించారు. మధ్యాహ్నం రెండవ క్లాసుగా "ఉపాధ్యాయ రంగం - ప్రజా సంఘాలు" అనే అంశాన్ని ఎం.కృష్ణమూర్తి బోధించారు.

మూడవ రోజు మే 6న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి యుటియఫ్ "పని విధానం - కర్తవ్యాలు" అనే అంశాన్ని భోదించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి ప్రసంగిస్తూ యుటియఫ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న జిల్లా నాయకత్వానికి జరుగుతున్న పరిణామాల పట్ల సమగ్ర అవగాహన ఉండాలన్నారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ ఉద్యమాన్ని సంఘ నిబంధనావళి మేరకు సరైన మార్గంలో నడపాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండవ క్లాసుగా "దేశ సమైఖ్యత - సవాళ్ళు" అనే అంశాన్ని శాసనమండలి సభ్యులు ఎంవిఎస్ శర్మ బోధించారు.

ముగింపు సమావేశాలలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు పాల్గొని సందేశమిచ్చారు. ఉపాధ్యాయ, విద్యారంగ, సామాజిక సమస్యలపై తాను పిడిఎఫ్‌తో కలిసి శాసనమండలిలో పోరాడుతానని అన్నారు.

ఈ మూడు రోజుల శిక్షణా తరగతులకు తూర్పుగోదావరి జిల్లా ఆతిథ్యం యిచ్చింది. ఈ శిక్షణా తరగతులలో రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డివి రాఘవులు, టి.కామేశ్వరరావు, నాయకత్వంలో కార్యకర్తల సహకారంతో క్లాసులు నిర్వహించబడినాయి.

# మెమోరాండంలు

**విజయనగరం జిల్లా**

## గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం

విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ ప్రాంత పర్యటనకు, సమీక్షలో పాల్గొనటానికి వచ్చిన గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.విద్యాసాగర్‌కు యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గిరిజన విద్యా రంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎస్.మురళి, జిల్లా కార్యదర్శులు టి.రమేష్, ఎన్.శ్రీరాములు అందజేశారు. క్యాడర్‌వైజ్ పోస్టులను, జిపిఎస్ పాఠశాలల్లో పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు పాఠశాలల ప్రారంభానికి ముందే రెగ్యులర్ ఉత్తర్వులు ఇవ్వాలని, వారి వేతనాలను పెంచాలని, అన్ని ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాలల రేషనలైజేషన్ చేయవద్దని స్పెషల్ డిఎస్‌సి 60 జిపిఎస్ పాఠశాలల్లో పోస్టులన్నింటినీ నోటిఫికేషన్‌లో చూపాలని, కుక్‌లు, ఎఎన్ఎమ్‌లను నియమించాలని పది డిమాండ్లతో కూడిన వినతిని అందజేశారు. ప్రిన్సిపల్ సెక్రటరీ స్పందిస్తూ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని అటువంటి చర్యలలో ఉన్నామని యుటియఫ్ నాయకత్వానికి తెలియజేశారు.

**తూర్పుగోదావరి జిల్లా**

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా కార్యదర్శులు జోగా అప్పారావు, చక్రవర్తి, చలపతి, సోని, వెంకట రమణలు పాఠశాల విద్యా కమీషనర్, డైరెక్టర్ కె.సంధ్యారాణికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఫిజికల్ సైన్స్ పోస్టులు ఎక్కువగా ఉన్నాయన్నారు. సక్సెస్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియానికి ప్యాటర్న్ ప్రకారం ఏడు పోస్టులు మంజూరు చేయడం ద్వారా ఈ పోస్టులను సర్దుబాటు చేయాలన్నారు. చాలా పాఠశాలల్లో ఫిజికల్ సైన్స్ టీచర్లే గణిత బోధన చేయాల్సి వస్తుందన్నారు. అలా కాకుండా కేవలం పిఎస్ మాత్రమే బోధించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జిల్లాలో సుమారు 25 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు సంవత్సరకాలంగా ఖాళీగా ఉన్నాయని, వీటిని వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. ఆర్ఎంఎస్ఎ బడ్జెట్ ద్వారా జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించాలన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఎంఇఓలను రిలీవ్ చేసి గెజిటెడ్ హెచ్ఎంలను నియమించాలన్నారు. సర్వశిక్షాభియాన్‌లో సెక్టోరియల్ ఆఫీసర్ పోస్టులను అర్హత పరీక్ష ద్వారా మాత్రమే భర్తీ చేయాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంనకు వచ్చే మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు త్వరితగతిన మంజూరు చేయించాలని యుటియఫ్ నాయకులు కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని కమీషనర్ యుటియఫ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

**కృష్ణా జిల్లా**

## ఏపిజిఎల్ఐలో సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమాలో (ఏపిజిఎల్ఐ) సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ కృష్ణా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.పి.మనోహర్‌కుమార్, కె.ఎ.ఉమామహేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు ఏపిజిఎల్ఐ జాయింట్ డైరెక్టర్‌కు మే 18న వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైనల్ పేమెంట్స్, లోన్స్ చెల్లింపుల విషయంలో జాప్యాన్ని నివారించాలన్నారు. ప్రస్తుతం ఎ బాండ్ మాత్రమే సబ్‌స్క్రైబర్‌కు పంపుతున్నారన్నారు. అదనపు బాండ్లు జారీ చేయడం లేదని తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా ప్రయత్నించినప్పటికీ కొంతమందికి అదనపు బాండ్‌లు డౌన్‌లోడ్ కావడం లేదని, అదనపు సబ్‌స్క్రైబర్‌కు బాండ్స్ కూడా ఇవ్వాలని కోరారు. లోన్స్, ఫైనల్ పేమెంట్ మంజూరు విషయంలో కాలిక్యులేషన్ షీట్‌ను సబ్‌స్క్రైబర్‌కు అందజేయాలని పేర్కొన్నారు. సిటిజన్ చార్జర్‌ను ఏపిజిఎల్ఐ ప్రకటించాలని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు ఏపిజిఎల్ఐ బాండ్స్ వెంటనే జారీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు షేక్ సైదాసాహెబ్, ప్రాంతీయ శాఖల యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

## పిఎఫ్ ఖాతాలు ఆన్‌లైన్ చేయాలి

జిల్లాలో దాదాపు 12వేలమంది ఉపాధ్యాయులు ప్రావిడెంట్ ఫండ్ (జెడ్‌పిపిఎఫ్) ఖాతాలను ఆన్‌లైన్ చేయాలని, పిఎఫ్ స్లిప్పులు ఇవ్వాలని ఆగస్టు 2014న ధర్నా, జనవరి 2015న బైఠాయింపు కార్యక్రమం నిర్వహించినప్పటికీ జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని మే 6న యుటియఫ్ జిల్లా శాఖ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి ప్రాతినిధ్యం చేసింది. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.ఓబుల్‌రెడ్డి, బి.లక్ష్మిరాజా మాట్లాడుతూ జూన్ 1లోగా పిఎఫ్ ఖాతాదారుల 2013-14, 2014-15 వార్షిక స్లిప్పులు ఇవ్వాలని అలాగే ఖాతాలను ఆన్‌లైన్ చేయాలని డిమాండ్ చేశారు.

వార్షిక స్లిప్పులు, ఆన్‌లైన్ చేయటంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే జూన్ 2 నుండి జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట రిలేనిరాహార దీక్షలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయ్‌కుమార్, ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, జిల్లా కార్యదర్శి బి.హరిప్రసాద్, ఆడిట్ కన్వీనర్ ఏ.డి.దేవదత్తం, యుటియఫ్ నాయకులు ఖాన్, శ్రీకాంత్, రఫీ, శేషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

### ఆర్థిక శాఖ అధికారులతో ప్రాతినిధ్యాలు

మే 15న యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీతో పిఆర్‌సి అమలుకు సంబంధించి పలు విషయాలు చర్చించడం జరిగింది. సిఎఫ్ఎంఎస్ ద్వారా పిఆర్‌సి అమలు ఆలస్యమవుతుందని హెచ్‌ఆర్ఎంఎస్‌లో అమలు చేయాలని విజ్ఞప్తి చేయడమైనది. పిఆర్‌సి అమలుకు సూచనలు విడుదల చేయాలని మిగిలిన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరడమైనది.

### స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు, అదనపు పెన్షన్ ఉత్తర్వులు విడుదల చేయాలి.

మే 29న ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పి.వి. రమేష్‌తో జెఎసి తరపున పిఆర్‌సి అమలుకు ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశాము. స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు, పెన్షనర్లకు అదనపు పెన్షన్ ఉత్తర్వులు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్ళు కొనసాగిస్తూ ఉత్తర్వులు, ఇతర అలవెన్సుల ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయగా, వీటికి సంబంధించిన ఫైళ్ళు వెంటనే ప్రొసెస్ చేస్తామని హామీ ఇచ్చారు.

### 10వ పిఆర్‌సి నివేదిక మొత్తాన్ని క్యాబినెట్ ఆమోదించాలి

రాష్ట్ర ప్రభుత్వం 10వ పిఆర్‌సి నివేదిక మొత్తాన్ని ఆమోదించక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నివేదిక మొత్తాన్ని ఆమోదించక పోవడం వలన పలు అంశాలపై ఉత్తర్వుల విడుదలలో విపరీత జాప్యం జరుగుతున్నది. దేనికి దానికి విడివిడిగా కేబినెట్‌కు పెట్టాలనే ఆలోచన సరికాదు. కొన్ని రకాల అలవెన్సులు, ఉపాధ్యాయులకు అర్ధ జీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్, మహిళలకు చైల్డ్ కేర్ లీవ్, అంత్యక్రియలను 20 వేలు పెంపు, పెన్షనర్లకు అదనపు పెన్షన్ వర్తింపు వంటి వాటిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని యుటియఫ్ డిమాండ్ చేస్తోంది.

### వెబ్ కౌన్సిలింగ్ పై డెమో ఇవ్వాలి

ఉపాధ్యాయ బదిలీలలో మొదటి సారిగా ఆన్‌లైన్ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడం పట్ల ఉపాధ్యాయుల్లో పలు అనుమానా లున్నాయని, దీనిపై అవగాహన కల్పించడానికి డెమో నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కె.సంధ్యారాణిని కలిసి ప్రాతినిధ్యం చేయడమైనది. అందుకు డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో డెమో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ పాండురంగ వరప్రసాద్ పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయిన 7 మండలాల ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ అవకాశం కల్పించాలి

రాష్ట్ర విభజన సందర్భంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కలుపబడిన 7 మండలాల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులను కూడా సీనియారిటీ జాబితాల్లో చేర్చాలని, ప్రస్తుతం ఐటిడిఏ, రంపచోడ వరంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్ కౌన్సిలింగ్ షెడ్యూల్ ప్రకటించినందున సదరు ఐటిడిఎ పరిధిలోని సీనియార్టీ లిస్టు ప్రకటించి ప్రమోషన్స్ ఇవ్వాలని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ గారికి ప్రాతినిధ్యం చేయడమైనది. సమస్య పరిష్కారానికి తగు ఆదేశాలు ఇస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మోడల్ స్కూళ్ళ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని మే 8న యుటియఫ్ అధ్యక్షులు, మోడల్ స్కూల్ టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బోస్‌బాబు విద్యాశాఖ డైరెక్టర్‌తో ప్రాతినిధ్యం చేయడమైనది. పాఠశాల విద్యాశాఖ నుండి మోడల్ స్కూళ్ళలో నియామకమైన వారిని తిరిగి పాఠశాల విద్యాశాఖకు పంపించాలని కోరగా వెంటనే ఉత్తర్వులు యిస్తున్నట్లు చెప్పి రిలీవింగ్‌కు ఆదేశాలు యిచ్చారు. అర్ధజీతపు సెలవులు, జీతపు సెలవులు, జీతం నష్టం సెలవులు మంజూరుకు డిఇఓలకు ఆదేశాలు విడుదల చేస్తామన్నారు. ఎఫ్.ఎ.సి. అలవెన్సులు మంజూరు చేయడం జరిగింది. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అమలుకు ఆదేశాలు యిచ్చారు. ఐఆర్, డి.ఎ. అరియర్సు చెల్లిస్తామని చెప్పారు. సర్వీస్‌రూల్స్, కంట్రిబ్యుటరీ పెన్షన్ పరిష్కరించాలని ప్రాతినిద్యాలుచేయడమైనది. వీటి అమలుకు తగు చర్యలు తీసుకొంటున్నామని డైరెక్టర్ తెలియజేశారు.

### అవినీతి ఎంఇఓ తొలగింపు

విశాఖ జిల్లా బుచ్చయ్యపేట మండల విద్యాశాఖ అధికారి అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయి. యుటియఫ్ జిల్లా శాఖ పలు మార్లు విజ్ఞప్తి చేసినా రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జెడి) చార్జీ మెమోలు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎంఇఓలో మార్పులేదు. సాక్ష్యం చెప్పిన ఉపాధ్యాయులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు. యుటియఫ్ రాష్ట్ర సంఘం విద్యాశాఖ డైరెక్టర్‌గారికి కంప్లైంట్ చేయడంతో వెంటనే ఎంఇఓను బాధ్యతల నుంచి తొలగించాలని డైరెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. అవినీతికి పాల్పడిన సదరు ఎంఇఓని పదవి నుంచి తొలగించడం అక్రమాలకు పాల్పడ్డ అధికారులకు హెచ్చరికగా మారింది.

### పిఆర్‌సి అమలుకు అన్ని జిఓలు ఇవ్వాలి – జెఏసి

రాష్ట్ర ప్రభుత్వం, పిఆర్‌సి అమలుకు అంగీకరించి మూడు నెలలు అయిన ఇప్పటికి అన్ని జిఓలు రానందున ఆచరణలో నూతన వేతనాలు అందుకోలేదు. ఈ దశలో రాష్ట్ర జెఏసి ఛైర్మన్ పి.అశోక్ బాబు, ఏపిఎన్‌జిజిఓల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి తదితరులు మే 5వ తేదీన ఆర్థిక శాఖమంత్రి యనమల రామకృష్ణుడిని కలిసి అన్ని రకాల అలవెన్సులు, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు, పెన్షనర్‌లకు అదనపు పెన్షన్ తదితర అంశాలపై జిఓలు ఇవ్వాలని కోరడమైనది. సిఎఫ్ఎంఎస్ ద్వారా పిఆర్‌సి తీవ్ర ఆలస్యమవుతుందని, పాత పద్ధతిలోనే పిఆర్‌సి అమలుకు ఆదేశాలివ్వాలని కోరారు. ఆర్థికమంత్రి సానుకూలంగా స్పందించి అన్ని రకాల జిఓలు త్వరలో విడుదలకు చర్యలు తీసుకుంటామని, నూతన వేతన స్థిరీకరణ ఆలస్యం కాకుండా పాత పద్ధతిలో అమలు చేసుకొనేలా తగు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* **టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,**
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
**mail : ikyopadhyaya19756@gmail.com**

ప్రశ్న : **నేను ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పనిచేయుచున్నాను. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ దూరవిద్య విధానంలో చదవాలను కుంటున్నాను. దీనికి జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి అవసరమా?** **-బి.లావణ్య,** శ్రీకాకుళం

**జవాబు :** ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న మీరు దూరవిద్య కోర్సు చేయాలన్నా జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి తప్పనిసరి.

ప్రశ్న : **నేను, నా భార్య ఇద్దరము పెన్షనర్లము. మేమిద్దరం జాయింట్ అక్కౌంట్ ద్వారా పెన్షన్ పొందే అవకాశం ఉందా?** **- ఎస్.నాంచారయ్య,** అనంతపురం

**జవాబు :** వుంది. జిఓ ఎంఎస్ నం.186, తేది.05.07.2008 ద్వారా పెన్షనర్లు జాయింట్ అక్కౌంట్ ద్వారా పెన్షన్ పొందే అవకాశం కల్పించబడింది.

ప్రశ్న : **వేసవి సెలవుల్లో పనిచేసిన కాలానికి ఏ సూత్రం ప్రకారం సంపాదిత సెలవు జమ చేస్తారు.** **- బి.సి.చినకోటయ్య,** విజయనగరం

**జవాబు :** వేసవి సెలవులలో విధులు నిర్వర్తించిన సందర్భంలో

$$\left(365\times\frac{1}{11}\right)-\left(27\times\frac{\text{సెలవులు వాడుకొన్న రోజులు}}{\text{మొత్తం సెలవులు}}\right)-6$$

అనే సూత్రం ప్రకారం సంపాదిత సెలవు జమ చేస్తారు.

ప్రశ్న : **నా భార్య ఉపాధ్యాయునిగా పనిచేయుచున్నారు. ఆమె ప్రసవించిన 30 నిమిషాల తర్వాత బిడ్డ చనిపోవటం జరిగింది. ప్రసూతి సెలవు వాడుకొనవచ్చునా?** **- మద్దెల రాకేష్**

**జవాబు :** వాడుకొనవచ్చును.

ప్రశ్న : **నా భార్య ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. రాబోవు రేషనలైజేషన్‌లో ఆమె బదిలీ కావలిసి ఉంటుంది. అయితే ఆమె ప్రసూతి సెలవులో ఉన్నందున, నూతనంగా కేటాయించిన పాఠశాలలో చేరి ప్రసూతి సెలవులలో కొనసాగవచ్చా?** **- కె.రమాకాంత్,** జంగారెడ్డి గూడెం

**జవాబు :** ప్రసూతి సెలవులో ఉన్నందున నూతన పాఠశాలలో ప్రసూతి సెలవుల అనంతరము చేరగలమనే విషయాన్ని జిల్లా విద్యాశాఖకి తెలియపరుస్తూ వారి అనుమతితో ప్రసూతి సెలవు అనంతరం పాఠశాల విధులలో చేరవలసి వుంటుంది. సదరు విషయాన్ని నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు కూడా తెలియ జేయాలి.

ప్రశ్న : **ఎస్‌జిటిగా 01.07.2013 నాటికి నా మూల వేతనము రూ.13660/-, 01.01.2014న వార్షిక ఇంక్రిమెంట్ పొందాను. 19.01.2014న 12 సం॥ల స్కేలు పొందాను. తదుపరి 01.01.2015న వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేశారు. నూతన పిఆర్‌సిలో 01.01.2015న నా మూల వేతనం ఎంత అవుతుంది. తెలియజేయగలరు.** **- షేక్ మక్బుల్,** పివి పాలెం, గుంటూరు జిల్లా

**జవాబు :** నూతన పిఆర్‌సిలో 01.07.2013న మీ మూల వేతనం రూ.28940/-గా స్థిరీకరించబడుతుంది. 01.01.2014న రూ.29760/-, 19.01.2014న రూ. 30580, 01.01.2015న మీ మూల వేతనం రూ. 31460/-గా ఉంటుంది.

ప్రశ్న : **నేను ఒక ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా పనిచేయుచున్నాను. నేను బిఏ, బిఇడి అర్హతలను కలిగియున్నాను. మా జిల్లాలో మా మేనేజ్‌మెంట్ క్రింద మా ఒక్క పాఠశాల మాత్రమే ఉన్నది. నేను 24 సం॥ల స్కేలు కొరకు దర ఖాస్తు చేస్తే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అభ్యంతరం చెబుతున్నారు. సరియైనదేనా?** **- ఒక ఉపాధ్యాయిని,** నెల్లూరు

**జవాబు :** సరియైనది కాదు. మీ జిల్లాలో మీ మేనేజ్‌మెంట్‌లో యుపి పాఠశాల మాత్రమే ఉన్నందువలన, రెండవ ప్రమోషన్ పోస్టు లేని కారణంగా మీకు అర్హతలతో సంబంధంలేకుండా స్పెషల్ అడ్‌హాక్ ప్రమోషన్ పోస్ట్ స్కూల్-2 యివ్వాలి. జిఓ ఎంఎస్ నం.96 ఆర్థిక, తేది. 250.05.2011నందలి 7(vi)(a) లో in case of service rules do not provide for promotion at second level, the employee on completion of 24 years of service shall be placed in the scale of pay, next above the scale applicable to special promotion post scale I-A అన్న విషయాన్ని పరిశీలించండి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించి పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు ఆర్‌సి నం.63/బి2-2/2011; తేది.08.03. 2011 ద్వారా కూడా ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారు.

ప్రశ్న : **నేను డిఎస్‌సి 2001 ద్వారా డైరెక్ట్ స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక కాబడి 24.01.2002లో విధులలో చేరాను. 23.01.2014 నాటికి నా వయస్సు 45 సం॥ నిండినది. నేను డిపార్ట్‌మెంట్ పరీక్షలలో పాస్‌కాలేదు. నాకు 12 సం॥ల స్కేల్‌కు అర్హత ఉంటుందా?** **- ఎస్.అన్వర్,** కర్నూలు

**జవాబు :** ఉంటుంది. రెండవ ప్రమోషన్ పోస్టుకు మాత్రమే వయస్సుతో సంబంధంలేకుండా డిపార్ట్‌మెంట్ ఉత్తీర్ణత పొందాలని ఉత్తర్వులు యిచ్చారు. మీకు 12 సం॥ల స్కేలు అంటే మొదటి ప్రమోషన్ పోస్టు స్కేల్ కాబట్టి జిఓ నం.225 జిఏడి; తేది.18.05.1999 ప్రకారం 45 సం॥లు నిండితే శాఖాపరమైన పరీక్షల నుండి మినహాయింపు వర్తిస్తుంది.

ప్రశ్న : **ఒక టీచర్ ఎస్‌జిటి కేడర్‌లో 24 సం॥ల స్కేలు పొందిన అనంతరం స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఎస్ఏ కేడర్‌లో 6 సం॥ల స్కేలు రాదు అంటున్నారు. వాస్తవమేనా?** **- కె.లక్ష్మీదేవి,** నెల్లూరు

**జవాబు :** వాస్తవమే. క్రింది కేడర్‌లో 24 సం॥లు స్కేలు పొందిన అనంతరం పదోన్నతి పొందినప్పుడు పదోన్నతి కేడర్‌లో 6 సం॥ల స్కేలు మంజూరు చేయబడదు. ఈ విషయం లేఖ సంఖ్య నం.14531/ 140/పిసి-2/2008-2 ఆర్థిక; తేది.18.04.2009 ద్వారా వివరణ యివ్వడం జరిగింది.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు సస్పెన్షన్ అనంతరము, క్యుము లేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదల చేశారు? దీనిని వివరించగలరు.** **- పి.జనార్ధన్‌రెడ్డి**

**జవాబు :** సస్పెన్షన్ సందర్భంలో క్యుములేటివ్ ఎఫెక్ట్ లేకుండా ఇంక్రిమెంట్ నిలుపుదల చేసినప్పుడు ఆ సంవత్సరంలో ఇంక్రిమెంట్ మంజూరు చేయ బడదు. తదుపరి సంవత్సరం ఈ ఇంక్రిమెంట్ మరియు ఆ సంవత్సరం ఇంక్రిమెంట్ కలిపి మంజూరు చేయడం జరుగుతుంది.

# జిల్లా ఉద్యమ శిక్షణా తరగతులు

## శ్రీకాకుళం జిల్లా

### ప్రభుత్వ ఆర్థిక విధానాలు - ప్రజలకు మేలు చేసేవిగా ఉండాలి

ఎన్‌జిఓ హోమ్‌లో యుటియఫ్ అధ్యయన తరగతులు మే 27న జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగాయి. సరళీకరణ విధానాలు – విద్యారంగంలో పరిణామాలు అనే అంశంపై సిఐటియు సీనియర్ నాయకులు వి.జి.కె.మూర్తి ప్రధానవక్తగా విచ్చేసి మాట్లాడుతూ సరళీకరణ విధానాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సహకాలు యిచ్చి ప్రభుత్వ విద్యకు బడ్జెట్ కేటాయింపులను తగ్గిస్తోంది. విద్యకు కేటాయింపులు తగ్గించి స్కూళ్ళను మూసివేసే విధంగా క్లస్టర్ స్కూల్ విధానంను దేశవ్యాప్తంగా అమలు చేస్తుందన్నారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సరళీకరణ విధానాల పేరుతో నేడు ప్రభుత్వం ఉన్నత విద్యను మూతపడే విధంగా చర్యలు చేపడుతుంది. ప్రైవేట్ విద్యను ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ హాస్టళ్ళను గురుకులాలుగా మారుస్తామనే పేరుతో హాస్టళ్ళను పిల్లలు తక్కువగా ఉన్నారనే సాకుతో మూసివేయుటకు చర్యలు చేపట్టిందని తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకంను నేడు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించ డానికి చర్యలు చేపడుతుంది. వాటిని ఏజెన్సీ ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిని పౌష్టికాహార పథకంగా ప్రకటించి పిల్లలకు స్నాక్స్ ఇచ్చేటట్లు చూడాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఉపాధ్యాయుడుపై ఉందని కోరారు. ఉద్యమాలతోనే విద్యారంగ పరిరక్షణ చేసుకోవచ్చునని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కిషోర్ కుమార్, జి.రామలక్ష్మి, కె.కామేశ్వర రావు, పి.అప్పారావు, బి.శ్రీరామమూర్తి, కె.వి.శ్రీరామమూర్తి, పి.ధర్మా రావు, డి.ప్రకాశరావు, కె.వైకుంఠరావు, ఎస్.జగదీశ్వరరావు, పి. బాబురావు, మహిళా కన్వీనర్ బి.విజయకుమారి, మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

–ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

యుటియఫ్ జిల్లా ఉద్యమ తరగతులు స్థానిక ఎసి కళాశాలలో మే 29,30 తేదీలలో జరిగాయి. తరగతులకు జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

మొదటి రోజు ప్రారంభసభలో బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటియఫ్ రాజీలేని పోరాటాలు చేసిన ఫలితంగానే అనేక సౌకర్యాలను నేడు ఉపాధ్యాయులు పొందగలిగారన్నారు. శిక్షణా తరగతుల ద్వారా ఉపాధ్యాయ ఉద్యమ పటిమ పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాల అధ్యయనానికే పరిమితం కాకుండా సమాజ అధ్యయనం కూడా ప్రధాన కర్తవ్యంగా ఉండాలని పేర్కొన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఇరవైయేళ్ళుగా ప్రపంచీకరణ అమలు నేపథ్యంలో అన్నిరంగాల్లో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విస్తరించి ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. తరగతుల్లో మొదట "విద్యారంగ పరిణామాలు" యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి బోధించారు. రెండవ క్లాసుగా 'ఆర్థిక, రాజకీయ పరిణామాలు'పై కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు బోధించారు.

మే 30న రెండవ రోజు ప్రారంభ క్లాసు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రారంభిస్తూ ఉపాధ్యాయులు, కార్యకర్తలు సామాజిక స్పృహతో విద్యారంగ, సామాజిక పోరాటాలలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అనంతరం మొదటి అంశంగా 'దేశ సమైక్యత–సవాళ్ళు' అనే అంశాన్ని రాజకీయ విశ్లేషకులు మిరియం వెంకటేశ్వరరావు బోధించారు.

మధ్యాహ్నం యుటియఫ్ ఉద్యమ తరగతుల్లో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులపై సరళీకరణ ప్రభావం పడుతోందని, వీటిని అధిగమించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడు కోవాల్సిన అవసర ముందని చెప్పారు. సంఘ నిర్మాణం – పని పద్ధతులు అనే అంశాన్ని ఆయన బోధించారు. శిక్షణా తరగతుల్లో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షు లు ఎ.నాగేశ్వరరావు, టి.వినోద, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎండి గౌస్, సీనియర్ నాయకులు ఎన్.తాండవకృష్ణ, జి.ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. 150మంది జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

యుటియఫ్ ప్రకాశం జిల్లాశాఖ ఆధ్వర్యంలో "జిల్లాస్థాయి ఉద్యమ శిక్షణా తరగతులు" మే 11,12,13 తేదీలలో ఒంగోలు పట్టణానికి 5 కి.మీ. దూరంలో సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామం లోని బివి సుబ్బయ్య హైస్కూల్‌నందు జరిగినవి.

ఈ శిక్షణా తరగతులకు జిల్లా నాయకులు, మండల / పట్టణ ప్రధాన బాధ్యులు, సీనియర్ సభ్యులు, నూతన కార్యకర్తలు సుమారు 200 మంది హాజరైనారు. మే 11న తొలిరోజు జిల్లా అధ్యక్షులు డి.వీరాంజనేయులు యుటియఫ్ పతాకావిష్కరణ చేశారు. ఉద్యమ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డి.రామిరెడ్డి ప్రారంభ సందేశమిచ్చారి. కార్యకర్తలు ముఖ్యంగా క్రమశిక్షణ కల్గియుండాలని తెలియజేశారు. స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సందిరెడ్డి వెంకటేశ్వర్లు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్మోజు శ్రీనివాసరావు సందేశాలిచ్చారు.

మొదటి పాఠ్యాంశంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు "నిబంధనావళి – నిర్మాణం – పని పద్ధతులు" అంశం బోధించి, అనంతరం వర్తమాన విద్యారంగ విషయాలు, ఉపాధ్యాయ సమస్యలు, వాటి పరిష్కారం కోసం యుటియఫ్ చేస్తున్న కృషి, ప్రభుత్వ వైఖరి, మన కర్తవ్యాలు తెలియజేసినారు. భోజన విరామానంతరం కె.ఆది నారాయణ యుటియఫ్ జిల్లా వార్తల సంపాదకులు "జిల్లా ఉద్యమ చరిత్ర"ను, జెవివి నాయకులు కాంతారావు "మతోన్మాదం – ప్రమాదాలు" అనే అంశమును, జిల్లా నాయకులు డి.వీరాంజనేయులు "ఆర్థిక–రాజకీయ పరిణామాలు" అనే అంశమును బోధించారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవెంకటేశ్వరరెడ్డి "సెలవు నిబంధనలు" కార్యకర్తలకు తెలియజేసినారు.

మే 12న రెండవ రోజు గౌరవ శాసనమండలి సభ్యులు వి. బాలసుబ్రహ్మణ్యం "విద్యారంగ సవాళ్ళు – ఉపాధ్యాయుల కర్తవ్యాలు" అనే అంశం వివరించారు. తదుపరి యుటియఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.జోజయ్య "ఫండమెంటల్ రూల్స్"పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. భోజన అనంతరం గౌరవ శాసనమండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ వైఖరి, విద్యారంగ సమస్యలు, ఎమ్మెల్సీ కృషి వివరిస్తూ సందేశమిచ్చారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్ "సిసిఎ రూల్స్" గురించి తెలియజేశారు.

మే 13 మూడవరోజు ఉదయం జిల్లా సహాధ్యక్షులు పి.రాజ సులోచన 'మహిళా సాధికారిత' గురించి, రాష్ట్ర కార్యదర్శి కొమ్మోజు శ్రీనివాసరావు "నిర్మాణం–నిబంధనావళి–పని పద్ధతులు" వివరించారు. జిల్లా సహాధ్యక్షులు జె.కేశవరాజు 'పెన్షన్' గురించి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ఏఏఎస్, పిఎఫ్, ఏపిజిఎల్ఐ తదితర ఉపాధ్యాయ సమస్యలపై కార్యకర్తల సందేహాలను నివృత్తి చేశారు.

ఈ క్లాసులకు తొలిరోజు జె.కేశవరాజు, రెండవ రోజు ఓవి వీరా రెడ్డి, మూడవ రోజు డి.వీరాంజనేయులు ప్రిన్సిపల్స్‌గా వ్యవహరించారు. ఎండ వేడిమిని లెక్కచెయ్యకుండా, ఈ క్లాసులను ప్రకాశం జిల్లా యుటియఫ్ కార్యకర్తలు విజయవంతం చేశారు.

జిల్లా ఆఫీసు బేరరు ఎం.రామ్మోహనరావు భోజన ఏర్పాట్లను, జిల్లా కోశాధికారి ఎస్.రంగారావు ఇతర ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు డాక్టరు మలినేని శ్రీనివాసరావు ఫైల్, నోట్‌బుక్స్ అందించారు. ఒంగోలు ప్రాంతీయ మండలాలు, జిల్లాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ క్లాసులు విజయవంతంగా ముగిశాయి.

### కడప జిల్లా

**రాజంపేట** : 17,18 తేదీలలో కడప జిల్లా రాజంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి శిక్షణా తరగతులు రెండు రోజులు నిర్వహించబడ్డాయి. తొలిరోజు తరగతులలో భాగంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటియఫ్ సంఘ నిర్మాణం – పని విధానం – విద్యారంగంలో తాజా అంశాలు తదితర విషయాలు కార్యకర్తలలో చైతన్యం తెచ్చే విధంగా కర్తవ్యాలు బోధించడం జరిగింది. మధ్యాహ్నం తరగతులలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ సిపిఎస్, సిసిఎ రూల్స్ సర్వీస్ అంశాలు బోధించడం జరిగింది.

రెండవ రోజు శిక్షణా కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి విద్యారంగంలో తాజా పరిణామాలు బోధించడం జరిగింది. అంతర్జాతీయంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గూర్చి చర్చించారు. మధ్యాహ్నం సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రామ్మోహన్ అంతర్జాతీయ, జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు గూర్చి వివరించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు కడప జిల్లా ఇన్‌చార్జి కె.శ్రీనివాసరావు, కడప జిల్లా అధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజా, సహాధ్యక్షుడు ఎం.విజయకుమార్, ట్రెజరర్ ఎస్.వి. సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగేశ్వర్‌గౌడ్, మృత్యుంజయరాజు, జిల్లా కార్యదర్శులు బి.హరిప్రసాద్, గంగన్న, జాబీర్, రవికుమార్, మహేష్, శ్రీనివాసులు, క్రిష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్, రాజంపేట మండల అధ్యక్షులు డి.చెంగల్ రాజు, ప్రధానకార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య, కోశాధికారి జి.నాగేంద్ర, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణా తరగతులను రాజంపేట యుటియఫ్ శాఖ నిర్వర్తించి, జయప్రదం చేయడం జరిగింది.

## ప్రతిభాపాటవ పరీక్షల బహుమతుల ప్రధానోత్సవ సభ

2015 ఏప్రిల్ 13న కవిటం మేడపాటి పరుశురామారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలనందు 15వ ప్రతిభాపాటవ పరీక్షల బహుమతుల ప్రదానోత్సవ సభ నిర్వహించడమైనది. ఈ సభకు మండల శాఖ కోశాధికారి ఎం.వి.రాజశేఖర్ స్వాగతం పలుకగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సాబ్జీ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీకాంత్ జిల్లా నాయకులు ఏకెయు రామభద్రం, జివివి రామానుజరావు, పివి దుర్గ, జిల్లా కోశాధికారి పివి నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్. జయప్రభ మరియు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్ఎస్‌వి అవధాని, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. వారితోపాటు ఎంపిపి గుంటూరి వాణీ పెద్దిరాజు, బొక్కా నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి, గ్రామసర్పంచ్ అంబళ్ళ అప్పాయమ్మ, భాస్కరరావు, ఎంపిటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముందుగా శాఖ అధ్యక్షుడు దిగుపాటి విజయగోపాల్ పరీక్ష నిర్వహణ ఉద్దేశ్యాన్ని ప్రజానాయకుల సహకారం గురించి తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ మరియు ప్రధానకార్యదర్శి బి.శేషగిరిరావు నివేదిక తెలియపరుస్తూ సహకరిస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాభిమానులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్.సాబ్జీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభలకు రూ. 25000/– మరియు నేటి సభకు విద్యార్థుల మెమొంటో ఖర్చు రూ. 5100/–లు విరాళం యిచ్చిన గుంటూరి పెద్దిరాజుకు జిల్లా శాఖ తరపున అభినందనలు తెలియజేశారు. స్థానిక సర్పంచ్ అంబళ్ళ అప్పాయమ్మ భాస్కరరావు ప్రోత్సాహక బహుమతులు యిచ్చినందులకు వారికి అభినందనలు తెలియజేశారు. పోడూరు మండల శాఖ ప్రతిష్టమైనదని వారు ఈ పరీక్షలను చాలా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని వారి కృషిని అభినందిస్తున్నానని తెలియజేశారు.



### నివాళి

తొలితరం కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పర్సా సత్యనారాయణ (91) ఏలూరులో మే 22న కన్ను మూశారు. 1924లో గుంటూరు జిల్లా కంభం పాడులో జన్మించిన పర్సా 1940లో మనుబోతుల కొమరయ్య, శేషగిరిరావులతో కలిసి కార్మికోద్యమాలు, ముఖ్యంగా సింగరేణి కార్మిక ఉద్యమాన్ని నిర్మించారు. ఉమ్మడి రాష్ట్రంలో సిఐటియు అధ్యక్షులుగా 40 యేళ్లపాటు పనిచేశారు. వామపక్ష, కార్మికోద్యమ చరిత్ర కీలక ఘట్టాల్లో పర్సా పాత్ర అజరామరమైందని ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నివాళులర్పిస్తుంది.

# నిరసనలు - ధర్నాలు

## విజయనగరం జిల్లా

### గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి

విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో గల గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో 60 ఖాళీలకుగాను కేవలం 8 ఖాళీలనే స్పెషల్ డిఎస్‌సి ద్వారా భర్తీ చేయడానికి ఆ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ క్యాడర్ల పోస్టులు మరో 19 భర్తీ చేయడానికి మాత్రమే చర్యలు తీసుకోవడాన్ని యుటియఫ్, గిరిజన సంఘం వ్యతిరేకిస్తూ, స్పెషల్ డిఎస్‌సి ద్వారా 60 జిపిఎస్ పోస్టులను భర్తీ చేయాలని మే 25న ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరానికి యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.సీతయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు కె.లక్ష్మణమూర్తి ప్రారంభించారు. తరతరాలుగా పాలకులకు అరకొర నియామకాలు చేయడం పరిపాటిగా మారిందని, పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా చదువులు ఎలా వస్తాయని, గిరిజన విద్య అభివృద్ధికి స్పెషల్ డిఎస్‌సి ద్వారా పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభానికి షెడ్యూల్, నాన్ షెడ్యూల్ ఏరియాలో గల గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో 60 ఖాళీలను భర్తీ చేయాలని, 8 ఖాళీలు మాత్రమే భర్తీ చేసి 52 పాఠశాలలకు టీచర్లు లేకపోతే ఆ పాఠశాలలు మూతపడతాయని, గిరిజన యువతకు ఉపాధి, గిరిజన విద్యాభివృద్ధి చిత్తశుద్ధితో కల్పించాలంటే అన్ని పాఠశాలలను నోటిఫికేషన్లో భర్తీకి చూపించాలని, లేదంటే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎస్. మురళీమోహన్ మాట్లాడుతూ పిఓ, కలెక్టరు తక్షణమే ఈ సమస్యలపై స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా శిబిరానికి మాజీ ఎమ్మెల్సీ నిమ్మక జయరాజు వచ్చి మద్దతు తెలిపారు. ఈ ధర్నా శిబిరంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.రమేష్, నాయకులు కె. జానకీరావు, సిఆర్‌టిల రాష్ట్ర ప్రధానక్యాదర్శి కె.మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు అవినాష్, ఆదివాసీ వికాస సంఘం నాయకులు రంజిత్ కుమార్, దామోదరావు, సిఐటియు నాయకులు ఆర్.శ్రీరామమూర్తి, జి.మురళి, నిరుద్యోగయువత, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శిబిరానికి ఐటిడిఏ డిడి ప్రభాకర్ వచ్చి సమస్య పరిష్కారానికి పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.

## గుంటూరు జిల్లా

### అక్రమ బదిలీలను రద్దు చేయాలి

ఉపాధ్యాయుల బదిలీల్లో కౌన్సిలింగ్ విధానానికి నష్టం కలిగిస్తూ హైదరాబాద్ నుండి జరుగుతున్న బదిలీలను నిలిపివేయాలని, ఇంత వరకు జరిగిన అక్రమ బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే 16న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల తర్వాత సాధించుకున్న కౌన్సిలింగ్‌కి నష్టం కలిగిస్తూ చేబడుతున్న దొడ్డిదారి బదిలీలను వెంటనే నిలిపి వేయాలని, అలాగే ఒక ప్రక్క విద్యాశాఖ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరుపుతూ మరో ప్రక్క ఈ దొడ్డిదారి బదిలీలు చేపట్టడం దుర్మార్గమని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఈ అక్రమ బదిలీల వల్ల చాలాకాలం నుండి మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న సాధారణ ఉపాధ్యాయులకు నష్టం కలుగుతుందని, కేవలం డబ్బు, రాజకీయ పలుకుబడి కలిగిన వారికి మాత్రమే ఇది లబ్ది చేకూర్చుతుందని, మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే ఈ అక్రమ బదిలీలు జరుగుతున్నాయని వెంటనే వాటిని నిలిపివేయాలని చెప్పారు. జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ అన్నీ పారదర్శకంగా ఉంటాయని చెబుతున్న ఈ నూతన ఆంధ్రప్రదేశ్‌లో డబ్బుల బదిలీలు ఏంటని, వెంటనే వీటిని నిలుపుదల చేయకపోతే మిగిలిన ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఎం.కళాధర్, ఆదిలక్ష్మి, లక్ష్మీపార్వతి, నాయకులు వీరబ్రహ్మం, అన్వర్, అజయ్ కుమార్, ప్రసాద్, వరప్రసాద్‌రెడ్డి, ఎల్.వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఆప్టా నాయకులు పి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి

ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు డిమాండ్ చేశారు. మే 9న జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ బదిలీలు, హేతుబద్ధీకరణలను వేసవి సెలవుల్లో పూర్తి చేస్తామని గతంలో ప్రభుత్వం చెప్పడం జరిగింది. అయితే వేసవి సెలవులు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు ఆ దిశగా ఎటువంటి చర్యలు కనిపించడం లేదన్నారు. వేలాదిమంది ఉపాధ్యాయులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నారని, బదిలీల షెడ్యూల్ ప్రకటించడంలో జాప్యం జరిగేకొద్దీ రకరకాల అక్రమాలు జరిగేటందుకు అవకాశం కల్పించినట్లవుతుందని కనుక వెంటనే బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. 10వ వేతన సవరణకు సంబంధించి జిఓలను విడుదలచేసి ఏప్రిల్ జీతం నుండి అమలు అవుతుందని చెప్పినా, అమలుకు సంబంధించి చర్యలు చేపట్టలేదన్నారు. పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపిఎస్ఆర్‌టిసి కార్మికులు న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం చొరవచూపి సమ్మెను విరమింపచేయాలని, ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు యుటియఫ్ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా కార్యదర్శి శివపూర్ణయ్య, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిగంచాలి

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ

యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మే 18న నిరసన ప్రదర్శన జరిగింది. బ్రాడీపేటలోని జిల్లా కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు బైకును తాడుతో లాగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్ పేరుతో నెలకు రెండు పర్యాయాలు పెంచడం జరుగుతుందని చెప్పారు. ఇవి రవాణా రంగంపై భారంమోపి అన్ని రకాల సరుకుల ధరలు పెరగడానికి కారణమవుతున్నాయని చెప్పారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ గతంలో చమురు ఖాతాపై నియంత్రణ ఉండేదని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని హెచ్చుతగ్గులను ప్రభుత్వం భరించేదని, సరళీకృత ఆర్థిక విధానాలలో భాగంగా అన్నిటిని మార్కెట్ శక్తులకు వదిలివేసి కార్పొరేట్ శక్తులకు లాభాలపంట పండించే పని ప్రభుత్వం చేస్తుందని దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని, కాబట్టి వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఎస్‌టిఎఫ్ఐ నాయకులు జి.ప్రభుదాస్ మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పేదలపై వీటివలన అధిక భారాలు పడతాయని చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నేతాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన ప్రజలపై విపరీతంగా భారాలు పడుతున్నాయని చెప్పారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎం.డి.గౌస్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి జి.శివపూర్ణయ్య, నాయకులు వీర బ్రహ్మం, ఎం.చిన్నయ్య, అజయ్‌కుమార్, శంకర్‌సింగ్, ఎల్.వేణు గోపాలరావు, సాంబశివరావు, ధర్మారెడ్డి, ఆదినారాయణ, ఏలియా, ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల అక్రమ పదోన్నతులు రద్దు చేయాలి

**మంగళగిరి :** యుటియఫ్ మంగళగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 30న మున్సిపల్ కార్యాలయం వద్ద అక్రమ పదోన్నతులకు నిరసనగా ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు పాల్గొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మున్సిపల్ కమీషనర్ యిచ్చిన అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమావేశ మందిరం ముందు ఉపాధ్యాయులు బైఠాయించి అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు మేరకు మెరిట్-కం-రోస్టర్ విధానంలోనే పదోన్నతులు ఇవ్వాలని, కమీషనర్ అవినీతిపై విచారణ చేపట్టాలని నినాదాలు చేయడం జరిగింది. కౌన్సిల్ సమావేశం హాలులో ఉన్న వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్ల వారి సభ్యులతో కలిసి బైఠాయింపు కార్యక్రమంలో పాల్గొని యుటియఫ్ పోరాటానికి మద్ధతు ప్రకటించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి. చిరంజీవి బైఠాయించిన ఉపాధ్యాయుల వద్దకు వచ్చి పదోన్నతులను సమీక్షించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు ఎ.నాగేశ్వరరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎన్.కుమార్‌రాజా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రాజశేఖర్, సీనియర్ నాయకులు డి.మాల కొండయ్య, పట్టణశాఖ నాయకులు కె.నిర్మల, బి.చినఅంకారావు, సైదా నాయక్, రాజు, వర్మ, స్థానిక శాఖల నాయకులు టి.అంజనేయులు, శివనాగేశ్వరరావు, రాంబాబు, రాధాకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, బెన్హర్, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ జిల్లా

### మున్సిపల్ కార్మికుల దీక్షకు యుటియఫ్ మద్ధతు

పురపాలక పరిధిలో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లు న్యాయమైన వేనని, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటియఫ్ కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు బి.మాణిక్యంశెట్టి డిమాండ్ చేశారు. పురపాలక కార్యాలయం ఎదుట కార్మికులు చేపడుతున్న దీక్షకు యుటిఎఫ్ నాయకులు మే 24న మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్యం శెట్టి మాట్లాడుతూ యేళ్ళతరబడి ఒప్పంద పద్ధతిలో కార్మికులు పని చేస్తున్నా ప్రభుత్వాలు ఉద్యోగాల్ని క్రమబద్ధీకరించడంలో విఫలమవు తున్నాయని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇప్పుడిచ్చే వేతనాలు సరిపోవడం లేదన్నారు. పురపాలక కార్మికులపై వివక్షను విడనాడాలని డిమాండ్ చేశారు. మద్ధతు తెలిపిన వారిలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బివై సుబ్బరాయుడు, నాయకులు శ్రీనివాసశర్మ, డా॥ ఏ.సంజీవరాయుడు, సుదర్శన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

**పుట్టపర్తి :** ఆర్‌టిసి ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు అనంతపురం జిల్లా పుట్టపర్తి మండలశాఖ మద్ధతు తెలిపింది. మే 13న స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఆర్‌టిసి కార్మికుల ధర్నా శిభిరాన్ని సందర్శించి వారికి మద్ధతు ప్రకటిస్తూ వారి న్యాయసమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జె. చంద్రశేఖర్ విరాళాల్ని అందించారు.

## విజయనగరం జిల్లా

### ప్రభుత్వ పాఠశాలల్లో బడిఈడు పిల్లలను చేర్పించండి
### విద్యా వికాస ఉద్యమాన్ని జయప్రదం చేయండి

విద్యా సంవత్సరం మరికొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యం లో యుటియఫ్ విద్యా వికాస ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా బొబ్బిలి మున్సిపల్ పరిధిలో గల గొల్లపల్లి, ఇందిరమ్మ కాలనీలో ప్రచార కార్యక్రమం మొదలు పెట్టారు. ప్రచార కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి కె.ప్రసాదు గాంధీబొమ్మ సెంటరులో బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి విద్యా వికాస ఉద్యమ లక్ష్యాలు, ఆ వేదిక ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

ప్రభుత్వ పాఠశాలలను అన్ని కోణాల నుండి బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్య ఉపాధ్యాయుల బాధ్యత అని, బాలలందరికీ పాఠశాలలు అందుబాటులో ఉండాలని, ప్రజా ధనంతో చేపడుతున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అందుబాటులోనికి తేవాలనే లక్ష్యాలతో యుటియఫ్ ఈ కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.ప్రసన్నకుమార్, పట్టణ, మండల ప్రధానకార్యదర్శులు కె.రామకృష్ణ, పి.సత్యన్నారాయణ, కార్యకర్తలు కేశవరావు, రాంబాబు, ఆనంద్, శ్రీనివాస్, గొల్లపల్లి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.లక్షుం నాయుడు, సహ ఉపాధ్యాయు రాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

## బహుముఖ కార్యక్రమాలకు రాష్ట్ర కార్యవర్గం పిలుపు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మే 24న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు ముఖ్య అతిథులుగా పాల్గొని సందేశాలిచ్చారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రవేశ పెట్టిన కార్యక్రమాల నివేదిక, భవిష్యత్ కార్యక్రమాలపై అన్ని జిల్లాల ప్రతినిధులు చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించడమైనది. రాష్ట్ర అధ్యక్షులు సమావేశాన్ని ప్రారంభిస్తూ పిఆర్‌సిపై అగ్రిమెంట్ కుదిరి మూడు నెలలు గడుస్తున్నా జిఓలు పూర్తిగా రాలేదన్నారు. సిఎఫ్ఎంఎస్ ద్వారానే పిఆర్‌సి చేయాలంటే తీవ్రజాప్యం జరుగుతుందన్నారు. పాత పద్ధతిలో వేతన స్థిరీకరణకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. రేషనలైజేషన్ ద్వారా మంచి పాఠశాలలు ఏర్పాటు చేయాలి గాని, ఉన్న పాఠశాలలు మూసివేయడం సరైంది కాదన్నారు. ఉన్నత పాఠశాలల స్టాఫ్‌ప్యాట్రన్ మార్చాలని 160మంది విద్యార్థులకు 10 పోస్టులు ఉండాలని, ఇంగ్లీషు మీడియం కూడ ఉంటే మరో 7 పోస్టులు కేటాయించాలన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కోతల వల్ల విద్యారంగంలో అనేక పథకాలు కుంటుబడనున్నాయన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు విద్యని అందించే బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. విద్యా వికాస ఉద్యమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు కార్పొరేట్ విద్యలో జరుగుతున్న వాస్తవాలు వెలుగులోకి తేవాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో బహుముఖ కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల్ని చైతన్యపరచడం, సంఘ నిర్మాణం పటిష్ట పర్చడం చేసుకోవాలన్నారు.

విద్యా వికాస ఉద్యమాన్ని జూన్ నెలలో నిర్వహించాలని, క్యాంపెయిన్లు పూర్తిచేయాలని, మహిళా విభాగాల ఏర్పాటు, శిక్షణా తరగతులు నిర్వహించాలని, సాంస్కృతిక రంగంలో రచయితలు, గాయకులు తదితరులను గుర్తించి ప్రోత్సహించాలని తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఎన్. వెంకటేశ్వర్లు, కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో మే 21న ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పిఆర్‌సి అమలు, పిజిటి మరియు టిజిటిలకు పదోన్నతులు, బదిలీలు, సర్వీస్ రూల్స్ విడుదల, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వర్తింపు, హిందీ పిజిటి కేటాయింపు వంటి అంశాలు చర్చించినట్లుగా తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు పాఠశాలల సమస్యలను పరిష్కరించ వలసిందిగా ప్రభుత్వాన్ని ప్రధానకార్యదర్శి ఎన్.బోస్‌బాబు కోరారు. ఈ చర్చలలో యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డుల పంపిణీ, పదవీ విరమణ వయస్సు 60 సం॥లకి పెంపుదల వంటి సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ అండగా నిలుస్తుందని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరు సంఘటితంగా సమస్యలను పరిష్కారం కోసం ఉద్యమించాలని సూచించారు. అన్ని జిల్లాల నుండి ఏపిఎంఎస్‌టిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వర్క్‌షాప్

రాష్ట్రస్థాయి సోషల్ మీడియా వర్క్‌షాపు శ్రీ పొట్టిశ్రీరాములు చలువాది ఇంజనీరింగ్ కాలేజ్, విజయవాడనందు మే 26,27 రెండు రోజులు జరిగింది. ఈ కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి ప్రసంగిస్తూ సోషల్ మీడియా ద్వారా ఉపాధ్యాయ ఉద్యమాన్ని, సామాజిక సమస్యలను సాధారణ ఉపాధ్యాయులకు అందించి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు. సోషల్ మీడియాలో వాస్తవ విషయాలనే పోస్టుచేసి ఉపాధ్యాయుల్లో సంఘం పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాలన్నారు. సోషల్ మీడియా వర్క్‌షాపుకు రిసోర్స్‌పర్సన్స్‌గా ప్రజా సంఘాల నాయకులు కారశాల శ్రీనివాసరావు, కె.పవన్‌కుమార్, కె.శ్రీనివాస్ (జెవివి) వ్యవహరించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 33మంది హాజరుకాగా, సోషల్ మీడియాపై రెండు రోజుల కార్యక్రమం ఉత్తేజపూరితంగా జరిగింది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, బ్లాగ్‌లను ఏ విధంగా ఉపయోగించు కోవాలో కార్యకర్తలకు కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రయోగాత్మకంగా నేర్పించటం జరిగింది.

ఈ కార్యక్రమంనకు రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి, ఇన్‌ఛార్జిగా వ్యవహరించగా, కృష్ణా జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్‌కుమార్ సహకారం అందించారు.

## విజయనగరం జిల్లా

## కార్పోరేట్ శక్తుల నుండి విద్యను కాపాడుకుందాం

జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్థిక విధానాలలో వస్తున్న మార్పులు విద్యపై ప్రభావం చూపుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి నిధులను పూర్తిగా నిలిపివేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను పన్నులు పెంచుకొని విద్యకు పెట్టుకోమని సెలవి చ్చిందని అన్నారు. ఈ లోపల రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల మూసి వేతలు, రేషనలైజేషన్లు, మున్సిపల్ విద్యపై కార్పొరేట్ల పెత్తనం వంటివి తెరపైకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యలో ఇటువంటి ధోరణులు తిరోగమనానికి దారితీస్తాయని, ఉపాధ్యాయుల హక్కులను హరిస్తాయని ప్రమాదకరమైన విధానాలపై సంఘటితంగా ఉద్యమించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే కర్తవ్యానికి కార్యోన్ముఖులు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పిఆర్‌సి నూతన వేతనాల అమలు, బదిలీల షెడ్యూల్, మున్సిపల్ టీచర్ల సమస్యలపై నిరంతర కృషి చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ప్రారంభోపన్యాసం చేస్తూ జిల్లాలో అన్ని కార్యక్రమాలలో మార్గదర్శకురాలిగా యుటియఫ్ మాత్రమే ఉండాలని, ఆ చొరవ, పోరాట పటిమను మన కార్యకర్తలు రెట్టింపు

ఉత్సాహంతో కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాము సందేశమిచ్చారు. ప్రముఖ సాహితీవేత్త, అధ్యాపకులు యువి నరసింహమూర్తి, పర్సా సత్యన్నారాయణ మరికొంతమంది ప్రముఖుల కు, భూకంప మృతులకు సంతాపాన్ని తెలియజేస్తూ సంతాప తీర్మానాన్ని జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటరావు ప్రవేశపెట్టారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి కార్యదర్శి నివేదికను, జిల్లా విద్యారంగ పరిస్థితులను, మేనేజ్‌మెంట్‌వారి ఉపాధ్యాయుల సమస్యలపై భవిష్యత్ కార్యక్రమాలను, నిర్మాణ క్యాంపెయిన్‌లను, భవన నిధి, స్థల సేకరణకు సంబంధించిన భవిష్యత్ కర్తవ్యాలను సమావేశం లో ప్రతిపాదించగా 32 మండల శాఖలు, చర్చలలో పాల్గొన్నాయి. 35 మండల శాఖలనుండి ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్స్ 210మంది పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

**అమలాపురం :** కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాలల ప్రారం భానికి ముందే ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ప్రతిపాదించిన కామన్ స్కూల్ సిస్టమ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహిస్తామని చెబుతున్న అధికారులు అవగాహన నిమిత్తం డెమో నిర్వహించాలని సూచించారు. పూర్తిగా ఉపాధ్యాయుల సందేహాలు, అరైజింగ్ వేకెన్సీ, నో ఆప్షన్ సౌకర్యం వంటి వాటిపై వివరణ ఇవ్వాల న్నారు. యుటియఫ్ జిల్లాశాఖ అధ్యక్షులు డివి రాఘవులు అధ్యక్షతన మే 31న అమలాపురంలో జిల్లాస్థాయి ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పదో పిఆర్‌సి అమలు ఇప్పటికే రెండు నెలలు ఆలస్యమైందన్నారు. పిఆర్‌సికి సంబంధించి మిగిలిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి అమలుకు సంబంధించిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ పే ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సిని సిఎఫ్ఎంఎస్ ద్వారా అమలు చేస్తామని ఆర్థిక శాఖ ఉత్తర్వులు యిచ్చిందన్నారు. అయితే క్షేత్రస్థాయిలో అధికారులకు అవగాహన లేదన్నారు. ముందుగా డ్రాయింగ్ అధికారులకు అవగాహన కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, కోశాధికారి కెవి ప్రసాద్‌బాబు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.అరుణకుమారి, నల్లి విశ్వనాథ్, జిల్లా కార్యదర్శులు బేతినీడి శ్రీనివాసరావు, జనిపెల్ల సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, చక్రవర్తి, ఎం.విజయగౌరి, ఎంఆర్‌సి మోహన్, జోగా అప్పారావు, నాగేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి సమ్మెకు మద్ధతు

గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు మద్ధతు మరియు సంఘీభావం తెలియజేయడానికి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక (జెఏసి) రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు అమలాపురం ఆర్‌టిసి డిపోకు వచ్చి సమ్మెకు యుటియఫ్ సంపూర్ణ సహకారం ఉంటుందని కార్మిక సంఘాలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వోద్యోగులతో సమానంగా 43% ఫిట్‌మెంట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. అలాగే ప్రభుత్వం ఉద్యమాలను అణచివేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడమే లక్ష్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించవలసిన అవసరం ఉందన్నారు. సమ్మెకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఆర్‌టిసి నష్టాల్లో ఉన్నదని ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లో తేడాలున్నాయని అన్నారు. ఆర్‌టిసిని కూడా సంక్షేమ కోణంలోంచే చూడాలని విజ్ఞప్తి చేశారు. చేసిన శ్రమకి తగిన వేతనం ఇవ్వాలని, ఇక యాజమాన్యం తాత్సారం చేయక సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక (జెఏసి) ప్రతినిధి వర్గం కూడా ఆర్‌టిసి కార్మికుల సమ్మె విషయంపై ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడుతామని హామీనిచ్చారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి టి.కామేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, పెంకే వెంకటేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎంటివిఎవిఎస్ సుబ్బారావు, జివి రమణ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ బి.ఎన్.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### పి.ఆర్.సి జివోలు వెంటనే విడుదల చేయాలి

### బదిలీలపై మార్గదర్శకాలతో ఉత్తర్వులు విడుదల చేయాలి

యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యలయము నందు బిఎస్ ప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి జివో లు ఇచ్చినప్పటికి పిఆర్‌సి జీతాలు అందుకోలేకపోవడం దారుణం అని తక్షణమే ప్రభుత్వం పిఆర్‌సి జీతాలు అందుకునేందుకోసం సిఎఫ్ఎంఎస్ బదులు మాన్యువల్‌గా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. పాఠశాలల విద్యాశాఖ తక్షణమే రేషనలైజేషన్ బదిలీలు జివోలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. వెబ్‌కౌన్సిలింగ్‌లో ఉపాధ్యాయులకు అనేక అనుమానాలున్నాయని వాటిని తీర్చిన తరువాతనే వెబ్‌కౌన్సిలింగ్ అమలుచేయాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో 3వ స్థానం సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యాధికారుల కు అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ విద్యాపరిరక్షణ కోసం యుటిఎఫ్ జిల్లా, మండల స్థాయిలలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయ సంఘాలను, ప్రజా సంఘాలను భాగస్వాములను చేస్తామన్నారు. 100% ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు అభినందన కార్యక్రమాలు, ఎన్‌రోల్‌మెంటు కోసం ప్రచార జాతాలు చేపడతా మన్నారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.సాబ్జీ తీర్మానాలను మరియు భవిష్యత్తు కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. వీటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యదర్శివర్గం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ, జిల్లా కోశాధికారి పివి నరసింహరావు, జిల్లా మహిళా కన్వీనర్ వి.కనకదుర్గ జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎకెవి రామభద్రం, బి.గోపిమూర్తి , పి.శ్రీనివాసు, విబివిఎన్ సుబ్రహ్మణ్యం, పి.జయకర్, ఆర్. రవికుమార్, రామాంజనేయులు, శ్యాంబాబు, శంకరుడు, పి.శివశంకరు టి.జయ కుమార్ బి.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడే దినోత్సవాలు

యుటియఫ్ విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో మేడే వేడుకలను యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఘనంగా నిర్వహించింది. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభకు యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి అధ్యక్షతన వహించారు. బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం జరిగిన పోరాటంలో విజయానికి గుర్తుగా ఆనాటి కార్మికుల రక్తంతో తడిసిన జెండాను ఎగురవేశారని, ఈనాటికి కార్మికులు తమ హక్కుల సాధనకోసం పోరాటం సాగిస్తున్న పరిస్థితిని ఈ ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, తమ సమస్యల సాధనకోసం ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులు ఐక్యతగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

మరొక అతిథి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక చట్టాల్లో తెచ్చే మార్పులను వ్యతిరేకించాలని, కార్మికులకు పూర్తి స్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ కార్యదర్శి పి.లీల, జిల్లా అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, బివి రమణమూర్తి మరియు ప్రాంతీయ శాఖలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజయనగరం జిల్లా

**బొబ్బిలి :** స్థానిక యుటియఫ్ కార్యాలయం వద్ద బొబ్బిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె "రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ నూతన ప్రతిపాదనలు – పరిణామాలు"పై మాట్లాడారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల చట్టాలను రక్షిస్తుంటే, మన పాలకులు తమ విధానాలతో చట్టాలకు తూట్లు పొడు స్తున్నారన్నారు.

పాఠశాలల మూసివేత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జిల్లా కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ హక్కులు, చట్టాల రక్షణకు భవిష్యత్‌లో పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మేడే త్యాగధనులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, వై.స్వామి నాయుడు, జి.వెంకటనాయుడు, కార్యకర్తలు వి.రామకృష్ణ, పి. సత్య నారాయణ, కేశవరావు, చంటి, వరప్రసాద్, రమేష్, చిట్టిబాబు, రాంబాబు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

**అయినవిల్లి:** తూర్పుగోదావరి జిల్లా, అయినవిల్లి మండల శాఖ మే 1న మండల కేంద్రమైన ముక్తేశ్వరం సెంటర్‌నందు మేడే పురస్క రించుకొని యుటియఫ్ పతాక ఆవిష్కరణను జరపడమైనది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు జి.బంగార్రాజు అధ్యక్షత వహించగా, రిటైర్డ్ టీచర్ పివి సూర్యనారాయణ, జి.ఆంజ నేయులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు కె.కాశీపతి, ప్రధానకార్యదర్శి బి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు ఇంకా యితర కార్యకర్తలు హాజరైనారు.

**మామిడికుదురు :** యుటియఫ్ మామిడికుదురు మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల – నగరం ఆవరణలో "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం" నిర్వహించడం జరిగింది. మేడే పతాకాన్ని యుటియఫ్ సీనియర్ కార్యకర్త కుడిపూడి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.కొండయ్య, కె.శ్రీనివాసు, ఆర్. నాగేశ్వరరావు ఉద్యమగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, సిహెచ్.కేశవరావు, ఎస్‌ఎం ఆలీషా, టి.రాజారావు, కె.వెంకటేశ్వరరావు, బి.పెద్దిరాజు, వి.సుంద రయ్య, ఆర్.శ్రీనివాస్, జిఐ నాగేశ్వరరావు, పిఎస్ సాయిబాబు, పి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**అమలాపురం :** ఎంప్లాయీస్ హోమ్‌నందు సీనియర్ నాయకులు డి.శ్రీరామమూర్తి యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం లో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కె.సత్య నారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.వి.గోపాలకృష్ణ, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ బి.ఎన్.వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకర వర్మ, రాజమండ్రి యుటియఫ్ కార్యాలయం వద్ద జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి యుటియఫ్ పతాకాలను ఎగుర వేశారు.

### పశ్చిమగోదావరి జిల్లా

**ఏలూరు :** ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ, అధ్యాపకులకు మేడే చారిత్రక సుదినం అని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. మేడే సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు జరిగిన యుటియఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్‌ఎస్‌ఆర్ మాస్టారు ప్రజాస్వామ్య మనుగడకు దిక్సూచి లాంటి విజయాన్ని అందించిన ఉభయ గోదావరి జిల్లాల అధ్యాపక ఉపాధ్యా యులకు మేడే శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాల ద్వారా ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుంటూ ఈ రంగంలో పనిచేస్తున్న అధ్యాపక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో అందరూ కంకణధారులు కావాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ పతాకాన్ని జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.కె.సాల్టీ ఎగురవేసి మాట్లాడుతూ మేడే అందించిన కార్మికవర్గ పోరాట స్ఫూర్తితో సమాజంలోని అన్ని అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం సమైక్య పోరాటాలు చేపట్టవలసిన అవసరం వుందని సందేశాన్ని ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ మేడే సభలో సందేశాన్ని యిస్తూ ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ హక్కుల పరిరక్షణకై పోరాట బాటలో పయనించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పివి నరసింహారావు, జిల్లా మహిళా కన్వీనర్ వి.కనకదుర్గ, జిల్లా కార్యదర్శి విబివిఎస్ సుబ్ర హ్మణ్యం,

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈ.శివశంకర్, ఏలూరు రూరల్ శాఖ నాయకులు ఎన్.రాంబాబు, జివి సూరపరాజు, షేక్ సుభాన్ బేగం బిబి, బి.సుభాషిణి, సిటి నాయకులు మారుతి, అప్పారావు, అనిల్, పెదపాడు, పెదవేగి, లింగపాలెం నాయకులు పాల్గొన్నారు.

**భీమవరం :** సంస్కరణల పేరుతో ప్రస్తుతమున్న కార్మిక చట్టాలను కాలరాయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరూ ఐక్య పోరాటాలతో ఎదుర్కోవాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి, భీమవరం డివిజన్ కన్వీనర్ బి.గోపీమూర్తి పేర్కొన్నారు. మేడే సందర్భంగా యుటియఫ్ డివిజన్ కార్యాలయంలో యుటియఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఐకమత్యంతో సంఘ అభ్యర్థిని గెలిపించామని పేర్కొన్నారు. ఉద్యమ గీతాన్ని ప్రగడ గణపతిరావు బృందం ఆలపించారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎంఐ విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ సాయిరామ్, డివిజన్‌లోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బుచ్చిరాజు, పట్టాభి రామారావు, కుమారబాబ్జి, సత్యనారాయణ, డేవిడ్ రాజు తదితరులు ప్రసంగించారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.శ్రీనివాసరాజు వందన సమర్పణ చేశారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక టి.వెంకటేశ్వరరావు, మల్లుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలను నిరసిస్తూ మేజిక్ షో ప్రదర్శన జరిగింది.

### కృష్ణా జిల్లా

**ఏ.కొండూరు :** యుటియఫ్ ఏ.కొండూరు మండలశాఖ ఆధ్వర్యం లో మేడే దినోత్సవాన్ని ఘనంగా స్థానిక యుటియఫ్ కార్యాలయం కంభంపాడు, ఏ.కొండూరు ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్వహించడమైనది. యుటియఫ్ కార్యాలయం కంభంపాడునందు మండల అధ్యక్షులు సిహెచ్.వి.సుబ్బారావు, ఎండిఓ కార్యాలయం ముందు బి.అర్జునరావు, యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించడమైనది.

ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఏ.సుందరయ్య మేడే ప్రారంభాన్ని వివరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఐక్యంగా వుంటేనే సాధించుకున్న హక్కులు నిలబడతాయని అన్నారు. రైతు సంఘం నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులకు మేడే శుభాకాంక్షలు తెలిపి ప్రసంగించడమైనది. ఇంకా ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు తిరుపతినాయక్, పి.లీల, డి.శ్రీనివాసరావు, శేషగిరి, బి.రాము, జె.వరప్రసాద్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె. నాగమల్లేశ్వరరావు యుటియఫ్ పతాకావిష్కరణ గావించారు. ఎమ్మెల్సీ లక్ష్మణ రావు మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక హక్కుల దినోత్సవమని, ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికవర్గం కొన్ని హక్కులు సాధించుకొందని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా మేధో కార్మికులేనని, అందరూ ఐక్యంగా పోరాటం చేసి హక్కులను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పిఐ పాల్‌రాజు, జి.శివపూర్ణయ్య, ఎం.కళాధర్, సిహెచ్.పద్మావతి, ఆడిట్ సభ్యులు జగదీష్ కుమార్, సీనియర్ నాయకులు ఎన్.తాండవకృష్ణ, సిహెచ్.వి. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా కావలి ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో మేడే యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం, కావలి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సంపత్ కుమారి యుటియఫ్ పతాకాన్ని ఎగురవేశారు. తరువాత నిర్వహించిన సమావేశంలో సంపత్‌కుమారి మాట్లాడుతూ అమెరికాలో అనేకమంది కార్మికుల పోరాటానికి గుర్తుగా మేడే జరుపుకుంటున్నామని, ఏ సమస్యకైె ఉద్యమ పోరాటాలతోనే పరిష్కారాలు సాధ్యమని, కార్యకర్తలందరు ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి చలపతిశర్మ మాట్లాడుతూ నేటి విద్యారంగ సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి అందరు పోరాటాలకు సిద్ధంకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండలశాఖల బాధ్యులు ఎస్‌వి దుర్గాప్రసాద్, చాంద్‌భాషా, రాజేంద్ర ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

### కడప జిల్లా

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జెండా ఆవిష్కరణ జిల్లా గౌరవాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టానికి ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. విద్యారంగ పరిరక్షణ ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటానికి ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. పాలకులు, అధికారులు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటానికి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.చంద్రశేఖర్, ట్రెజరర్ ఎస్‌వి సుబ్బరాజు, జిల్లా కార్యదర్శి కె.గంగన్న, ఆడిట్ కన్వీనర్ ఏడి దేవదత్తం, నాయకులు పి.రాజు, రఫీక్ అహమ్మద్, శివ, జి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## గమనిక

పేపర్, ప్రింటింగ్ ఖర్చులు పెరగడం, మరింత సమాచారం అందించడం కొరకు పత్రిక పేజీలు పెంచవలసి రావడంతో **ఐక్య ఉపాధ్యాయ మాస పత్రిక** రేట్లు పెంచాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది. సెప్టెంబర్ 2015 సంచిక నుండి కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. (ఆగస్ట్ సంచిక వరకే పాత రేట్లు వర్తిస్తాయి.)

**కొత్తరేట్లు : దశాబ్ది రూ. 1250/-, అర్థ దశాబ్ది రూ.650/-, సంవత్సరం చందా రూ.150/-, విడి ప్రతి రూ.15/-**

## తూర్పుగోదావరి జిల్లా

### డిఎస్‌సి శిక్షణా తరగతులు, మోడల్ టెస్ట్

ఏప్రిల్ 26,27తేదీలలో రాజమండ్రిలో కోటగుమ్మం వద్దగల టీచర్స్ హోమ్‌నందు డిఎస్‌సి అభ్యర్థులకు శిక్షణా తరగతులు నిర్వహించడమైనది. ఈ శిక్షణా తరగతులను రాజమండ్రి నగర మేయర్ పంతం రజనీ శేషాసాయి ప్రారంభించారు. వివిధ పాఠ్యాంశాలపై డైట్ లెక్చరర్స్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వివిధ అంశాలు బోధించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మోడల్ టెస్ట్ పేపర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వెంకటేశ్వర రావు, పి.బాబురెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**కాకినాడలో** యుటియఫ్ హోమ్‌నందు డిఎస్‌సి మోడల్‌టెస్ట్ ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, గణితం, సోషల్, బయాలజీ విభాగాలలో నిర్వహించారు. మోడల్‌టెస్ట్ పేపర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. నరసింహారావు ఆవిష్కరించారు. టెస్ట్‌కు మొత్తం 300మంది హాజరైనారు.

**అమలాపురంలో** జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాలనందు డిఎస్‌సి మోడల్ టెస్ట్ ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ తెలుగు, గణితం, సోషల్, బయాలజీ విభాగాలలో నిర్వహించారు. డిఎస్సీ మోడల్ టెస్ట్ పేపర్లను ఆవిష్కరించారు. 196మంది హాజరైనారు.

**రామచంద్రపురంలో** మున్సిల్ ఉన్నత పాఠశాల యందు డిఎస్‌సి మోడల్‌టెస్ట్ నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ ఆవిష్కరించారు. 120మంది హాజరైనారు.

**తునిలో** మున్సిపల్ ఉన్నత పాఠశాలనందు డిఎస్‌సి మోడల్‌టెస్ట్ పేపర్లను మున్సిపల్ కమీషనర్ ఆవిష్కరించారు. 120మంది హాజరైనారు.

**రంపచోడవరంలో** మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు డిఎస్‌సి మోడల్‌టెస్ట్ పేపర్‌ను మండల విద్యాశాఖాధికారి ఆవిష్కరించారు. 90మంది హాజరైనారు.

## ప్రకాశం జిల్లా

### ఆర్‌టిసి సమ్మెకు మద్ధతు

**కనిగిరి :** ఆర్‌టిసి కార్మికులు చేస్తున్న సమ్మెకు కనిగిరి యుటియఫ్ ప్రాంతీయ మండల శాఖలు మద్ధతు ప్రకటించాయి. ఆర్‌టిసి కార్మికుల చేస్తున్న సమ్మె న్యాయమైనదని, అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులకు 43% ఫిట్‌మెంట్ యివ్వాలని జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంలో యిచ్చిన హామీ మేరకు సిఎం వెంటనే ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించి వెంటనే సమ్మెను విరమింపజేయాలని కోరారు.

తాత్కాలిక ఉద్యోగులను బెదిరించి వారిచేత బస్సులను నడుపుతూ సమ్మెను నీరుగార్చేందుకు ప్రయత్నం చేయడం అనైతికం. కార్మికుల శ్రమను దోపిడిచేస్తూ కనీస వేతనాలు అడిగితే వారికి యివ్వకుండా ఆర్‌టిసి నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ సమస్యను పరిష్కరించ కుండా ప్రజలను యిబ్బందులు కలుగచేయడం అన్యాయమని, మీడియా ద్వారా అధికారులు భోగస్ లెక్కలు చెబుతూ ప్రజల్లో కార్మికుల వ్యతిరేక భావన కలుగజేయాలని ప్రయత్నించడం దారుణమని, ఈ విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రభుత్వం తన చర్యలను మానుకొని వెంటనే ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి నల్లపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ముక్కు తిరుపతిరెడ్డి కోరారు. 4 మండలాల బాధ్యులు ఎస్.కె.ఖాజా రహంతుల్లా, కాసు సురేంద్రరెడ్డి, పిఎం గౌస్, వై.వెంకటేశ్వరరావు, గాయం వెంకటరెడ్డి, రెడ్డెం నారాయణ రెడ్డి, ఎస్‌కె ఖాజా, ఐ.వెంకటేశ్వర్లు, ఎ.రామిరెడ్డి, జి.రత్నయ్య, బి.మాలకొండారెడ్డి, జిల్లా వెంకటసుబ్బారావు, ఎం.రాము, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె. కృష్ణమూర్తి, యుటియఫ్ సభ్యులు యుటియఫ్ ఆఫీసు నుండి బయలుదేరి ఆర్‌టిసి డిపో వరకూ ర్యాలీగా వెళ్ళి అక్కడి కార్మికులకు మద్ధతు ప్రకటించారు.

## కర్నూల్ జిల్లా

### సంక్షోభంలో ప్రభుత్వ విద్యారంగం

**నందవరం :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీవ్ర సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నదని ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి అంటూ మరోవైపు అభివృద్ధికి మూలమైన విద్యను పేదలకు దూరంచేసి కార్పొరేట్ రంగానికి పరోక్షంగా సహకరిస్తుందని, దీని ఫలితంగా వేలాది స్కూల్స్ మూత, వేలాదిమంది ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 15 సం॥ల క్రితం కమిటీల ద్వారా అప్‌గ్రేడ్ అయిన ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇంతవరకు ఉపాధ్యాయులను నియమించకపోవడంతో తిరిగి అవి ప్రాథమిక పాఠశాలలుగా మారనున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో విద్యాహక్కు చట్టం ప్రకారం ఏ ఒక్క పాఠశాలను మూసివేయడంగాని, విలీనం కాని చేయకుండా ఉన్న పాఠశాలలను బలోపేతం చేయాలని, పర్యవేక్షణాధికారుల ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప, మల్లారి నాగరాజు, జ్ఞానప్రకాష్, మాదన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి కార్మికుల సమ్మె

**డోన్ :** ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్‌టిసి ఉద్యోగులకు 43% ఫిట్‌మెంట్ ఇవ్వాలని యుటియఫ్ డిమాండ్ చేసింది. ఆర్‌టిసి కార్మికులతో డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.మాణిక్యంశెట్టి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలు కారణంగా ఇప్పుడిస్తున్న వేతనాలు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఆర్‌టిసి నష్టాల్లో ఉందని కమిటీ సాకులు చెబుతూ 43% ఫిటమెంట్ ఇవ్వడంలో మొండిచేయి చూపడం సరికాదన్నారు.

**గమనిక : యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 28వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**

# ప్రభుత్వ ఉత్తర్వులు

## పెన్షనర్స్‌కు పిఆర్‌సి-2015 వర్తింపు ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

PENSIONS – Adoption of Revised Pay Scales with effect from July 01, 2013 - Sanction of Consolidated Pension/ Family Pension - Enhancement of Minimum Pension and Financial Assistance- Orders- issued.

**FINANCE (HRM.VI-PENSION) DEPARTMENT**

**G.O.Ms. No. 51** **Dated: May 08, 2015**

**Read the following:**

1.G.O.Ms.No.100. Finance (Pen.I) Dept., dated:06.04.2010
2.G.O.Ms.No.95, G.A. (Spl.A) Dept., dated. 28.02.2013
3.G.O.Ms.No.11, Finance (Pen.I) Dept., dated. 09.01.2014.
4.G.O.Ms.No.199, Fin.(HRM.VI) Dept., dt. 10.10.2014.
5.G.O.Rt.No.4050, G.A. (Cabinet) Dept., dated. 15.12.2014
6.G.O.Ms.No.46, Finance (HRM.V- PC.I) Dept., dated:30.04.2015

**ORDER:**

1. In the order second read above, the Government constituted the Tenth Pay Revision Commission (PRC) to make recommendations on a range of terms-of-reference (TOR) addressing the pay and allowances of employees serving the Government of Andhra Pradesh and the pension and family pension of those who had served the Government.
2. The Pay Revision Commission in its report submitted to the Government made certain recommendations relating to the consolidation of Pension/ Family Pension, enhancement of minimum pension and allied assistance.
3. The Government after careful consideration of the recommendation of Pay Revision Commission hereby order that:
 i. the existing Pension/Family Pension, in respect of those retired or died while in service prior to July 01, 2013, and in the case of family pensioners who are in receipt of Family pension as on July 01, 2013, shall be consolidated, by adding 43% of basic Pension/ basic Family Pension as fitment and merging the Dearness Relief @ 63.344% admissible on July 01, 2013. It shall be known as the Revised Consolidated Basic Pension/ Revised Consolidated Basic Family Pension.
 ii. While consolidating the Pension, the additional quantum paid to pensioners on attaining the specified ages, which is shown distinctly, should be ignored.
 iii. This Revised Consolidated Basic Pension or Revised Consolidated Basic Family Pension shall come into force with effect from July 01, 2013, notionally. The monetary benefit shall be allowed with effect from June 02, 2014.
 iv. As regards the arrears on account of consolidation of Pension/Family pension/Financial Assistance from June 02, 2014 to March 31, 2015, orders will be issued separately. The consolidated Pension/Family Pension shall be paid in cash from the month of April 2015 onwards.
4. While fixing the consolidated basic pension/ basic family pension as above, part of a rupee, if any arrived, should be rounded off to the next higher rupee.
5. The Interim Relief paid from January 01, 2014 to June 01, 2014 shall not be recovered. The Interim Relief paid for the period beyond June 02, 2014, shall be adjusted from the monetary benefit payable on account of revision of consolidated basic pension consolidated basic family pension.
6. A ready reckoner has been appended to this order as Annexure –I. This ready reckoner can be used as reference for payment of the arrears of pension and fixation of Revised Consolidated Basic Pension/Revised Consolidated Basic Family Pension ordered above.
7. In the case of employees who retired on or after June 02, 2014, the pension shall be calculated on the pay in Revised Pay Scales 2015 only.
8. The employees who retired between July 01, 2013 and June 01, 2014 are eligible for revision of their pay in the Revised Pay Scales 2015, notionally as per the orders issued in the G.O. 6th read above. As such, the pensions of these employees have to be revised notionally based on the revised pay in Revised Pay Scales, 2015 and monetary benefit should be allowed from June 02, 2014, only.
9. The Government hereby order for payment of Dearness Relief on the Revised Consolidated Basic Pension/ Revised Consolidated Basic Family Pension as well as on the Pension/ Family Pension fixed with reference to the pay drawn in the Revised Pay Scales 2015 at the rates applicable from time to time with effect from January 01, 2014 to June 01, 2014 as indicated below.

| Date of Effect | Rates of Dearness Relief sanctioned by Government of India. | Revised rates of Dearness Relief (Revised Pay Scales, 2015 | |
|---|---|---|---|
| | | Dearness Relief (0.524% for each one point) | Dearness Relief (cumulative) |
| 01 January 2014 | 10% (90-100) | 5.240% | 5.240% |
| 01 July 2014 | 7% (100-107) | 3.668% | 8.908% |

10. The Dearness Relief shall be rounded off to the next higher rupee. These orders are applicable to:
 a. All Government Pensioners governed by A.P. Revised Pension Rules, 1980
 b. Service pensioners who retired or died prior to July 01, 2013.
 c. Family pensioners who are in receipt of pension as on July 01, 2013.
 d. Provisional Pensioners and Anticipatory Pensioners.
11. The above consolidation of pension does not apply to:
 a) Those who are drawing pension/ family pension on Revised U.G.C./ICAR/ AICTE Pay Scales .
 b) Pensioners/Family Pensioners of the members of the Andhra Pradesh State Higher Judicial Service and Andhra Pradesh State Judicial Service.
 c) Financial Assistance grantees who are not getting Dearness Relief.
 d) Those who are appointed on or after 01.09.2004.
 e) Retired Members of the All India Services
12. Revised Consolidated Basic Pension now sanctioned shall be with reference to the existing basic Pension, that is, including commuted portion of Pension. As such, the commuted portion of pension, which remained unrestored, should be deducted from the Revised Consolidated Basic Pension while making monthly disbursements.

13. In respect of pensioners and family pensioners who are re-employed, employed, their pension/ family pension shall also be notionally consolidated and Revised Consolidated Basic Pension/ Revised Consolidated Basic Family pension arrived at notionally. The pay drawn by the re-employed pensioners during the period of reemployment shall also be re-fixed taking into account the Revised Consolidated Basic Pension. Dearness Relief beyond July 01, 2013, will not be admissible to them during the period of re-employment as per the orders issued in G.O.Ms.No.145, Finance and Planning (FW.PSC) Department dated 16.10.2000.
14. At the time of noting Revised Consolidated Basic Pension on the Pension Payment Order, the Pension Disbursing Officer shall simultaneously calculate and note the corresponding Revised Consolidated Basic Enhanced Family Pension and Revised Consolidated Basic Normal Family Pension on the Pension Payment orders. Similarly, in case where Enhanced Family Pension is being paid, the Normal Family Pension to be payable in future should also be consolidated and noted on the Pension Payment Orders.
15. The pension disbursing officers shall communicate the amount of Revised Consolidated Basic Pension and Revised Consolidated Basic Enhanced Family Pension /Revised Consolidated Basic Normal Family Pension to all the service pensioners, family pensioners and obtain their acknowledgment in token of having received the same. Simultaneously, the details of Revised Consolidated Basic Pension/ Revised Consolidated Basic Family Pension shall be kept in the treasury website.
16. Government also hereby order that the existing Minimum Pension of Rs. 3,350 per month shall be enhanced to Rs.6,500 per month. This enhancement shall come into force with effect from July 01, 2013, with the monetary benefit accruing from June 02, 2014.
17. In respect of pensioners whose Revised Consolidated Basic Pension/ Revised Consolidated Basic Family Pension falls short of Rs.6,500 per month, the same shall be raised to Rs.6,500 per month.
18. Enhancement of minimum pension shall apply to those pensioners referred to in Para-11 above and the Pensioners who are in receipt of Family Pension under G.O.Ms.No.83, Finance and Planning (FW. Pen-I) Department, dated 05.03.1983 and G.O.Ms.No.314, Finance and Planning (FW. Pen-I) Department, dated 21.11.1983.
19. The minimum pension shall include the commuted portion of pension. As such commuted portion of pension has to be deducted from the minimum pension of Rs.6,500 per month while making monthly disbursement except in respect of pensioners whose commutation is restored as per the existing orders.
20. The Government also hereby order that the existing Financial Assistance of Rs.3,350 per month shall be revised and placed at the minimum of family pension of Rs.6,500 per month. No Dearness Relief will be admissible on this Financial Assistance. This enhancement shall come into force with effect from July 01, 2013, with the monetary benefit from June 02, 2014.
21. In respect of pensioners drawing two pensions viz. Service Pension and Family Pension, both pensions shall separately be eligible for enhancement to a minimum of Rs.6,500 per month. The employed Family Pensioner shall be entitled for payment of Dearness Relief on Family Pension irrespective of the fact that he/ she is getting Dearness Allowance on his/ her pay. This provision, however, shall not be applicable to the Government employees who are appointed on compassionate grounds.
22. All Pension Disbursing Officers, i.e. all Treasury Officers/ Pension Payment Officers are requested to implement these orders without any further authorization from the Accountant General (A&E), Andhra Pradesh & Telangana Hyderabad/ Director of State Audit, Andhra Pradesh, Hyderabad.
23. The expenditure is allocable among the various States in accordance with the provisions of G.O.Ms.No.198 Finance Department, dated.10.07.1969, G.O. Ms. No. 97 Finance (PSC) Department, dated.07.05.2014, G.O.Ms.No.122 Finance (Pen. I) Department, dated 22.05.2014 and also as per instructions issued vide Circular Memo No. 9665/125/PSC/2014 Finance (PSC) Department dated 06.05.2014.
24. In respect of the categories of employees who are not covered for payment through the Treasuries, the expenditure shall be debited to the Pension Funds of the concerned Institutions/ Bodies.
25. Any pension consolidations contrary to the above procedure are liable for revision of pension and the excess amount paid thereon shall be recovered from the Dearness Relief of the concerned without any notice.
26. This Order can be accessed at: http://www.aponline.gov.in, http://www.goir.ap.gov.in and http://www.apfinance.gov.in

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**DR. P.V. RAMESH**
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నియామకాలకు అనుమతి ఉత్తర్వు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

PUBLIC SERVICES – Recruitment of (402) teachers in Tribal Welfare Ashram Schools – through Special DSC 2014 – Permission Accorded - Orders – Issued

**Finance (HR.II) Department**

**G.O.MS.No. 53** **Dated:12-05-2015**

**Read the following:**

1. G.O.Ms.No.45, Social Welfare (TW.SER.III/A1) Department, dt:28.06.2011
2. Tribal Welfare Department's U.O.No.9966/ TW.Edn.1/2014, dt:01.05.2015.

***

**ORDER:**

In the G.O. first read above the Tribal Welfare Department has issued orders to Andhra Pradesh Tribal Welfare Subordinate Service Rules.

2. The Tribal Welfare Department has furnished a list of vacant posts of different categories of teacher posts and requested to accord permission to fill the posts through Special DSC – 2014.
3. After careful examination of the proposal of the department and keeping in view the actual requirement and the overall financial implications, the Government hereby accord

permission to the Tribal Welfare Department to fill Four hundred and two (402) vacant posts of teacher in Tribal Welfare Ashram Schools located in Scheduled areas of Andhra Pradesh with the eligible local STs through Special DSC 2014.

| Sl.No. | Name of the post | Number of posts |
|---|---|---|
| 1 | School Assistants | 65 |
| 2 | Telugu Pandits Grade-II | 30 |
| 3 | Hindi Pandits Grade-II | 24 |
| 4 | SGT | 118 |
| 5 | SGT/ GPS | 148 |
| 6 | PET | 6 |
| 7 | Craft | 6 |
| 8 | Drawing / Music | 5 |
| | **Total** | **402** |

